# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.




తెలుగుజ్యోతి పాఠకులకు నూతన సంవత్సర
మరియు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

TFAS Home Page:www. tfas.net

Bulk Rate
US Postage
PAID

Address Service Requested

December 1999/January 2000

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

## From the President........ December 1999/January 2000

### తెలుగు జ్యోతి పాఠకులకు,

నూతన సంవత్సర శుభాకాంక్షలు. ప్రపంచానికి మరో నూతన సహస్రాబ్ది ప్రారంభం. చరిత్రపుటలు తిరుగవేస్తే యీ యుగంలో ఎన్నో స్రామాజ్యాలు, తిరుగుబాట్లు, ప్రపంచ యుద్ధాలు, రాచరికాలు దొర్లిపోయాయి. క్రొత్త భాషలు, సాహిత్యం, నాగరికతలు, సంస్కృతులు తరలివచ్చాయి. అణుశక్తి, కంప్యూటర్లు, విమానాలు, చలనచిత్రాలు పొరలివచ్చాయి. ఎన్ని మార్పులు వచ్చినా- మారనివి వేదకాలంనుంచి శాశ్వతంగా నిలిచిన విలువలు-సనాతన ధర్మాలు. రానున్న యుగంలో మానవులు మరింత ఉన్నతస్థాయినధిగమించాలనే ప్రయత్నంలో మానవతావిలువలు మరచిపోకుండా చూడవలసిన అవసరం ఉన్నది.

అక్టోబరు 30వ తేదీన తె.క.స. దీపావళి కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది. అప్పాజోస్యుల వారి నాటకంతోబాటు నృత్యాలు కూడ అందరినీ ఆకట్టుకునేలా ప్రశంశనీయంగా ఉన్నాయి. దాదాపు 50-60 మంది కప్పం కట్టకుండా తప్పించుకున్నారు. చదువు-సంపాదన ఉన్న మన తెలుగువారు అమెరికాదేశంలో కూడ ప్రవేశ రుసుము కట్టటానికి వెనుకాడటం శోచనీయం.

నూతన యుగానికి నాందిగా మేము తలపెట్టిన సంక్రాంతి పిల్లల కార్యక్రమం సభ్యులందరి మన్ననలనందుకున్నది. ఇప్పటికి 24-25 మంది ఎంట్రీలు వచ్చినవి. దాదాపు 50 మంది తెలుగు పిల్లలు పాల్గొంటున్నారు. మీరందరూ వచ్చి దైవదర్శనంతో పాటు కార్యక్రమం తిలకించి మన చిన్నారులందరినీ ఆశీర్వదించవలసినదిగా కోరుతున్నాము. పిల్లలందరికీ మీ ప్రోత్సాహం అవసరం.

తె.క.స రాజ్యాంగంలో మార్పులు తేవాలని ప్రయత్నిస్తున్నాము. భావి తరాలకు మార్గదర్శకంగా రాజ్యాంగం పటిష్ఠంగా ఉండటం చాల ముఖ్యం. ఇప్పటికోసమావేశం జరిగినది. మరో సమావేశం జరుగనున్నది. మార్పులన్నీ సమన్వయించి, సభ్యులందిరికి ఫిబ్రవరిలో పంపగలము. విశదంగా చదివి, మీ సూచనలను, అభిప్రాయములను తెలియజేయుగలరని ఆశిస్తున్నాము.

న్యూజెర్సీలో జరిగిన ఎ.టి.ఎ. కార్యక్రమం గురించి, తానా సభ్యత్యం గురించి నేను అక్టోబరు సంచికలో వ్రాసిన వివరాలు కొందరు సభ్యులు అపార్థం చేసుకోగలరు. కమ్యూనిటీ పేరిట వెలసిన రెండు సంస్థలు-ఒకే ఊరిలో రెండు తెలుగు కార్యక్రమాలు ఏకకాలంలో జరపడం సబబు కాదన్న అభిప్రాయంతో మున్ముందు ఇలాటివి జరుగకుండా ఉంటే మంచిదని నిరసన ప్రకటించాము. పొరబాటు సర్దుకోగల అవకాశం ఉండటమే కాక, ముందాలోచనవుంటే యీ పరిస్థితి రాకుండా చూడగలం. కేవలం ఆ విషయమ్మై ఖండించాను కానీ - 'ఆటా' సంస్థపై మాకెటువంటి శతృత్వమూ లేదు. దీపావళి సంబరాలలో ఆ విషయం మేమందరం మరిచిపోయాం. ఏ పనిచేసినా పదిమందిని అడిగి, పదిమందితో కలిసి మరో పదిమందికి ఉపయోగపడేలా చేయాలి.

తానా సభ్యత్వం గురించి మేము తీసుకున్న నిర్ణయానికి, ఆటా కార్యక్రమానికి ఎటువంటి సంబంధమూలేదు. తానా సంస్థ స్థానిక సంస్థలద్వారా ప్రారంభమ్మైన మహా సంస్థ. తానా సభ్యత్వం- స్థానిక సంస్థలపై ఆధారపడి ఉన్నది. Local organisations sponsor TANA memebership. ATA has no membership through organisations. It has direct membership. 'తానా' తొలి ఆశయాలకు విభిన్నంగా 1991 నుండి తానా లో కూడ స్వేచ్ఛా సభ్యత్వం ప్రవేశపెట్టిరి. ఈ విషయమ్మై స్థానికసంస్థలు కొన్ని అసంతృప్తిని తెలియజేసాయి. పైగా ఇటీవల తానా జీవిత సభ్యత్వ రుసుము యాభై శాతము తగ్గించారు. ఈ తగ్గింపు కేవలం స్థానిక సంస్థల ద్వారా పరిమితం చేయాలని నా అభ్యర్థన.

తె.క.స. సభ్యులెందటో తానా సభ్యత్వం కోరగా మేము నిర్ణయం తీసుకున్నాము. ఇంకా అమలు పరచలేదు. తె.క.స. జీవిత సభ్యులలో ఎవరికయినా తానా సభ్యత్వం అనవసరమని తోచిన, వ్రాత పూర్వకముగా మాకు తెలియజేయ గలరు. వారికి తానా సభ్యత్వం రద్దు చేయగలము. తె.క.స. సభ్యులు రాగల కాలంలో తానా రాజ్యంలో భాగస్వాములు కావాలన్నా రాజరికం చేయాలన్నా తానా సభ్యత్వం అవసరం.

తె.క.స. ప్రస్తుత కార్యవర్గం రెపరెపలాడుతున్న సంస్థ నిర్వహణ చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్నది. త్రికరణశుద్ధిగా అందరం కలిసి శక్తివంచన లేకుండా శ్రమించాము. సంస్థను వెలుగులోనికి తేవాలనే ప్రయత్నంలో సభ్యత్వం పెంచాము. లెక్కలన్నీ తేల్చి, అప్పులన్నీ తీర్చి, ఖర్చులు తగ్గించి నిలువధనం పెంచాము. ఉత్తమ స్థాయిలో కార్యక్రమాలు జరిపి ఆశయాలకోరూపకల్పన చేయ ప్రయత్నించాము. ఇ-మైల్ జాబితా తయారుచేసి, వెబ్ పేజ్ పూర్తిచేశాము. జనవరి 1కంతా వెబ్ లో తెలుగు లిటరరీ భాగం ప్రారంభమవుతుంది. కవితలు, కథలు పంపగలరు. ఇది కేవలం నాందిమాత్రమే. తెలుగుజ్యోతి పెంపకంలో ఎన్నో ఆలోచనలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

ఏప్రిల్ 2000 లో మిలినియమ్ కు ఉగాది సంరంభం ప్రత్యేక కార్యక్రమముగా రూపొందించనున్నాము. దూరతీరాలలోని ఆప్తులందరు మా పిలుపునందుకొని, మా కోరికను మన్నించి- మా కార్యక్రమమునకు రావలసిందిగా కోరుతున్నాము.

గత రెండు సంవత్సరములు మాకార్యవర్గపు నిర్వహణలోని లోపాలు - జరిగిన పొరపాట్లు మనస్ఫూర్తిగా క్షమించమని సభ్యులందరిని ప్రార్థిస్తున్నాము. మా కార్యవర్గమును ప్రోత్సహించి, మా కృషిలో సహకరించిన హితులు, సన్నిహితులు - ఎందటో ఉన్నారు. ఎందటెందటో ఆ మహానుభావులు-వారందిరికీ మా వందనములు-అభివందనములు.

నూతన సంవత్సరం నిత్యనూతనంగా, శుభప్రదంగా సభ్యులందరికీ సుఖ సంతోషాలనందివ్వాలని ఆశిస్తున్నాము. "తెలుగు పలుకు విరిసిన తెలి వెన్నెల పువ్వు; తెలుగు పసిడి పరువము గల కన్నెల నవ్వు; కవితలకిది తగిన భాష-తెలుగు భాష; కలకాలం నిలవాలని తెలుగులాశ; "

...... జననీ కృష్ణ

---

## Deepavali Accounts

**Date:** October 30, 1999, Saturday
**Location:** East Brunswick High School
**Food:** Dinner Served (Udupi)... 5 PM
**Attendance:** 550+
(50+ people left due to parking problem)

| | | |
|---|---|---|
| **Income:** | Vendors | $ 400.00 |
| | Door Collections | $3,958.00 |
| | **Total:** | **$4,358.00** |
| **Expenses:** | Food: | $1,800.00 |
| | Audio: | $ 375.00 |
| | Police: | $ 215.00 |
| | School: | $1,392.00 |
| | Odissi: | $ 125.00 |
| | Miscellaneous: | $ 533.00 |
| | **Total:** | **$4,440.00** |
| **Net Loss:** | | **$ 82.00** |

# తెలుగు జ్యోతి

***********************************

సంపుటి:16 డిసెంబరు99-జనవరి 2000 సంచిక:7

***********************************

**Board of Trustees**
**1998 & 1999**

*President*
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run .
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

*Vice President*
Dr. Rama K. Narra
P: (732) 828-8268
narrark@aol.com

*Secretary*
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

*Treasurer*
Dr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

**Committees**

*Annual Events*
Dr. Satyaveni Rao
P: (732) 335-7671
satyaveni@aol.com

*Membership Services*
Dr. Ramakrishna Seethala
P: (609) 936-9195
seethalr@bms.com

*IT Services & Special Projects*
Mr. Shanthikumar Chilumula
P: (732) 389-3008
Shanthikumar@yahoo.com

*Community Affairs:*
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802
seetha10@hotmail.com

*Youth Affairs:*
Dr. Prem Nandiwada
(732) 536-6375
neelun@aol.com

*Advisor:*
Mr. Venkaiah Dama
P: (718) 762-7173
F: (718) 886-7007
vdama@aol.com

## మామాట

పాఠకులకు తెలుగు జ్యోతి, తెలుగు కళాసమితి తరఫు న నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.

ఈ సరికి అందరూ Y2K Lag నుంచి తేరుకున్నారని ఆశిస్తాం. No news is good news అన్న ఆంగ్లోక్తి ఈ విషయం లోఎంతయినా నిజం. గత సంవత్సర కాలంగా ఈ కంప్యూటర్ సమస్య నుంచి మానవాళి ని కాపాడడాని కి అహరహం శ్రమించిన కంప్యూటర్ నిపుణులకు మా హృదయ పూర్వక ధన్యవాదాలు. దీని కోసం ఎందరో కంప్యూటర్ నిపుణులు ఆంధ్ర దేశం నుంచి వచ్చారు. వీరంతా ఇటు మీద ఇ-కామర్స్, ఇంటర్ నెట్ ల మీద ద్రుష్టి సారించే అవకాశం వుంది. అందువల్ల వీరంతా ఈ గడ్డ మీద స్థిరపడే అవకాశాలు మెండుగా వున్నాయి. వున్న వూరికి కన్న వాళ్ళకి దూరం గా వున్న మనం, మన పిల్లల సాంస్కృతిక వికాసానికి ప్రత్యేక శ్రద్ధ చూపించవలసివుంది. సంస్కృతి లో భాగమయిన భాష,ఆహార విహారాలు మరియు సాంప్రదాయాల పట్ల తగినంత గుర్తింపునిచ్చి వాటిని పాటించవలసిన అవసరం ఎంతయినా వుంది. ఈ విషయం లో ఈ తరం యువతరం ఎంతయినా అభినందనీయులు. వీరంతా అనవసర భేషజాలకు పోక శుభ్రం గా తెలుగు మాట్లాడుతూ, వారి పిల్లల చేత మాట్లాడిస్తూ తెలుగు పండగల్ని ఆనందంగా చేసుకోవడం ముచ్చట గొల్పుతోంది. ఈ ప్రవృత్తి పదికాలాల పాటు వర్ధిల్లాలని జ్యోతి ఆకాంక్ష. రాయప్రోలు సుబ్బారావు గారన్నట్లు మనం ఎక్కడున్నా కన్న తల్లి, జన్మభూమి గర్వించే విధంగా ప్రవర్తించాలి. తమ సాంస్కృతిక మూలాల్ని మరచిపోయిన ఎన్నో జాతులు, సంస్కృతులు కాలగర్భం లో కలసిపోయాయి దక్షిణ అమెరికా లో నివశించే తెలుగు జాతి, సంస్కృతి వాటిల్లో ఒకటి కారాదని మా ప్రగాఢ వాంఛ. మనలో వున్న బేధ భావాల్ని పక్కకు పెట్టి 'వయం పం చాధికం శతం' అన్న ఆర్యోక్తి ప్రకారం మన సంస్కృతి అభివృద్ధి చేసే విషయం లో మనమందరం సమిష్ఠి క్రషి చేయవలసింది గా ఆంధ్రులందర్నీ కోరి ప్రార్ధిస్తున్నాం. నూతన సహస్రాబ్ది లో ఇదే మన ముఖ్య ఆశయం గా ముందడుగు వెయ్యాలని మా కోరిక. శాస్త్రీయ విజ్ఞానం సామాజిక సాంస్కృతిక ప్రగతి కి మూలం కావాలి. ఈ నేపధ్యం లో కంప్యూటర్ టెక్నాలజీ, ఇంటర్నెట్లను సముచితం గా వినియోగించుకోవాలి. ఇందుకోసం తెలుగు కంప్యూటర్ సాంకేతిక నిపుణుల సహకారాన్ని అర్ధిస్తున్నాం. తెలుగు జ్యోతి ప్రచురణ, వితరణ లలో ఇటెక్నాలజీ ని ఎల్లా వినియోగించుకోవాలో నిపుణులయిన మా పాఠకులనుంచి అభిప్రాయాలు కోరుతున్నాం. ఆశలు అవకాశాల్ని, అవసరాల్ని అధిగమించడం ఆనవాయితి. అయితే వున్న వనరుల్ని జాగ్రత్త గా వినియోగించుకొం టూ అభివృద్ధి సాధించడం మీద మన గెలుపు ఆధారపడి వుంది.

మన వ్యక్తిగత,జాతీయ శీలాలే మనకు శ్రీరామ రక్ష.
భవదీయుడు ..... దివాకర్ పేరి

ముఖచిత్రం: playing in Garden
( http://www.artindia.com/)

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**10 Taylor Run, Holmdel, NJ 07733**

తెలుగు కళా సమితి

**Editor, Telugu Jyothi**
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (732) 463-0876
F: (732) 463-1221
Kidambi1@aol.com

*Telugu Jyothi Committee:*
Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr. Bose Bethanapalli, Mrs. Bharati Bhavaraju, Mr. Ramakrishna Chalikonda, Dr. Janani Krishna, Mrs. Suprabha Pavuluri, Mr. Diwakar Peri, Mr. Raghava Ponnaluri, Mr.Rao Potharlanka, Mrs.Prabha Raghunath, Dr. D. Srinivasa Rao, Dr.K.Srinivasa Rao, Dr. K.V. Rao, Dr. P. Venugopala Rao, Mr. U. Anantha Sudhakar, Dr. Sathyam Upadrashta.

## విషయసూచిక


| | |
|---|---|
| 1. From the President........ | 3 |
| 2. తె.క.స. వార్తలు... విశేషాలు | 4 |
| 3. మామాట..... | 5 |
| 4. మెఱపులు- వేమూరి వేంకటరామనాథం. | 9,10 |
| 5. కుంటి ప్రశ్నలు.... మల్లాది వెంకట కృష్ణమూర్తి..... | 11 |
| 6. ఆర్య సంస్కృతి.... సద్గురు శివానందమూర్తి | 13 |
| 7. చక్కనివాడు...కథ... గురజాడ సత్యకుమారి | 14,15 |
| 8. శాంతించు ప్రకృతి...గేయం....శేషకుమారాచార్యులు | 15 |
| 9. శిశుహాసం...గేయం... రాచకొండ నృసింహశర్మ.... | 15 |
| 10. మూతికాలినపిల్లి...... కథ.... శశి.... | 16,17 |
| 11. ఎందరో మహానుభావులు.. శేషకుమారాచార్యులు...... | 18 |
| 12. ఉనికి...కవిత.... విశ్వనాథ అచ్యుతదేవరాయలు..... | 18 |
| 13. సైబర్ స్పేస్‌లో... పారడీ... మధు - సుపజ... | 18 |
| 14 స్వప్నభంగం... పెద్దకథ... ముదిగొండ శివప్రసాద్..... | 20-22 |
| 15. తులసి తాంబూలం... కథ...సత్యం శంకరమంచి...... | 24 |
| 16. ఉత్తరకుమారుడు.. కథ... ఎన్.ఎస్.ఎన్. మూర్తి | 27-29 |
| 17. రాజాలక్ష్మీ పురస్కార నివేదిక... దూసి ధర్మారావు.. | 30-31 |
| 18. కళ్లు... పురాణం సీత.... | 32 |
| 19. Application Form.... | 34 |
| 20. సంక్రాంతి-కొత్త అల్లుడు... గేయం.... సుప్రభ... | 36 |
| 21. నీతి సాహసి... చాణక్యసూక్తులు..... | 37 |
| 22. సంక్రాంతి పాట... గేయం.. కనుమూరి రాజ్యలక్ష్మీ..... | 37 |
| 23. Matrimonials.... | 38 |
| 24. సంక్రాంతి... పద్యం.... సుప్రభ | 38 |


The views expressed in the articles published in this magazine are those of the authors only and not necessarily those of the management or editorial board.

***********************************

We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

***********************************

## తె.క.స. వార్తలు

అక్టోబరు 30,99 : మన దీపావళి కార్యక్రమం జయప్రదంగా జరిగింది. 550 మందికి పైగా ప్రేక్షకులు రావడమే కాక, 50 మంది పైగా పార్కింగ్ లేక తిరిగివెళ్ళారు. స్కూలు ప్రాంగణంలో ఆరోజు బ్యాండ్ ప్రదర్శన ఉండటంతో ఆరోజు పార్కింక్ చాలలేదు. అదేరోజున గుడి ఆడిటోరియంలో జరిగిన ఎ.టి.ఎ. కార్యక్రమం కూడ కారణాంతరాలవలన చాల ఆలస్యంగా ప్రారంభమయినట్లు తెలిసింది. మన తెలుగువారికంటూ ఒక ప్రత్యేకమైన ఆడిటోరియం ఉండటం ఎంతయినా అవసరం.

నవంబరు 6,99 : సారస్వత సమూహం- శ్రీ వేమూరి రామనాధం గారింటి జరిగింది. సారస్వత సదస్సుతోబాటు- విందు భోజనం రసవంతంగా ఉండినది. ఆరోజున శ్రీ రామనాధం గారి జన్మదినం కూడ జరిపాము- వారు ప్రస్తుతం ఇండియాలో కావ్యరచనలో ఉన్నారు. అదేరోజున ఫిలెడల్ఫియాలోని తెలుగువారి దీపావళి కార్యక్రమం కూడ జరిగింది.

నవంబరు 13,99 : న్యూయార్కులో జరిగిన టి.ఎల్.సి.ఎ. వారి దీపావళి కార్యక్రమానికి ప్రఖ్యాత సినీదర్శకులు శ్రీ కె. విశ్వనాథ్ గారు ప్రత్యేక అతిథిగా వచ్చారు. నవంబరు 14న డా.కొచ్చెర్లకోట కృష్ణ గారింట న్యూజెర్సీలోని తెలుగువారిని కలిసి ముఖాముఖి చర్చలు జరిపారు. వచ్చినవారు మెచ్చుకునేలా జరిగిన యిష్టాగోష్టి వివరాలు ప్రత్యేక శీర్షికగా ప్రచురించనున్నాము.

నవంబరు 20,99 : ATWO - ( American Telugu Women Organization) second annual fund raising dinner for cancer Hospital in Hyderabad - NJ. లో జరిగింది. యువ దంపతులు సంజీవ్ రామభద్రన్, అతని సతీమణి కలిసి పాడిన తెలుగు, హిందీపాటలు ఆహ్లాదకరంగా ఉండింది. అమ్మాయి గాత్రంలోని మాధుర్యం లతామంగేష్కర్ ను మరపించింది - This state of the art Medical Institute in India is dedicated to treat the cancer in women and children. ఈ హాస్పిటల్ కు నాలుగు నెలల క్రితం ప్రారంభోత్సవం జరిగింది.

డిసెంబరు 12,99 : డా. సత్యవేణి, డా.శ్రీ నివాసరావుగార్ల ఆతిథ్యంతో వారింట తె.క.స కార్యవర్గపు సమావేశం జరిగింది. 30 మందికి పైగా సంఘ శ్రేయోభిలాషులు హాజరైనారు. తె.క.స. రాజ్యాంగములో రాగల మార్పులను అందరు కలిసి చర్చించిరి.

టిఫాస్ ట్విన్స్ : తె.క.స. మాజీ అధ్యక్షులు శ్రీ చలికొండ రామకృష్ణ విజయ గార్ల అమ్మాయి- ఉమ, మహేష్ లకు నవంబరు 16న కవలపిల్లలు- అజయ్, అంజలి జన్మించారు. పురాణం సీతారాం, ప్రభ దంపతులకు ఆగష్టు 9న కవలలు- శ్వేత, రమ కలిగారు. నూతనయుగంలో తె.క.స. ద్విగుణీకృతం కాగలదన్న నానుడికిదో నిదర్శనం. ఈ చిరంజీవులకు, వారి తలిదండ్రులకు తె.క.స శుభాకాంక్షలు.

వివాహ రజతోత్సవములు : నవంబరు 13న మన సంఘసభ్యులు శ్రీ తోగా విశ్వం, శ్రీమతి సుధ గారల వివాహ రజితోత్సవం బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిగింది. 120 మందికి పైగా హాజరైనారు. డిసెంబరు 19న మన సంఘ సభ్యులు శ్రీ వంగూరి రాఘవరావు- శ్రీమతి లక్ష్మీరాజ్యం గార్ల వివాహరజితోత్సవం ఆప్తులతో ఆనందంగా జరిగింది. ఈ దంపతులకు తె.క.స తరఫున హార్దికాభినందనలు.

డిసెంబరు 18,99 : మన సంఘ సభ్యులు-శ్రేయోభిలాషులు-ప్రాచీన ప్రవాసాంధ్రులు శ్రీ పి.ఎస్.రావు గారింట ఏటేటా జరిగే విందుభోజనం- 60మంది మిత్రులతో విజయవంతంగా జరిపారు. రావుగారు వ్రాసిన పుస్తకం 'అమెరికాలో మూడుతరాలు', లక్ష్మి గారు వ్రాసిన 'ఆంధ్ర వనితలు' అందరికీ పంచిపెట్టారు. 'అమెరికాలో మూడుతరాలు' చక్కని వినోదానికి - విజ్ఞానానికి రూపకల్పన......

****

## నాంది

(ప్రపంచ తెలుగు సమాఖ్య చతుర్థమహాసభల సన్నాహక సమావేశ నివేదిక)

మరొకసారి తెలుగుపాట మనసారగ పాడుదునా విశాఖనగరంలో గళమెత్తి అంటూ ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రతినిధులంతా కలిసారు. స్వరాలు కలిపారు. 1994లో మద్రాసులో, 1996లో హైదరాబాదులో, 1998లో ఢిల్లీలో మహాసభలు జరిపి నాలుగోసారి నయనానందంగా విశాఖలో 2000 సంవత్సరం డిసెంబరు 27,28,29 తేదీలలో జరిపించడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. గ్రాండ్ బే హోటల్, లార్న్ సభాప్రాంగణంలో డిసెంబరు 12, 1999న జరిగిన పపంచ తెలుగు సమాఖ్య సన్నాహకసమావేశానికి విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎమ్.వి.యస్. మూర్తి గారు అధ్యక్షత వహించి, తెలుగు ఆత్మగౌరవంచ ప్రపంచదేశాలకు చూపించే అవకాశం విశాఖకు కలగడం గొప్ప అవకాశం అన్నారు. ముఖ్యమంత్రి గౌ. నారా చంద్రబాబునాయుడు, లోక్‌సభ స్పీకరు శ్రీ బాలయోగి రావడానికి సమ్మతించిన ఈ మహాసభల్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి సర్వులూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్ర.తె.స. అధ్యక్షులు శ్రీ డి.వి.యస్. రాజుగారు మాట్లాడుతూ, సుమారు 20 దేశాలనుంచి వెయ్యిమంది, భారతదేశం, ఇతర రాష్ట్రాలనుండీ, విశాఖప్రాంతంనుండి వెయ్యిమంది హాజరయే ఈ సభలు తెలుగుభాష ప్రపంచంలో పరిఢవిల్లడానికి కృషిచేస్తాయన్నారు. మలేషియా, సింగపూర్, మారిషస్ ప్రాంతాలలోని తెలుగు వారిలో చాలామంది ఉత్తరాంధ్ర నుండి వలస వెళ్ళినవారే. వారికి మాతృదేశం సందర్శించే అవకాశం ఇలాగ కలుగుతుందని అన్నారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు గౌ. శ్రీనివాసరావుగారు తనకు ఒప్పగించిన బాధ్యతలేవైనా సమర్థంగా నిర్వహిస్తానని ప్రకటించారు. ప్ర.తె.స. ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్ మాటాడుతూ మహిళల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండాలనీ, ఫుడ్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీలు సవ్యంగా చేస్తే అంతా జయప్రదంగా జరిగినట్టే అన్నారు. న్యూజెర్సీ నుండి విచ్చేసిన తెలుగు జ్యోతి సంపాదకులు డా. కిడాంబి రఘునాథ్ విదేశాలలో తెలుగు నేర్చుకోవాలనుకునే వారి ఉపయోగార్థం ప్ర.తె.స. వీడియో కాసెట్లు తయారుచేసి అన్ని దేశాలవారికీ అందజేయాలనే సూచన చేసారు. కార్యక్రమాలు రూపొందించినప్పుడు విదేశాల తెలుగువారి అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకొని వారి సలహాలు పాటిస్తే ఇంకా మంచి ఫలితాలుంటాయని అభిప్రాయపడ్డారు. ఈ సూచన చాలా ప్రయోజనకరం అని వక్తలంతా అమోదించడం గమనార్హం. వేసవిలో అమెరికాలో 13 సంవకత్సరాలలోపు పిల్లలను ఇంటిదగ్గర వదలి తలిదండ్రులు ఉద్యోగాలకు వెళ్ళడం ఆ దేశపు చట్టాలు సమ్మతించవు. అలాంటి పిల్లలకు వేసవిలో పర్యాటక స్థలాలు చూపిస్తూ ఆంధ్రదేశంలో తెలుగు బోధించే ఏర్పాటుచేస్తే ప్రపంచ తెలుగు సమాఖ్యకయ్యే ఖర్చు అమెరికా ఆంధ్రులే భరించగలరని అన్నారు.. సభికులంతా ఈ ప్రణాళికలనామోదించారు. ప్ర.తె.స. కార్యదర్శి శ్రీ ఎమ్. చిత్తరంజన్ కన్నతల్లినీ పుట్టినింటినీ గౌరవించాలనీ ఈ సభలమూలంగా విశాఖ అభివృద్ధి చెందాలనీ అన్నారు. ప్రధానకార్యదర్శి నాగేంద్రప్రసాద్ యువకుల సభ్యత్వమూ, చొరవా పెరగాలని ఆకాంక్షించారు. విశాఖ ఐ.జి. ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ తెలుగు వాళ్ల విదేశాలలో గుర్తింపుకోసం తపన పడుతున్నారు. వాళ్ళ శ్రేయస్సుకోసం ఇలాంటి సభలు అవసరమన్నారు. సభకు హాజరైన ప్రముఖులంతా తాము ఏఏ రంగాలలో నిష్ణాతులో వివరిస్తూ ఆయా కమిటీలలో నిర్వహణ బాధ్యత తమకు అప్పగించమని స్వచ్ఛందంగా కోరడం ముదావహం. శ్రీయుతులు పి.ఆర్.రావు, సి.యస్.ఎన్. రాజు, వేంకటరావు, రామారావు, అవధాన సరస్వతి పేరాల భరతశర్మ, కే.వి.రావు, రఘునాథరెడ్డి, ఎస్.ఆర్. రావు, బసవపున్నయ్య, హిందుస్తాన్ షిప్‌యార్డ్ ఆనందరావు, కృష్ణకుమార్, శివాజీరావు, సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి, ప్రొఫెసర్ ఎ. ప్రసన్నకుమార్, రేడియో సంగీత దర్శకులు కే.యస్. చంద్రశేఖర్ గారలు ప్రసంగించారు. శ్రీ డి.సిహెచ్. తిరుపతిరాజుగారు వందనసమర్పణ చేసినసభలో పార్శ్రామికవేత్త అట్లూరి సుబ్బారావు స్వాగతం పలికారు. బ్రహ్మయ్య అండ్ కంపెనీ డైరెక్టరు డి.వి.సీతారామయ్య, శ్రీ రాజాలక్ష్మీ ఫౌండేషన్ అధినేత పి.వి. రమణయ్యరాజా నిర్వహణలో సభ జరిగింది. ఈ సభలో బాటా రామారావు పాడిన" మంచి గుమ్మడికన్న, జవరాలి మోవికన్న, దంచిన క్రొవ్వాడ్ల బియ్యముకన్న తెలుగు భాష తీపి" అనే పద్యం తియ్యగా తెలుగుభాషలాగా ఉందని ప్రశంసలనందుకుంది.

సమీక్షకుడు---- దూసి ధర్మారావు.

# కథ
# అమరావతి కథలు
## సత్యం శంకరమంచి




వర్షం విడవకుండా కురుస్తోంది.

ఆకాశంలోని మేఘాలన్నీ అమరావతిని చుట్టుముట్టాయి. జోరున, భోరున కురుస్తున్న ఆ వర్షంలో మూడో ప్రాకారం మంటపంలోంచి వామనాచార్లు తదేకంగా పెద్ద బజారు వైపు చూస్తున్నాడు. కళ్ళు విచ్చుకు గాలిస్తున్నాడు మనిషి కోసం. పెద్ద బజారంతా జలమయంగా వుంది తప్ప జన సంచారం లేదు.

అప్పుడే పదకొండు గంటలు దాటింది. ఇంతవరకూ ఒక్క యాత్రికుడు రాలేదు. ఎవరో యాత్రికుడు రావాలి. అతగాడు అర్చన చేయించుకోవాలి. తనకో రూపాయి ఇవ్వాలి. ఆ రూపాయితో బియ్యం తెచ్చి వండితేనే స్వామికి నివేదనా, వామనయ్య దంపతులకు భోజనమున్నూ. వామనాచార్లు భార్య తాయారమ్మ కిందటి రాత్రే ఇన్ని అటుకులు, బెల్లం ఉడికించి విస్తట్లో వడ్డించి "ఈ పూటతో అటుకు లయిపోయాయి" అంది. బియ్యం నిండుకున్నాయి సరేసరి రేపటికి అటుకులు కూడా లేవని అర్థమయింది వామనాచార్లుకి.

అందుకే ఉదయం నుంచి యాత్రికుల కోసం ఎదురు చూస్తున్నాడు. వర్షం తగ్గేట్టు లేదు. "ఇంత తుపానులో భక్తులెవరొస్తారు?" వామనాచార్లు ఆశగా పెద్ద బజారు వంకే చూస్తున్నాడు. దూరంగా రెండు గొడుగులు-ఆచార్లు కళ్ళల్లో ఆశ, "కూర లేకపోతే ఫర్వాలేదు, పచ్చడేసుకు తినొచ్చు!" గొడుగులు స్పష్టంగా కన్పిస్తున్నాయి. "అమ్మ! ఒకళ్ళు కాదు ఇద్దరు! రెండు రూపాయిలు దొరికితే ఇవాళ్టికే కాదు. రేపటి గురించిన చింత కూడా వుండదు" గొడుగులు ఇంకా ముందుకొచ్చి చటుక్కున ఇళ్ళల్లోకి దూరిపోయాయి. వాళ్ళు యాత్రికులు కాదు. వామనాచార్లు కుంగిపోయి చతికిలపడ్డాడు.

పన్నెండు దాటుతోంది. వామనాచార్లుకి ఆశ సన్నగిల్లుతోంది. నీరసం వస్తోంది. "వేణుగోపాలా! నీకు ఇంత వర్షంలో గన్నేరు పూలు తీసుకొచ్చి పూజ చేశానే! మందార మాల అల్లి మెళ్ళో వేశానే! దానికి ఫలం నాకు పస్తా?" అనుకున్నాడు. అంతలో పెద్దబజారు చివర్న ఒక గొడుగు. వామనాచార్లు కళ్ళు ఆశగా చూశాయి. గొడుగు మరీ దగ్గరకొస్తోంది. చేతిలో సంచి. తప్పకుండా యాత్రికుడే! గొడుగు గాలిగోపురం దగ్గరకొచ్చింది. అంత వర్షాన్ని లెక్క చెయ్యకుండా వామనాచార్లు మెట్లు దిగి రయ్యిన పరుగెత్తుకొచ్చాడు. ఆ యాత్రికుడు కొబ్బరికాయలు కొంటుంటే "అయ్యవారి గుళ్ళో ఒకటి, అమ్మవారి గుళ్ళో ఒకటి, క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామికి కూడా ఇంకో కొబ్బరికాయ తీసుకోండయ్యా" అన్నాడు.

ఆ యాత్రికుడు రెండు కొబ్బరికాయలూ, పళ్ళూ తీసుకొని ముందుకు నడుస్తుంటే అతని వెనకాలే "క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి పై ప్రాకారంలో నండయ్యా" అంటున్నాడు వామనయ్య. ఆ యాత్రికుడు ప్రదక్షిణం చేస్తుంటే వెంట వెంటనే అంటి పెట్టుకు తిరుగుతూ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి గుడి ఇదేనండయ్యా" అన్నాడు. "పెద్ద గుళ్ళోకి వెళ్ళి రానివ్వండి" అని ఆ యాత్రికుడు అఘోరేశ్వరుడి దగ్గరకి వెళ్ళినా వామనయ్య అతన్ని వదల్లేదు. అయ్యవారి గుళ్ళో పూజయ్యే దాకా పక్కనే వున్నాడు.

రెండు కొబ్బరికాయలు అక్కడే కొట్టేశాడు అయ్యవారి గుళ్ళో అర్చకుడు. మిగిలిన రెండు పళ్ళూ అమ్మవారి గుళ్ళో ఇచ్చాడు యాత్రికుడు. నివేదనకు లేకపోతే లేకపోయింది. "క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామికి కొంచెం కర్పూరం వుంచండయ్యా" అని వామనయ్య వేడుకోగా కొంచెం కర్పూరం మిగిల్చాడు యాత్రికుడు. అక్కడ పూజ కాగానే "క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి గుడి ఇటు రండయ్యా" అని దోవ చూపిస్తూ వేణుగోపాల స్వామి గుళ్ళోకి తీసుకొచ్చాడు యాత్రికుణ్ణి.

'అర్చన చేస్తా'నన్నాడు వామనయ్య.

'వొద్ద'న్నాడు యాత్రికుడు.

'పోనీ మంత్రపుష్పం' అన్నాడు వామనయ్య.

అయినా సరే గోత్ర నామాలతో అర్చన చేసి మహాభక్తితో హారతిచ్చాడు వామనయ్య. ఆ యాత్రికుడు సంతోషించి అర్ధరూపాయి పాదుకల పళ్ళెంలో వేశాడు. "పోన్లే! ఒక పూట ముద్ద పెట్టాడు స్వామి" అని తృప్తిపడుతున్న వామనయ్యకి పెద్ద గుళ్ళో గంట మోగటం విన్పించింది. ఇంకో యాత్రికుడేమోనని ఆశ పడ్డాడు వామనయ్య. ఇంతలో "నానయ్యేది వరదయ్యేది దేవుళ్ళే చూడకుండా భోంచెయ్యనుగా!" అన్న చిల్లర కొట్టు సుబ్బయ్య గొంతు విన్పించింది.

వేణుగోపాలస్వామి గుళ్ళో కొస్తూనే "స్వామీ" అని గంట మోగించి చేతులు జోడించి నిలబడ్డాడు సుబ్బయ్య. వామనయ్య పాదుకల పళ్ళెం తీసుకొచ్చి పాదుకలు సుబ్బయ్య తల మీద పెట్టడంతో పళ్ళెంలో అర్ధ రూపాయి తళుక్కున మెరిసింది. తులసి దళం కోసం చేయి జాపనని సుబ్బయ్య చటుక్కున ఆ అర్ధరూపాయి లాక్కొని బొడ్లో దోపుకుని బాకీలో జమేసుకుంటానని వెనక్కి చూడకుండా వెళ్ళిపోయాడు. వామనయ్య వూరందరిలాగే ఉప్పు, పప్పు సుబ్బయ్య దగ్గర అప్పు తెచ్చుకుంటాడు.

వామనయ్య తెల్లబోయాడు. దిమ్మరపోయి తూలి పడబోయి ద్వారపాలకుడి పక్కనే చతికిలపడ్డాడు. కొంత సేపటికి పెద్ద గుళ్ళో నైవేద్యాలు జరుగుతున్న గంటలు విన్పిస్తే అందులో ఓ అర్చకుణ్ణి పిల్చి "ఇవాళ మా ఇంట్లో ఇబ్బందయింది. వేణుగోపాలస్వామి గుళ్ళో కూడా నివేదన పెట్టమ"ని అడిగాడు. అతగాడు నివేదన పూర్తిచేసి వెళ్ళినా వామనయ్య అక్కణ్ణించి కదల్లేదు.

కొంతసేపటికి ఆగని ఆ వర్షంలోనే తడుస్తూ, నీరసంగా ఇంటికొచ్చాడు. తాయారమ్మ తులసి పూజ చేసుకుని ఇంట్లో కొస్తోంది. భర్త చేతిలోనూ ఏమీ లేదు, చెంగునా ఏమీ లేదు. పీట వాల్చుక్కూర్చోనని నాయన మంచం వాల్చుకోవటంతో అర్థమయిందామెకు. వామనయ్య దగ్గరకొచ్చి తీర్థం ఇచ్చి నాలుగు తులసి దళాలు వామనయ్య చేతిలో పెట్టింది. చెవుల్లో పెట్టుకోవలసిన తులసి దళాలు వామనయ్య నోట్లో వేసుకుని నమలటం మొదలెట్టాడు. ఎదురుగా స్తంభాని కానుక్కూర్చుని తాయారమ్మ కూడా తులసిదళాలు నములుతోంది. వాళ్ళు దళాలు ఎలా నములుతున్నారంటే పుష్టిగా పిండి వంటలతో భోంచేసి తృప్తిగా తాంబూలం నమిలినట్టు నములుతున్నారు.

అలా నములుతూ ఒకళ్ళని చూసి ఒకళ్ళు నవ్వుకున్నారు. వామనయ్య 'గోపాలా' అంటే, తాయారమ్మ 'వేణుగోపాలా' అంది. తులసి దళాలు నమలగా నమలగా వాళ్ళ నోళ్ళు పండాయి.

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక సౌజన్యంతో

# TELUGU FINE ARTS SOCIETY
# తెలుగు కళా సమితి

Proudly Presents

# *Sankranthi Celebrations*

Featuring

**TFAS - The Next Generation Youth**

On January 16$^{th}$, 2000 At Balaji Temple Auditorium, Old farm Road, Bridgewater, NJ.

**Registration 1:30 p.m. Program starts at 2 p.m. sharp.**

**<u>Cultural Program</u>**

Dances: Classical and Folk
Music: Vocal and Instrumental
Sitar, Tabla, Veena, Violin, Guitar, Keyboard
Drama: 'PARAMANANDAYYA SISHYULU'
(Skit by TFAS Children)

**Donation: $10 (Children under 18 are free)**

Snacks will be served free- between 3:30 p.m. and 4:00 p.m.

**<u>For More Information Contact</u>**

Dr. Satyaveni Rao at (973) 335-7671
Mrs. Seetha Avatapalli at (609) 275-2802

For Directions to the Balaji Temple in Bridgewater, Call (908) 725-4477 or visit temple website @ www.asanet.com/htcs/

Now TFAS is accepting donations for Orissa Cyclone victims. You may send your generous contributions in the form of checks payable to TFAS - Orissa fund and mail them to TFAS, c/o Dr. Murali Kolli, 23 Sagamore Avenue, Suffern, NY 10901. These checks are tax dedcutable.

Trophies are supplied by CROWN TROPHY, Pine brook, NJ. Phone: (973) 808-8400

**Visit TFAS on web @ www.tfas.net**



## NU DESIGNS

*"where creativity blooms"*
Parsippany, NJ
(973) 884-0885



***Professional Decorating Service for Weddings, Parties & Special Events***

■ Wedding Mandaps ■ Custom decorations & Backdrops ■ Exclusive Arches
■ Creative Aisle Props, Aisle Runner ■ Elegant fresh floral centerpieces
■ Hall decorations ■ Wedding garlands
■ Gajara, Corsages & Boutonnieres ■ Dance Stage Decorations

❑ ***Banquet Hall Facilities, Catering** with Unbeatable Wedding Mandap & Reception Package* ❑
❖❖❖❖❖❖❖❖❖❖❖❖❖

*****Specialized Decorations & Favors for Birthdays, Sweet 16, Showers & Anniversaries*****

**"Unique Parties, Plus..."** Offering Largest Selection Of Balloons (Including, of latest summer movies), Balloon Columns & Arches, Sensational Centerpieces, Custom Printing on balloons, Balloon Drops, Novel Theme Decorations, Hand-crafted Cake Top Decorations for all occasions & Decoration Rentals.

*Experienced Designer & Decorator to guide you in making your special event, really Special!*
Call Malini Chandrasekhar at (973) 884-0885 for a personalized consultation.

***LAW OFFICES OF***

# *JAYSHREE J. PATEL*

Immigration Matters, Immigrant & Non-Immigrant Visas,
Permanent Residence Green Card,
H1 B, F-1, L-1, Labor Certificate, O&P, J-1 Visas

**Real Estate, Closings- Residential & Commercial**

*Our clients inlcude Business Houses, Individuals, Software Companies & Educational Institutions.*

**WE GUARANTEE YOU BEST RATES, PROMPT & EFFICIENT SERVICE**

Call: (732) 404-4051, Fax: (732) 404-4054,
Email: Jayshree10@yahoo.com

1430 Oak Tree Road, Iselin, NJ 08830

# మెఱుపులు : పృథివికొక వెయ్యేళ్ళ పుట్టినరోజు

- వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ.

నిద్ర పట్టకుండా దొర్లుతున్న అర్థరాత్రిని నా కనులకొక దివ్యవిగ్రహం లాంటిది కనపడింది. నావైపే వస్తున్నట్లుంది. ఆమె ముఖంలో ముడుతలు కనబడ్డాయి; కంఠం కొంచెం జారుతున్నట్లుంది కూడ. ఆ ముదుసలి ఎవరా, ఎపుడో చూచినట్లే ఉన్నదే అనుకుంటూ ఉండగా, నా ముందుకు చుఱుకుగా అంగలు వేస్తూ వచ్చింది; ఇంత ముదుసలిది ఇలా ఎగురుతున్నదేమా అనుకున్నాను. ఆమె దరిచేరిన కొలది ఆమె నుదురు ఎంతో విశాలంగా కన్పడింది. ఆమె మొగంలో ఎక్కడా చాటికలేలేవు. కంఠం నవయౌవనిదన్నట్లు బిగువుగా ఉంది. కనులు ఆర్పకుండా కరుణారసంతో నిండినట్లు నాపైపు ప్రసరించింది.

నాకప్పుడు తోచింది యీమెను జాగృతి-అవస్థలో ఆ రూపంలో నేను చూసియుండలేదు గాని, నా మనస్సులో ఆమెచిత్రం కొంతగా నాటుకునే ఉంది, ఎన్నోనాళ్ళుగా, అని. ఆమె నవ్వు చిలికిందో లేదో నేను ఒక్క అఱుపు అఱచాను, "నీవా, పృథివీమతల్లీ, మా తల్లీ," అని.

అనుకోకుండా, నా అదృష్టం కొలది పృథివీమాత నాకు అరుదైన దర్శనం ఇచ్చింది గదా, ఆమెకు నా మనస్సులో ఉన్న కొన్ని అభినందన వాక్యాలు వల్లెవేస్తే యెలా ఉంటుంది, అని నాలో నేను తికమక పడుతున్నాను. నా పలుకులు ఊరికే మౌనం గమనించి ఆమె అన్నది, "నీలో ఏదో మథన జరుగుతున్నది. నా రాబోయే పుట్టినరోజును గుఱించి కాదూ?"

అమ్మయ్య, నా తలపుల బరువు తానేదించింది. "అవును తల్లీ, కాని ఎక్కడ మొదలుపెట్టాలో తెలియటం లేదు, నా అభినందనవాక్యాలు."

ఆమె అన్నది, "నీ ఆనందంలో ఒక సందిగ్ధత ఉంది, అవునా?"

త్రోవ చూపింది గదా అని నేను గలగలా అడిగాను, "ఈ సహస్రాబ్ది ఉత్సవం ఇప్పుడు చేయాలా? పూర్తిగా ఈ యేడు కూడ నిండిన తరువాత, అనగా 2,000 అయిపోయి 2001 మొదలు పెట్టినప్పుడు చేయాలా యీ పుట్టినదినం పండుగ?"

ఆమె పక్కున నవ్వి, "అసలు ఏ లెక్కను ఈ ఏడని కాని వచ్చే యేడని కాని, యీ రెంటిలో ఏది సరియైన తేదీ అని అడుగుతున్నావు?"

నాకొక్కసారిగా అయోమయం క్రమ్మినట్లయింది. నా తికమకల కళ్లు చూస్తూ ఆమె అన్నది, "నీవు వేసిన ప్రశ్న మీకు పరిశీలనార్హంగా ఉండవచ్చుగాని, ఏ తేదీ అయినా నాకు ఒకటే. నేను ఎపుడు పుట్టానో ఎవరెఱుగుదురు? నాకెన్ని వేలుగా ఏళ్ళు గడిచాయో ఎవరికెఱుక? ఒక క్రమంలో మీరు క్రీస్తు తరువాత నుండి నా వయస్సును గణిస్తూ, యీ వెయ్యేళ్ళ పండుగ తలపెట్టారు. ఈజిప్టు పాలించిన ఫారోల లెక్కలో నా సహస్రాబ్ధి-ఉత్సవం ఎపుడువస్తుందో! మీ శాలివాహన శకం బట్టి అయినాను! కృష్ణుడు అవతారం చాలించిన నాటినుండి కలియుగమని అనుకుంటే, పోనీ ఆ గీతనుండి అయినా నా వయస్సులోని సహస్రాబ్దులు కనిపెట్టగలరు. అయితే అంతకు ముందూ ఉన్నాను గదా?"

నాకు ఏమీ తోచక, మెల్లగా అన్నాను, "మాలో కొందఱు వచ్చేయేడు అని అనుకుంటున్నారు. కాని యీ వై.టు.కె. గోలలో--"

ఆమె విఱగబడి నవ్వింది. "ఏం, ఈ వై.టు.కె. నీకు తెలియదా" అన్నాను.

ఆమె నన్ను సముదాయించినట్లుగా పలికింది. "మీకీనాడే యీ వై.టు.కె. సమస్య. ఎందుకంటే మోజుపడి వెనుక ముందు పరిశీలించకుండా కంప్యూటర్ ఉత్సాహంలో కొట్టుకు పోయినారు. అది యీనాటికి మీకే ఎదురు తిరిగింది.

నేను కొంచెం ఆలోచిస్తూ అన్నాను. "అది అలా ఉంచుదాం. ఇపుడే అని లెక్కవేసి నీ వెయ్యేళ్ళ పుట్టినరోజు మఱోటి చేసుకుంటే మాకు నష్టమేముంది?

ఆమె ముఖం చిరునవ్వుతో నిండటం చూసి, నేను అన్నాను, "ఈమధ్య సహస్రచంద్ర దర్శనాలు ఇంకా అయిదారుకు ముందే కూడ చేస్తున్నారు గదా. ఒక్కొక్కప్పుడు అదీమంచిదే, కొన్నిపట్ల ఆ మిగిలిన దర్శనాలు చంద్రుడు చేయక పోవచ్చు."

"నీ తర్కం బాగుంది కాని, ఇక్కడ వర్తించదయ్యా. నేను, చంద్రుడు, సూర్యుడు, అలాగే ఉంటాము. నా వయస్సుకేమీ అనుమానం ఉండదు."

"ఆమె మళ్ళీ అన్నది, "నాకు అభినందనలన్నావు, సంతోషించనా? నా వెయ్యేళ్ళ పుట్టినరోజు సమయాన్ని ఎన్నివిధాల మీరు సొంత లాభాల కోసం ఉపయోగించుకుంటున్నారో తెలుసా? చిన్న చిన్న సువెనీర్ల మాట అటుంచి, నేను నా అంతర్భాగం అయిన సాగర తరంగాలు ఆనాటి ఉషస్సులో ఎలా ఉంటాయో చూడాలి, అవి చూడకపోతే యింకా ఏముంది, అంటూ సంచారక వ్యవస్థలు ప్రయాణీకులను ఇక్కడకు అక్కడకు తీసుకుపోజూస్తున్నారు. మీలో ధనవంతులెందఱో యీ తమాషా చూడాలని ఉబలాడపడుతున్నారు. వినవయ్యా వత్సా, ఆ సంజవేళ మఱొకనాటి సంజవేళలాగానే ఉంటుంది. దాని అందం, మబ్బులు లేకపోతే, సూర్యోదయంలో ఆ దృశ్యం సౌందర్యం సహజమైనది, ప్రతిదినం ఉండేదే. కాని ఆ సహస్రాబ్ధి క్షణంలో అది 'నా కన్నులతో నేను చూశాను' అన్న ప్రగల్భం కోసం ఎందఱు తాపత్రయ పడుతున్నారో! టాంగా ద్వీపం ఆ దృశ్యం తనదగ్గఱ కన్న ఎక్కడా ఆకర్షణీయంగా ఉండదని మ్రోగుతోంది. అలాగే ఫిజీ, దానికి ప్రక్కనే ఉన్న నా అవయవం. ఈ ద్వీపాలకన్న పెద్దదైని న్యూజీలాండు అలాగే వక్కాణిస్తున్నది. నా పేరున ఎంత వ్యాపారం జరుగుతున్నదో చూశావా? కేవలం టైమ్సుస్క్వేర్‌లో పెద్ద బంతి క్రిందకు జారటమే కాదు, వెనుకటికన్న జిగజిగగా!"

నాకు వెంటనే తట్టింది ఒక విచిత్రం. అంతర్జాతీయ తిథిరేఖ (ఇంటర్నేషనల్ డేట్‌లైన్) పసిఫిక్ సముద్రంలో పైనుండి క్రిందకు వ్రాయబడి ఉందిగదా. దాని అర్థం దానికిటుప్రక్క శనివారం అయితే అటుప్రక్క ఇంకా క్రిందటిదినం శుక్రవారమే, అని. అంటే సహస్రాబ్ది తొలిదినం అటుకన్న ఇటు ఒకరోజు ముందుగానే వస్తుంది అన్నమాట. ఈ పరిస్థితిలో---అని నేను అనుకుంటూ ఉండగానే నా మనస్సులోని కెరటాలను గమనించినట్లు పృథ్వీమాత అన్నది "విను, నాకు రెండురోజులు పుట్టినరోజులు జరుగుతాయి. వాలీ, టాంగా వాయిరి మొదలయిన ద్వీపాలలో - న్యజీలాండులో కూడ - ఆ ఉత్సవం జరిగిన వేళ తూర్పున ఉన్న నియు పొదలైన ప్రదేశాలు ఇంకా ఇరువది నాలుగు గంటలు నిద్రించి ఉండాలి,

తమ పండుగ ప్రారంభించటానికి, చూశావా ఎంత చమత్కారమో ప్రకృతిసిద్ధంగా!"

"తల్లీ నీకు రెండు కేకులు దొరుకుతాయి. ఇంతకు అవి ఎంత పెద్దకేకులుగా ఉండాలో! నీకు తగినట్లు. మాకు ఎదురుగా కనపడకపోయినా నీవు వాటిని కోయటం ఎంత మనోజ్ఞమైన దృశ్యంగా ఉంటుందో!"

ఆమె ముఖం ఒక్కసారిగా మబ్బుక్రమ్మినట్లు అయింది. "చూడు, నేను అమాయకురాలైన పసిపాపననుకున్నావా? నేను కేకులు కోయటం నీవు మనోనేత్రంలో దర్శిస్తున్నావు. నా మనస్సులో ఉన్న నిజమైన బరువును నీముందు దింపుతాను. ఈ వెయ్యియేళ్ళు, మఱీ క్రిందటి దశాబ్దాలలో మీరు నన్ను ఎంతగా కోసివేశారో నీవు ఊహించగలవా? మమతతో గర్భందాల్చి మిమ్ము పైకి తీసుకు వచ్చాను. మీరో, నా నరాల మధ్య మేకులు దింపినట్లు నేలగనులన్న హింసాసాధనాలను విరివిగా వెదజల్లారు. అవి ఎన్ని మిలియన్లో మీకు సరిగా లెక్క తెలియదు. మధ్య మధ్య ఏ డయానా వంటి ఆకర్షక వ్యక్తియో వాటిని గుఱించి మ్రోగుతూ ఉంటుంది. కాని అవి నా శరీరంలో గ్రుచ్చుకు పోయి ఉన్నాయి. వాటిక్రౌర్యం నాకు తెలుసు. అయితే, అవి నన్ను నశింపజేయవు; నేను అనంతప్రాణిని. నన్ను నమ్ముకుని నా యొడిలోనికి వచ్చే దురదృష్టవంతులు మాత్రం మృత్యువు వాత పడుతున్నారు."

నా హృదయం గబగబా కొట్టుకుంటూ ఉంది. ఆమె తిరిగి పలికింది: "ఇంతేకాదు. నా బిడ్డలలో కొందఱు నా బిడ్డలనే హింసిస్తూ, వందలువందలుగా శ్వాసహీనులుగా చేస్తూ ఉండటం తల్లినయిన నాకు కలిగించే బాధ, సంతాపం ఎంతో ఊహించగలవా? నా చెల్లెలు మృత్యుదేవత ఏదో రుచి చూసినట్లు చూసి వారిని నా గర్భంలోకే త్రోస్తుంది. మీరు కనిపెట్టని విశాల శ్మశానాలను నా చెల్లి నా శరీరంలో దు:ఖంలో గుండాలుగా వదులుతోంది. ఒకవంక ఈ ఘోరాలను ఒడిగట్టి నా అవయవాలను కదిలించే నా పిల్లలే యీనాడొక వెయ్యో పుట్టినరోజు అంటూ నాకు అంజలి అర్పిస్తున్నారు. ఆ రోజునైనా మీకు అస్తిత్వం కలిగించిన నామీద దయతో కత్తులు కటార్లు క్రింద పారవేస్తారా? నీవు "ఊ" అంటావు; నీకన్న గొప్పవారు దేశాధ్యక్షులు కూడ తలూపుతారు. కాని నా మూపుమీద రాలే హింసాప్రఘాతాలు ఎప్పటివలెనే ఉంటాయి."

నా కన్నులు చెమరినాయి. "తల్లీ, నీకెంత దు:ఖం కలిగిస్తున్నామమ్మా" అన్నాను.

ఆమె చేయి నామీద వేసినట్లు అనిపించింది. నిజంగా వేసిందో లేదో నాకే స్పష్టంకాలేదు కాని, అలా అనిపించిన వేళ ఆమె వ్రేళ్ళు ఎంత వేడిగా ఉన్నాయో! ఆమె అన్నది, "నా వ్రేళ్ళు వెనుక ఇంత వేడిగా ఉండేవి కాదయ్యా. ఇదొకటి మీరందఱు నాకు సమర్పిస్తున్న ఉష్ణధూమఫలితం. విచారించి విచారించి నామేను వేడియెక్కుతోంది; అంతేకాదు నారక్తనాళాల వంటి సముద్రాలు క్రమంగా పొంగుతున్నాయి. ఈ రీతిని మీరు మఱొక వెయ్యో పుట్టినరోజు పండుగ చేసేనాటికి నా శరీరంలోని కొన్ని బలహీన అవయవాలు గుర్తులేకుండా పోతాయి."

నా ఒడలు జలదించింది. "తల్లీ, పదికాలాల పాటు నీవు --" అంటూ ఉండగానే ఆమె నిట్టూర్పుతో నవ్వి, "మీ పుట్టినరోజు వేడుకలలో ఇలాగే దీవిస్తారు 'నీకు ఎన్నో పండుగలిలా జరగాలి; వందయేళ్ళ పాటు. వెయ్యియేళ్ళుకూడ' అంటారు కొంటెగా నవ్వుతూ. పైగా ఆ సమయాలలో మేమందఱం కూడ ఈ వేడ్కలో పాల్గొనాలి అని అంటారు--"

"అది కేవలం సంప్రదాయం తల్లీ, నీకు కూడ--"

"నా యిలవేల్పు కాలపురుషుడి దయ అనంతంగా నామీద ఉంది. నేనిలాగే ఉంటాను, కలకాలం సౌరపరిధిలో మీ కథక్ భ్రమణం చేస్తూ. అయితే నా స్వరూపంలోని తళతళలు మాత్రం మీ అందఱి ఆచరణలమీద- కోరికల మీద కాదు- నృత్యంలోని "చమక్" లాగా-అయితే మెల్లగా, ఆలోచనగా- ఆధారపడి ఉంటాయి. మఱొక మాట విను, నా చిరకాలానుభవంతో చెప్పేది. మీవంటి కొందఱు గాని మీరు అందఱు గాని నా శుభం కోరుకున్నా మీ ప్రభుత్వాల దృక్పథాలు, ఆచరణ విధానాలు అందుకు కొంతగా భిన్నంగా ఉండవచ్చు. కొన్ని పట్ల మీది మ్రోత, వారిది రాజ్యంగా కూడా ఉంటుంది."

నాకు కనువిప్పు కలిగేట్లు మాట్లాడుతున్న పృథ్వీమాతకు చేయెత్తి జోహారు చేశాను. ఆమె మూర్తి క్రమక్రమంగా వెనుకకు పోయినట్లు ఉంది; కొన్ని నిముసాలలో ఆమె ఎన్ని సహస్రయోజనాలుగానో నానుండి వేఱయినట్లుంది. తెల్లబోయి నేను కన్నీరు కారుస్తుంటే పుడమి పొత్తునుండి చల్లని పలుకులు వినబడ్డాయి, "నేను నీతోనే ఉన్నాను. నీవూ నాతోనే ఉంటావులే" అని.

ఆమె పోయినంత దూరం ఆమె వెనుక జ్యోతులు మెఱిసినాయి. మధ్యమధ్య ఈదరగాలి వచ్చి కొన్ని కొండయెక్కినా, తిరిగి మందపవనాలు ప్రశాంతంగా వీచటంతో వెలుగుతున్న జ్యోతులు ఆరిన జ్యోతులను తిరిగి ప్రజ్వలింపజేశాయి. ఇలా ఎంతసేపు జరిగిందో, యుగంలాగ అనిపించింది. చివరకు ఈ జ్యోతులన్నిటిని తళుకు బిళ్ళలనిపించే జగజ్యోతి క్రమ్మింది నా కనుచూపుమేర. మధ్యమధ్య చుప్పనాతి మబ్బులు పరువులెత్తినా, చీకటి మచ్చలేని మహాతేజస్సు ఉవ్విళ్ళూరతూ నన్ను ముగ్ధుణ్ణి చేసింది.

కళ్ళు తుడుచుకుంటూ ప్రక్కమీద దొర్లుతూ ఉండగా టెలిఫోను మ్రోగింది. "ఇంత అర్థరాత్రి వేళనా" అనంగానే శ్రీ గోపిగారు "మీకు అర్థరాత్రి, మాకింకా తొమ్మిది గంటలేనయ్యా కాలిఫోర్నియాలో! వినండి, సహస్రాబ్ది వస్తోందే-" నవ్వుకుంటూ "అవునవును" అన్నాను. "ఆనాడు ఇక్కడ పెద్ద విందు ఏర్పాటు చేస్తున్నాం" అన్నారాయన. "ఏం కథ?" అన్న నన్ను పెట్టి దద్దమ్మ అన్నట్లు "అదేమిటి, అది క్రొత్త సహస్రాబ్ది తొలిదినం గదా. చాలమంది మనవాళ్ళు వస్తున్నారు."

నేను వెంటనే ఏమీ చెప్పకపోవటం కనిపెట్టి, "రావాయేం? సెంట్‌యూయిస్, టెక్సాస్, బోస్టను, ఇంకా ఎన్నోచోట్లనుండి చాలమంది స్నేహితులు వస్తున్నారు. ఎక్కువ కాలం వృథా పోదులే; మఱునాడు తిరిగి వెళ్ళిపోవచ్చు."

నానోట ఎందుకు వచ్చినాయో గాని యీ మాటలు ఊడిపడ్డాయి. "మిత్రమా, మేమానాడు అనాథ శిశువులసంరక్షణకై ఒక కార్యక్రమం పెడదామనుకుంటున్నాము, శ్రీ వి.భావరాజు గారి సాయంతో. అంతేకాదు, ఆయనకున్న ప్రత్యేక అభిమానాలు మీకు తెలుసుగదా, చెట్లు నఱికి ఎడారిచేయకుండా ఉండాలి అన్న సందేశం పంపటం కూడ ఆనాడే ప్రారంభిస్తాము."

కాలిఫోర్నియా గొంతు "సరేలెండి, ఏదో సరదాగా క్రొత్త సహస్రాబ్ది గడుపుదామనుకుంటుంటే--"

నా టెలిఫోను క్రిందకు జారింది. నాకు అనుకోనంత శీఘ్రంగా నిద్రపట్టింది.........

***

# కుంటి ప్రశ్నలు - కొంటె సమాధానాలు

రచన : మల్లాది వెంకట కృష్ణమూర్తి

1. రిసీవర్ ఎత్తాక కూడ ఫోన్ ఎక్కడ మ్రోగుతుంది?
Hyd-Bad- టీవి డ్రామాలో
2. మీ ఊళ్ళో ఎంతమంది పేరున్నవాళ్ళు పుట్టారు?
ఎవరూ పేరుతో పుట్టరు.
3. సారీ సరిగ్గా అడగలేదా ప్రశ్న మీ ఊళ్ళో ఎంతమంది పెద్దవాళ్ళు పుట్టారు?
పసిపాపలుగా తప్ప పెద్దవాళ్ళుగా ఎవరూ పుట్టరు.
4. కొన్నిచెట్లు అల్లరి పిల్లల లాంటివి ఎందుకని?
అవిసరిగ్గా పెరగడానికి కర్రలు ఉపయోగించాలి కాబట్టి.
5. సర్కిల్ ఇన్స్పెక్టర్ పైన ఉండేది ఎవరు?
టోపి
6. ప్రపంచంలో అతి విశ్రాంతికరమైన కొండ శిఖరం ఏది?
మౌంట్- ఎవరెస్ట్ ( Ever-Rest)
7. అర్థై కీలున్నా ఎప్పుడూ తెరుచుకోనిది ఏది?
పియానో
8. మోస్టరక్తిష్టమైన వారమేమిటి?
''గురు''వారం
9. చేపలకి ఏవారం అంటే భయం?
ఫ్రైడే (Fry -Day)
10. అంతావద్దనుకునేవి- ఉన్నవాళ్ళు పోగొట్టుకోవాలనుకునేవి ఏమిటో మూడు చెప్పు?
దరిద్రం- అనారోగ్యం- బట్టతల
11. గడియారంలో చిన్నముల్లు పెద్దముల్లుతో ఏమంది?
ఇంకోగంటలో నిన్ను మళ్ళీ కలుస్తాను
12. మిల్క్ గురించి ఒపేజీ వ్యాసం వ్రాయమంటే నాలుగు వాక్యాలే వ్రాశావేమిటి?
నేను వ్రాసింది condensed milk గురించి
13. రాత్రి పదిలోగా పడుకుంటే కోళ్ళతో బాటు లేవచ్చు తెలుసా!
ఛీ కోళ్ళతో పడుకోవడం బాగుండదు
14. ఊరవతల జాగాని ఎందుకుకొన్నావురా?
ఫ్రీగా ఎవరూ ఇవ్వరుకనుక
15. సముద్రం ఎప్పుడూ ఎందుకు ఘోషిస్తుంది?
మీ కడుపులో జలగలు, పీతలు ఉంటే మీరు అలాగే ఘోషిస్తారు.
16. బామ్మల కాలం నాటి తొలిముద్దుకి- ఈకాలం తొలిముద్దుకి గల తేడా ఏమిటి?
తాళి
17. ఈగలకి మాత్రమే తెలిసినది మనుషులకి తెలియనిది ఏమిటి?
మరో ఈగ ఆడదో- మగదో.
18. *ISI* ఇన్స్పెక్టర్ తాగాలనిపించినపుడు ఏంచేస్తాడు?
డిస్టిలరీలకు తణిఖీకి వెళ్తాడు.
19. పైలట్ ప్రాణ స్నేహితుడు ఎవరు?
పేరాచ్యూట్
20. దోమతెరంటే?
లోపలికి వచ్చిన దోమలను బయటకు పోనివ్వని పరికరం
21. నాలుగుకాళ్ళున్నా నడువకుండా ఎప్పుడూ పడుకునే ఉంటుంది?
మంచం
22. చెట్లకీ- బేంక్స్‌కీ ఉన్న సామరస్యం ఏమిటి?
శాఖలు (Branch)
23. నిన్ననగా డోర్‌బెల్ బాగుచేయమని చెప్తే ఇప్పుడా రావడం?
నిన్నే వచ్చాను పదిసార్లు బెల్లుకొట్టినా మీరు తలుపు తీయలేదుసుమీ!
24. బట్టతల వల్ల గల ఓ సుఖం ఏమిటి?
Hair style అవసరం లేదు
25. *HamBurger* ఓ కిలోమీటరు దూరాన్ని నాలుగునిమిషాల్లో ఎలా పరుగెత్తగలిగింది?
అది ''ఫాస్ట్ ఫుడ్'' కాబట్టి
26. ఆఫీసులో ఉద్యోగస్తులందరి కళ్ళూ ఎవరిమీద ఉంటాయి?
గోడగడియారం మీద
27. సముద్రయానానికి పనికిరాని షిప్ ఏమిటి?
Township
28. ఎన్నికల స్పీచ్ అంటే ఏమిటి?
ఓ వ్యక్తి తన ఉద్యోగానికి తననే రికమండ్ చేసుకోవడం
29. మేనర్స్ గురించి ఎవరినుంచి బాగా తెలుసుకోవచ్చు?
అదిలేనివారినుంచి
30. పచ్చగడ్డి తింటే కంటికి మంచిదని అంతరూఢిగా ఎలా చెప్పగలవు?
మరి కళ్ళజోడున్న ఆవులను- గేదెలను ఎన్నడైనా చూచావా!
31. వెంకట్రామయ్య అకస్మాత్తుగా తనవిల్లు నెందుకు మార్పించాడు?
హియరింగ్ ఎయిడ్ కొన్నాడుకాబట్టి
32. పెళ్ళయ్యాక మూడేళ్ళదాకా పిల్లలుపుట్టకుండా ఉండాలంటే ఏం చేయాలి?
భార్యని పుట్టింట్లో ఉంచాలి
33. గవర్నమెంట్ హాస్పిటల్లో వైద్యం దొరకాలంటే?
నైవేద్యం యిచ్చుకోవాలి
34. చికెన్ ను *Fingers* తో తినవచ్చా?
ఫింగర్స్ సెపరేట్‌గా తింటేనే రుచిగా ఉంటాయి
35. గాసిప్‌కి, పంపులకి గల తేడా ఏమిటి?
పంపుని కట్టేయవచ్చు
36. ''ప'' అక్షరం బద్దకమైనదని ఎలా చెప్తావు?
అది ''పక్క'' లోనే ఉంటుంది కాబట్టి
37. కోడిఖరీదు ముప్పై రూపాయలని వ్రాసిఉంది. అది మీరు పెంచినదేనా!
అవును నేనే పెంచాను దాని ఖరీదు నిన్న 28 రూపాయలు మాత్రమే
38. సింహాలకి జూలెందుకు ఉంటుంది?
అడవిలో బార్బర్స్ వుండరు కనుక.
39. మూడోనెల పాపాయి ముందుగా తల్లిని గుర్తుపడుతుందా లేక తండ్రినా!
పాలసీసాని

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA



GOLF VACATIONS

**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**



**AMTRAK TICKETS & VACATIONS**

**HOTEL & CAR RESERVATIONS**

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

**MONDAY THROUGH FRIDAY**
**9AM – 6PM**

**THURSDAY 9AM-- 8PM**
**SATURDAY 8.30AM-3.00PM**

**1329 PRINCE RODGERS AVENUE**
**(ACROSS BRIDGEWATER COMMONS)**
**BRIDGEWATER**
**NEW JERSEY 08807**

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

# ధార్మిక బలంతో విస్తరించిన ఆర్య సంస్కృతి

సద్గురు శ్రీ కె. శివానందమూర్తి గారు

("ఆంధ్రభూమి" దినపత్రిక సౌజన్యంతో)

సనాతన ధర్మంలోని కొన్ని విశేష లక్షణాలు మానవ సమాజాన్ని ఎప్పుడూ ఆకర్షిస్తూనే ఉన్నాయి. మానవత్వము, కరుణ, త్యాగము, దానము, వైరాగ్యము మొదలగు ఈ లక్షణాల్ని అభినందించి గౌరవించని మానవుడు సాధారణముగా ఉండడు. ఇవన్నీ మానవుడు మానవుడిగానే ఉంటూ తను అందుకోగలిగిన ఉన్నత శిఖరాలు. వైదిక ధర్మములో ఇవన్నీ సంపాదించుకున్న ఉత్తమ మానవుడికి దైవీయ సంపత్తి అనే పేరు వచ్చింది. ఇవన్నీ కలిగిన మనుష్యుడు యజ్ఞము ద్వారా ప్రకృతికి పంచభూతములకు వెనుకనున్న ఈశ్వరాంశలను సులభముగా స్వాధీనము చేసుకుని తనకు, తన తోటి సమాజానికి కూడా ఎన్నో శుభ ఫలాల్ని సంపాదించగలుగుతాడు. యజ్ఞము కేవలము దానిలోని మంత్రము, తంత్రము, కర్మ వీటి శక్తిచేత మాత్రమే ఉత్తమ ఫలాల్ని సాధింపజాలదు. ప్రకృతిలో వ్యాపించిన ఈశ్వరాంశలు ఏ ధర్మాన్ని ఆశ్రయించి ప్రకృతిని ప్రాణికోటికి క్షేమంకరముగా ఉండేటట్టు శాసించగలుగుతున్నాయో, ఆ రహస్య ధర్మముతో ఈ ఉత్తమ మానవ లక్షణాలు సంబంధము కలిగి ఉంటాయన్నమాట. ఈ లక్షణాలు లేని వైదికకర్మ నిర్వీర్యమని భావన. అయితే ఈ యజ్ఞమనే సాధనాన్ని ఉత్తమ లక్షణాలు లేని రాక్షసులు కూడా ఉపయోగించుకుని శక్తులు సంపాదించారని పురాణం చెపుతోంది. రామాయణములో ఇంద్రజిత్తు పాతాళంలో చేరి ఒక అభిచారిక హోమం ప్రారంభించినట్లూ, అదే సఫలమైతే రామలక్ష్మణులను సంహరించకలిగిన ఒక మహాశక్తి అతని వశము కాగలదనీ రామాయణములో చెప్పబడింది. ఆ యజ్ఞపు మహత్తర శక్తిని తెలిసిన విభీషణుడు హనుమంతుని ప్రేరేపించి, అతని ద్వారా ఆ హోమాన్ని భంగము చేయిస్తాడు. ఈ యజ్ఞక్రియకు ఉండే శక్తి ఇంద్రజిత్తు వంటివారికైతే అది లోకకంటకమైనదీ, ఉత్తమ గుణశాలి అయిన బ్రాహ్మణుని వల్లనయితే లోకక్షేమకరమైనదనీ తాత్పర్యము. అందువల్ల సర్వ మానవ సంక్షేమం కోరే వేదమతము, ఇంతటి శక్తివంతమైన యజ్ఞక్రియను బ్రాహ్మణుని చేతిలో పెట్టి, ఉత్తమ మానవ లక్షణాలను అతడికి శాసించి, విధించింది. ఈ కారణముచేత అట్టి బ్రాహ్మణుడు లోకపూజ్యుడైనాడు. ఇదే సనాతన ధర్మము. శక్తిహీనుడైన సత్పురుషుడు తానెంత మంచివాడైనా సమాజానికి చేయగలిగినదేదీ ఉండదు. వేదవిజ్ఞానము, యజ్ఞబలము, సుగుణము ఒకచోట కలిసినప్పుడు అతడు భూసురుడు. అంతటివారు ఏ కొద్దిమంది ఉన్నా లోకానికి వారు అపురూపమైన ఆస్తి. సామాన్యమైన ఇతరులందరూ సంప్రదాయాన్ని నిలబెట్టినవారే కావచ్చు. అటువంటి వంశాలలో మహాశక్తిశాలి ఎప్పుడో ఒకప్పుడు పుట్టవచ్చు. అందువలన వేద విజ్ఞానము, ఉత్తమ బ్రాహ్మణ ధర్మపాలన కొందరిలోనైనా మిగిలి వుండటం లోకానికి శ్రేయస్కరము.

ఈ బ్రాహ్మణ ధర్మము మకుటముగా కలిగిన ఆర్యధర్మము ఒకనాడు ప్రపంచాన్ని శాసించింది. ఒక ధర్మము ఒక జాతిని శాసించాలంటే మనకు తెలిసిన చరిత్రలో పశుబలము, ధనబలము, సాయుధ మూకలు ఇనే సాధనాలుగా చరిత్ర మనకు చెపుతున్నది. గత ఇర్వై శతాబ్దాలలో చరిత్ర మనకు బోధించిన విషయమింతే. ఒక మతాన్ని వ్యాప్తి చెందించాలంటే, విదేశాలలో విస్తరింపజేయాలంటే ఈ సాధన సంపత్తితో పాశవికంగా శాసించటం తప్ప వేరు మార్గము లేదు. విదేశాలపైన దండెత్తాలి, ఆక్రమించాలి, క్రూరంగా వధించాలి, బలాత్కారముగా ధర్మాన్ని మార్చాలి. అలా కాకపోతే ధనాశ చూపించి, మోసము చేసి, మభ్యపెట్టి తమ మతములోనికి మార్చాలి. ఇది మన చరిత్ర. ఇందులో తమ మతములోని ఉత్కృష్టత, ఉత్తమ లక్షణం, ఇతర జాతుల పట్ల సుహృద్భావం, ఇట్లాంటివేవీ ఉండవు. ఇలాంటి సాధనలతోనే ఎంతో క్రూరమైన హింసాకాండతో కూడిన మతవ్యాప్తికి మానవజాతి అంతా కూడా గురి అయి, విధిలేక ఆ మతాల్ని అవలంబించి, మరికొన్ని తరాలకు గత చరిత్ర మరచిపోయి, ఇదే తమ నిజమైన మతమనుకొని, ఒక నిస్పృహ, విమర్శలేని అంధవిశ్వాసము, అందులో నుంచి పుట్టిన ఆ ప్రచారములోని రజస్తమోగుణాలను తమలో పెంచుకుని మానవజాతి ఒక తమస్సులో జీవిస్తున్నది. ఈ విషయపు సత్యత్వాన్ని తెలుసుకోవాలంటే ఈ మాటలని గుడ్డిగా నమ్మక ప్రపంచ చరిత్రను అధ్యయనం చేయటము మంచిది. చరిత్ర పరిజ్ఞానము ఏ మాత్రము లేనప్పుడు మేధావులు కూడ కూపస్థ మండూకాలవలె తమ చుట్టూ వున్న వర్తమాన ప్రపంచమే చూసి, తమ బుద్ధితో కొలిచి వాటి నుంచి తమ అభిప్రాయాల్ని పెంచుకుంటారు.

ఆర్యుల సనాతన ధర్మము ఒకనాడు ఎన్నో దేశాలలో ఎన్నో జాతుల ప్రజలను శాసించిందంటే, అది భారతదేశములోని చక్రవర్తుల సేనాబలముతో కాదు, పరదేశాలపైన దురాక్రమణతో కాక, ధనబలముతో వెళ్ళే ప్రచారకుల యుక్తిబలముతోనూ కాక, కేవలము, ఆ ధర్మములోని మానవ హృదయాలను ఆకర్షించకలిగే ఉత్తమ లక్షణాలచేతనే, అది ప్రపంచాన్ని శాసించిందని గ్రహించాలి. ఈ వ్యాప్తికి పూర్వరంగములోని సత్యమేమంటే, ఈ ఉత్తమ బ్రాహ్మణ ధర్మము భారత ప్రజలను తన ధార్మిక బలముతోనే శాసించింది. ఈ సనాతన ధర్మం అపూర్వమై, అనాది కావటంచేత, ఈ భారతదేశమే దాని జన్మస్థానం కావటముచేత, ఇక్కడ మొట్టమొదటగా ఈ ధర్మము సార్వజనీనము కాకపోతే, దీనికి ఇతర దేశ వ్యాప్తి సుసాధ్యము కాదు. దానికి పూర్వమున్న ఏ మతాన్నీ నాశనము చేసి ఆర్యధర్మము భారతాన్ని ఆక్రమించలేదు. అలా చేసిందని ఒక కట్టుకథ కల్పించి, నేటి భారత సమాజాన్ని కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఈ మధ్యకాలపు మేధావులు, చరిత్రకారులు ఎంతో చేశారు, చేస్తున్నారు. ఈ విషయంలో వాళ్ళు కల్పించిన చరిత్రల వెనుకనున్న ఆర్య వాఙ్మయం, పురాణ వాఙ్మయము సత్యాన్వేషణ బుద్ధితో అధ్యయనం చేయాలి. ఈ తప్పుదోవ పట్టించే చరిత్ర రచయితలకు ఈ విజ్ఞానం లేకపోవడమేకాక, వాటియందు ద్వేషము కూడా ఉన్నది. ఆ పరిజ్ఞానము మనము సంపాదించుకోకపోతే మనము కూడా ఈ తప్పుడు అభిప్రాయాలలోనే పడవచ్చు.

ఈ సనాతన ధర్మపు నిజస్వరూపం మరింత విశాలదృష్టితో పరిశీలిస్తే మనలో ఏర్పడ్డ కొన్ని అపార్థాలు తొలగిపోవచ్చు. రామాయణకాలానికి పూర్వము నుంచీ ఉన్న సనాతన ధర్మము, వేద విజ్ఞానము, ఉత్తను ధార్మిక జీవన విధానము, తపస్సు వీటితో కూడుకుని ఉన్నది. అంతవరకు అధర్మాన్ని ఈశ్వర సహాయముతో ఎదుర్కొని, ఆర్యధర్మము నిలబడింది. ఆ తరువాత తపస్సుల క్షీణదశ, ధర్మగ్లాని, అధార్మిక ప్రవృత్తి, కేవల భౌతిక సుఖలాలస మొదలైన అంతశ్శత్రువులు ఈ సనాతన ధర్మానికి హాని కలిగించినపుడు శ్రీకృష్ణావతార సహాయంతో కొంత పరిష్కరింపబడినా మరి కొంతకాలానికి ఈ సనాతన ధర్మము దుర్బలమైంది, లోపభూయిష్టమైంది. ఆ కారణముచేతనే ఈ సనాతన ధర్మములోని మూల ప్రాతిపదికలు, ధర్మజ్ఞాన వైరాగ్య మోక్షాలు ప్రాతిపదికగా చేసుకుని శుద్ధ సాత్త్విక జీవనాన్ని, జీవన మార్గముగా నిర్దేశిస్తూ పుట్టిన బౌద్ధమతము మళ్ళీ పునరుజ్జీవనం పొందింది. వైదికాచారం దాన్ని ఈ దేశములో, చాలాకాలము వరకూ, ఎదిరించి నిలబడలేకపోయింది. ఆ కథ అలా ఉంచి, మనం గ్రహించవలసిన విషయము ఏమంటే ఏ సనాతన ధర్మావలంబముతో బౌద్ధ ధర్మము అవతరించిందో ఆ ధర్మంలోని బలముచేతనే అనేక దేశాల్లో అతి

మిగతా 18 వ పేజీలో

# చక్కనివాడు

గురజాడ సత్యకుమారి.
Fremont, CA.,

చక్కనివాడు సర్వగుణ సంపదలుంగలవాడు భక్తిచే
చిక్కెడివాడు లోకముల చిక్కెడ లించెడివాడు దీనులన్
మిక్కిలి బ్రోచువాడు కననేర్చిన కన్నడువాడు గాననీ
వక్కర పాటుతోడ మనసా హరి పాదములాశ్రయింపుమా

కవి ఎవరో తెలియదుకాని ఓ మనసా! నీవు 'అక్కరపాటు' తో అంటే అపేక్షించికోరి హరి పాదముల నాశ్రయింపుమా! అని భక్తితో తన మనస్సుకే నచ్చ చెప్పుకుంటున్నాడు. హరి పాదాలను భౌతికంగా కర్మేంద్రియాలతో (విగ్రహంకాని, ఫొటోలోకాని) పట్టుకొని ప్రార్థించవచ్చు. మహాత్ములను, గురువును తనఇష్ట దైవంగా భావించి పాదాలంటగవచ్చు. వారికి మన గోడు వినిపించుకోవచ్చు. కాని మనస్సు మాత్రం స్థిరంగా హరిపాదాల దగ్గర ఉండదు. అందువల్ల మనసస్సుకే ఎప్పుడూ బుద్ధి చెప్తూ వుండాలి. అవసరమైనప్పుడు మన కోరిక తీరడానికి హరిని ప్రార్థించవచ్చు. అవసరంతీరగానే మరచిపోనూవచ్చు. ఆపద మొక్కులు సంపదమరపులు అని భావిస్తారని హరి పాదాల నాశ్రయించడమే కాక, ఆ హరిమూర్తిని మనస్సులో నిలుపుకోవాలి, హరి గుణ కీర్తనం చేయాలి, అని కూడా కవినచ్చచెప్తున్నాడు 'హరి పాదాలు ఆశ్రయించు' అంటున్నావు ఆ హరి ఎటువంటివాడు అని మనస్సే మనను ప్రశ్నిస్తుంది. హిరణ్యాకశ్యపుడి లాగా ఎక్కడ వున్నాడు నీ హరి? ఎట్లా వుంటాడు? చూపించు అంటుంది మనస్సు. హిరణ్యాక్షవరాలంటే మనమనస్సు వేసే ప్రశ్నలే. చపలచిత్తం ఒక పట్టాన ఒప్పుకోదు. అందుకే చపలచిత్త లక్ష్మీదేవిని తన మనస్సులో కట్టి పడవేశాడా హరి. తన పాద సంవాహన చేస్తూ వుండమన్నాడు. లేకపోతే ప్రశ్నలతో ఆయనను తికమక పెట్టుందని భయం. ఆ హరి రూపాన్ని ఈ విధంగా వర్ణిస్తున్నాడు.

'చక్కనివాడు' మొట్టమొదటి విశేషణం. 'కన్యా వరయతే రూపం' అంటారు. వరాన్వేషణ జరుగుతున్నపుడు కన్య అతను అందమైన వాడేనా? అని అడుగుతుంది. ఆమెకు వరుడిలో ధనం, విద్య వాటితో సంబంధం లేదు. శారీరక సౌందర్యం కావాలి. ఆ విధంగా మనస్సనే కన్యను హరిపాదాలు చేరుకుని అతను అందమైనవాడేనా అంటుంది. "అవునమ్మా" చాలా అందమైనవాడు 'నల్లని వాడు పద్మనయనమ్ముల వాడు' మౌళి పరిసర్పిత పింఛము వాడు నవ్వురాజిల్లెడు మోమువాడు. మేఘంబు మీది క్రొమ్మెరుగు కైవడిమేని పైనున్న పచ్చని పటమువాడు" అని అనేకరీతుల మహాకవిచేత వర్ణించబడ్డవాడు. "తీరా నన్ను వంచిస్తే" అంతటి అందగాడు అంటుంది మనస్సు. "సర్వగుణ సంపదలుం గలవాడు"

శారీరకంగా చాలా అందమైనవాడని చెప్తున్నావు బావుంది. నల్లని వాడయినా ఫరవాలేదు. కాని అతని స్వభావం ఎటువంటిదో తెలియదు కదా. దుర్మార్గుడేమో. భస్మాసురుడి లాగా మాటలతో నమ్మించి నా నెత్తినే చేయి పెట్టానంటాడేమో ఏంచేయను అంటుంది శంకాకులమనస్సు. "ఛా ! అటువంటివాడు కాదు హరి. సకల సద్గుణరాశి. "భగ" అంటే షడ్గుణైశ్వర్య సంపన్నుడు. ఐశ్వర్యం, ధర్మం, కీర్తి, శ్రీ జ్ఞానం, వైరాగ్యాలుకలవాడు. ఈశ్వరత్వమే ఐశ్వర్యం. ఐహిక ధనంకాదు. అటువంటి ఆరు ఐశ్వర్యాలు కలవాడు. సముద్రమధన సమయంలో లక్ష్మీదేవి ఎందరో దేవదానవులు మేమేగొప్పవాళ్లం, మేమేగొప్పవాళ్లం అంటూ ముందుకువస్తే ఎక్కడో వంటరిగావుండి తనవైపే కన్నెత్తి చూడని హరిని వరించింది "అంతటి గొప్పవాడు నాకెలాగు లొంగుతాడు నన్నెందుకు వరిస్తాడు" అంటుంది కొంటె మనస్సు.

ఎంత గొప్పవాడైనా అతను "పత్రం, పుష్పం ఫలం తోయంభక్తితో సమర్పించి నమస్కరించే వాళ్లకు ఇట్టే చిక్కుతాడు. భక్తికి లొంగిపోతాడు, "భక్తిచేచిక్కెడువాడు" అతనికి ఐశ్వర్యాలతో సంబంధంలేదు. సత్య భామ గర్వంతో ఏడు వారాల నగలు పెట్టినా తూగనివాడు రుక్మిణి భక్తితో తులసీదళం వేస్తే తేలికగా తూగాడు. భక్తి ప్రధానం. నీవు నిర్మలంగా అతని పాదాల వద్దకు చేరితే చాలు అని మనస్సుకు నచ్చచెప్తే. అయితే అతను భార్యా విధేయుడన్నమాట. భగవంతుడనే బిరుదు అతనికి ఎందుకు? తానుసృష్టించిన లోకాల్లను, లోకులను పట్టించుకోనివాడు స్వార్థపరుడు. అతనిని నేను వప్పుకోను అంటుంది మనస్సు.

జీవులందరూ అతనికి భార్యలే. అతనొక్కడే పురుషుడు. అందరికీ వారి వారి అవసరాలకు, వారి సుహృత్తులాగే కనిపిస్తాడు. గజేంద్రుడ్ని రక్షించడానికి భార్య కొంగు చేతపట్టుకునే వెళ్ళాడు. భక్తులు కోరితే సముద్రంలో అట్టడుగున వున్న భూమిని తీసుకొచ్చి పెట్టాడు. అస్త్రం పట్టనని శపధం చేసినా భక్తుని కోసం వదులుకున్నాడు. భక్తుల రథసారథి, ధర్మరక్షణకై బద్ధకంకణుడు. "లోకముల చిక్కెడలించెడివాడు".

ధర్మరక్షణ పేరుతో భూభారహరణం అంటూ వాళ్ళల్లోవాళ్లకు కలహాలుపెట్టి అందర్నీ నవ్వుతూ స్వర్గానికి సాగనంపుతూవుంటాడు. అతనికి ఎదుటివారి బాధలు, కష్టాలు ఏంతెలుస్తాయి? సరిగ్గా నాకు ఏ ఆపదైనా వచ్చి అర్థిస్తే నేను యోగనిద్రలో వున్నాను వినలేదు. అంటాడేమో. గోపికలు ఎంతో ప్రేమిస్తే వారిని, పెంచి పెద్దచేసి

మమకారం పెంచుకున్న నందయశోదలను క్షణంలో వదిలివెళ్లి పోయినాడు. అతన్ని ఎలా నమ్మడం?

ఎంత యోగనిద్రలో వున్నా ద్రౌపది "కృష్ణా! అని పిలవగానే మాన సంరక్షణకు వలువలిచ్చిన కరుణా సముద్రుడు. ఆర్తితో ఎవరు ఏ క్షణం పిలిచినా "ఓ" అంటూ వుంటాడు. ప్రహ్లాదుడు, ధృవుడు లాటి పసివారిని, రాయిగా మారిన అహల్యను, పేదరాలు శబరిని రక్షించిన అల్ప సంతోషి. వారి వారి ఐశ్వర్యంతో సంబంధం లేకుండా దీనత్వంతో పిలిచినవారి నందఱినీ రక్షిస్తాడు. "దీనులన్ మిక్కిలి బ్రోచువాడు" దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్న సామెత వినలేదా.

అన్ని మంచి లక్షణాలు కలవాడు, అంతటి దీనజనోద్ధరణ తత్పరుడు, అంతటి సౌందర్యరాశి ఎక్కడున్నాడని చూడను వెళ్లి ఆశ్రయించడానికి. హిరణ్యకశిపుడు, రావణుడు మొదలైన మహావీరులు సర్వసృష్టినీ గెల్చి ఆయన కోసం వైకుంఠంవెళ్తే అక్కడ కనిపించలేదట. నారదుడు కాలుగాలిన పిల్లిలాగా ఎప్పుడూ "నారాయణా" అంటూముల్లోకాలూ తిరుగుతూనే వుంటాడు. యోగులు యుగయుగాలుగా తపస్సు చేస్తూనే వున్నారు. వాళ్లకే కన్పించాడో లేదో తెలియదు. ఇక అల్పజీవిని, క్షుద్రజీవిని, భక్తి దారిద్ర్యంతో బాధపడ్తున్నవాడిని, అర్భకుడ్ని, నాకెలాగ తటస్థపడతాడు. నేనెక్కడ కన గలను?

'కననేర్చిన కన్పడువాడు' ఉపవాసాలతో కృశించపోలేను. అరణ్యాలలో ముక్కుమూసుకొని కూర్చుని యోగాభ్యాసం చేయలేను. యజ్ఞయాగాలు చేయగలిగిన ధనవంతుడ్ని కాను. నాలాటి దానికి నీవు చెప్పే హరి ఎలా కన్పడుతాడయ్యా? అంది దిగులుగా మనస్సు.

"మాహరి" చాలా అందమైనవాడు. ఎన్నో సద్గుణాలుకలవాడు అతని పాదాలాశ్రయించు, అని ఎంతో ఆశలు కల్పించి చివరకు "కననేర్చిన" అంటూ పెద్ద మెలిక పెట్టావే! ఉస్సురంది మనస్సు.

నేను ఆయననెలా చూడాలి? అంటే పురుషార్థం కావాలి ఆయునంతటి ధనవంతురాలిని, గుణవంతురాలిని నేను కావాలి. అవేవినాకు లేవనే కదా నీ ధైర్యం? మొండిగా ప్రశ్నించింది మనస్సు.

"కననేర్చిన" అంటే నీవు ఎలాటి దానివి? అతని పాదాల నాశ్రయించడానికి ఏం చేయగలవు? ఏం చేస్తున్నావు? అని ఆలోచించు. అతను అందమైన వాడని, నీవు అనాకారివని భావించి కృంగిపోకు. అందమైనవి, వికారమైనవి అన్నీ అతని సృష్టిలోనివే. అతని నామం చేయగా చేయగా నీవు కూడా అంత అందగా మారిపోతావు. అంతా నీకు అందంగా కనిపిస్తుంది.

"కననేర్చిన అంటే" కామెర్లవాడి కండ్లకు అంతా పచ్చగా కనిపించి నట్లుగా ఐహిక బంధాలలో చిక్కుకున్న మనకు ఆ హరి కనిపించడు. బంధాలు తెంపుకోవడమా లేక హరిని చూడగల్గడమా! ఏది ముందు. వలను గట్టు మీద ఉంచి నీటిలో మునిగితే చేపలు దొరకనట్లే, యోగాలు, తపస్సులు ఎన్ని చేసినా నామస్మరణపై నమ్మకం లేకుంటే నీవు శ్రీకృష్ణుడ్ని పొందలేవు" అంటాడు చైతన్య మహాప్రభు. "కృష్ణనామం చెండాలుడ్ని కూడా పవిత్రం చేస్తుంది. "నీవు తగవనుకోకు. "కననేర్చిన అంటే అతనిని చేరాలనుకుంటే నిరంతరం అతనినే ధ్యానిస్తూ, స్మరిస్తూవుంటే, అతనిని ఎరిగిన మహాత్ములు, వ్రజాంగనలు ఎప్పుడో ఒకప్పుడు అతనిని చేరే రహస్యంనీకు వెల్లడి చేస్తారు." "వివాహిత స్త్రీ తన ప్రియుడ్ని గురించి ఆలోచించినట్లుగా సంసారంలో ఉంటూ ప్రభువును గురించి ఎప్పుడైనా ఒక్క క్షణం ఆలోచించు". 'కృష్ణుడు పాపి దగ్గరికి రాకపోవచ్చు కాని పాపి కృష్ణనామంచేసుకోవచ్చు. ఆ నామ ధనంతో కృష్ణుని పొందవచ్చు.'

'అంటే ఆయనకు నన్ను చూడాలని లేదన్న మాటేగా' అంది మనస్సు వదలించుకోవాలనే ఎత్తుగడతో.

"ఆయన నిన్ను ఎప్పుడూ చూస్తూనే వున్నాడు. ఆయన నిన్ను చూస్తున్నాడో లేదో చూసే నేర్పరితనం నీకువుండాలి. అదే కననేర్చిన . ఆ నేర్పరితనం నీకు కలిగినపుడు, ఆయన కృపాదృష్టిని నీవు కూడా "కనగలవు". పైన "కుసుమహరునాధ" మహాత్ముడు చెప్పిన మాటలను మననం చెయ్యి.

మనస్సు కళ్లు మూసుకుంది. ఏం చూస్తున్నదో మరి.

## శాంతించు ప్రకృతి

బీటలు బారిన పొలాలు
రైతన్నలకు మిగిలే కడగండ్లు
చేసిన అప్పులు తీర్చలేక
వచ్చిన వారికి సమాధానం చెప్పలేక
జీవితంపై విరక్తితో
అన్నపూర్ణ ఆంధ్రదేశాన
ప్రతిరోజు రైతన్నల ఆత్మహత్యలు
ఒకప్రక్క బంధువుల రోదనలు
దిక్కులేని అమాయక పిల్లల
జాలి గొలుపు చూపులు
ఎవరు ఓదారుస్తారు వీరికి
ప్రకృతికే ఆగ్రహం వస్తే
పచ్చని చెట్లు మోడులుగా మారిస్తే
శాంతించలేవా ఓ తల్లీ?
చిగురించదా మొక్కలు
ఆడకు బ్రతుకులతో ఆటలు

–దూపాటి
శేషుకుమారాచార్యులు
**Sarapaka, AP**

## శిశు హాసం

వెన్నెల తేట
కోయిల పాట
తటిల్లతల
తళతళ
ఉదయార్కుని
మిలమిల
ఉన్నవిలే
నీ హాసంలో
మృదుమంద
హాసంలో!

'నాకధునీ
శీకరాలు'
నవోన్మిషిత
పుష్పాలు
మాఆనంద
బాష్పాలు
ఉన్నవిలే
నీ హాసంలో
మృదుమంద
హాసంలో!

రాచకొండ నరసింహ శర్మ
*Lebanon Pa*

# మూతికాలిన పిల్లి

**శశి, Fairlawn, NJ**

పక్షులు గూటికి చేరేవేళ. శీతాకాలం. అందులో ఆరోజు కొంచెం మబ్బు పట్టి వుండడంతో మసక మసగ్గా వుంది. అప్పుడే గూటికి చేరిన సుధీర్ "ఏమిటి వాతావరణం యింత ప్రశాంతంగా వుంది? ఏడి అభి ఇంకా యింటకి రాలేదా?" షూష్ విప్పుకుంటూ అడిగాడు.

"ఊఁ మీకు ఎప్పుడూ వాడిగొడవే ఎదురొచ్చిన పెళ్ళాన్ని పట్టించుకోవటంలేదు." కాఫీ అందిస్తూ రుసరుస లాడింది అనిత.

"ఏవిఁటి ఈ రోజు అమ్మా కొడుక్కు ఏదయినా లడాయి వచ్చిందా? నా మీద రుసరుస లాడుతున్నావు. అయినా మీ ఆడవాళ్లతో భలే కష్టమోయ్ మాట్లాడటం. ఇంటికి రాగానే భార్యను దగ్గఱకు తీసుకోబోతే మగవాళ్లకు ఎంతసేపూ సరసాలే పిల్లలమీద కొంచెంకూడా ధ్యాసలేదు అంటారు. అలా అని పిల్లల గురించి అడిగితే పెళ్లాం పాతబడిపోయింది, ప్రేమపోయింది అంటారు. రెండువైపులా పదునున్న కత్తిలాంటివోయ్ మీ మాటలు."

"చాల్లెండి మీ మాటల చాతుర్యం నాకు తెలియనిదా ఏమిటి? సరేకాని మీ కొడుకు ఈ రోజు అలిగి కూర్చున్నాడు. అవేవో సెంటెడ్ కలర్ పెన్సిల్స్ వచ్చాయట కొనమన్నాడు. వద్దన్నానని ఆ అలక. ఇదిగో యిపుడే చెబుతున్నాను ---" అనిత మాట పూర్తికాక మునుపే "నాన్నా" అంటూ పరిగెత్తుకు వచ్చాడు అభిజిత్.

"ఈరోజు సంజయ్ సెంటెడ్ కలర్ పెన్సిల్స్ తెచ్చాడు. భలేగున్నాయి. వాటితో రాస్తుంటే మంచి స్మెల్ వస్తుంది. మరి నా కలర్ పెన్సిల్స్ అయిపోతున్నాయికదా, అలాంటివి నాకు కొనమంటే అమ్మ వద్దంటుంది చూడు" మాట పూర్తయే సరికి వాడి గొంతులో ఏడుపు తన్నుకు రావటం మొదలయింది.

"ఇదిగో, యిదిగో నువ్వు యిప్పుడు ఏడుపు స్టార్టు చేయకు. మమ్మీకి ఎలాగో పప్పించి కొందాంలే. ఇంతకీ నువ్వీరోజు హోమ్‌వర్క్ చేసేసావా? వెళ్లు తొందరగా బాత్ తీసుకుని రా. భోంచేసి పడుకుందాం. మళ్లా నువ్వు ప్రొద్దున్నే లేవాలిగా?" ఒళ్లో కూర్చోబెట్టుకున్న కొడుకును ముద్దు పెట్టుకుంటూ అన్నాడు.

అక్కడే కూర్చుని పుస్తకం చూస్తున్న అనితకు వాళ్లిద్దరి మాటలకు ఒళ్లు మండుకొచ్చింది. "అదిగో ఒక ప్రక్క నేను వద్దంటే, మీరు సరే అంటారేమిటి? ఇప్పుడే చెబుతున్నాను అవి తీసుకు వచ్చినా సరే అవి వాడికి ఇచ్చేది లేదు." ఇంక ఏదో అనబోతున్న అనితను "అనూ ప్లీజ్" అంటూ ఆపాడు సుధీర్. "నాన్నా నువ్వు బాత్ తీసుకుని రా" అని బాబుని పంపించాడు.

"అది కాదు అనూ - " ఏదో చెప్పబోతున్న భర్తమీద గయ్యిమని లేచింది.

"ఎప్పుడూ యింతే మీరు నేను వద్దు అని నోరు పారేసుకొని చెడ్డదాన్ని అవడమేకాని, సాధించేదేమీ వుండదు. అమ్మ ఎప్పుడూ యింతే, నాన్న ఏంతో మంచివాడు అని వాడు అనుకోవటంతప్ప. వాడు అడిగినవన్నీ కొనిచ్చేసినంత మాత్రాన అది ప్రేమ అనిపించుకోదు. మీ అతి గారాబంతో వాడిని చెడగొడుతున్నారు. ఇదిగో యిప్పుడే చెబుతున్నాను, యిలాగే అయితే వాణ్ణి తీసుకొని నేను ఎక్కడికయినా దూరంగా పోయి అయినా పెంచుతాను, లేదా ఏదయినా హాస్టల్లో ఆయినా జాయిన్ చేసేద్దాము.

ఆవేశంలో ఏదేదో అనేస్తూ విసురుగా వంటిట్లోకి వెళ్లిపోయిన అనిత, తన ఆఖరి మాటలకు మనస్సు విలవిలలాడి, కళావిహీనంగా అయిన భర్త ముఖం గమనించలేదు. భోజనాల దగ్గఱ కూడా యిద్దరు మౌనంగానే వున్నారు. యిదేమీ పట్టించుకోని అభిజిత్ మాత్రం ఏవో ప్రశ్నలు వేస్తుంటే అన్యమనస్కంగానే జవాబులిస్తున్నాడు సుధీర్.

* * *

కిచెన్ సర్దుకుని వచ్చి బుక్ తీసుకుని కూర్చుంది మంచంమీద. పేజీలు తిప్పుతుంది కాని బుఱ్ఱకేమీ ఎక్కటంలేదు. సుధీర్‌మీద విపరీతమైన కోపంగా వుంది. అతని మనస్తత్వమేమిటోకానీ అభి ఏదడిగినా తను కాదనరు. లాస్ట్‌వీక్ కూడా అంతే వాడు ఎవరిదగ్గరో ఫ్లెక్సిబుల్ పెన్ చూసాడట అది అడిగాడని యిద్దరూ వెళ్లి కొనుక్కొచ్చారు. ఇలాగే కామిక్స్, స్టోరీ బుక్స్, విడియో గేమ్స్ అంటూ వాడు ఎక్కడో చూచి అడగటం. ఈయనగారు చిన్న చిన్నవేగా అంటూ కొనటం. ఏమయినా అంటే 'ఆఁ నాబుజ్జినాన్నకి ఆ మాత్రం కొనలేమా' అంటారు. కొనగలమా లేదా అని కాదు. అలా అడిగిన ప్రతీదీ కొనటం మంచి అలవాటు కాదు అంటుంది తను.

"అభి పడుకున్నట్లున్నాడు." నెమ్మదిగా వచ్చి మంచంమీద చేరాడు సుధీర్.

"ఊఁ" ముభావంగానే అంది.

"అనూ .... బాబుకి అడిగిన దల్లా కొనివ్వటం అనేది నా బలహీనత. వాడిని అతి గారాబం చేస్తున్నాను, నా యిన్‌ఫ్లుయెన్స్ అంత మంచిది కాదు అనుకుంటే, నువ్వన్నట్లే వేరే వూరు ఏదయినా తీసుకు వెళ్లి చదివించు. అంతే కాని మనిద్దరమూ లేకుండా హాస్టల్లో జాయిన్ చేస్తాను అని మాత్రం అనకు." గొంతుక్కేదో అడ్డపడ్డట్టు ఆగి ఆగి అన్నాడు.

ఆ మాటలకు ఎందుకో మనసు కదలినట్లయి "ఏం చిన్నప్పుడు మీరూ హాస్టల్లో వుండేగా చదువుకున్నారు." నెమ్మదిగానే అయినా పరుషంగా అంది.

"అందుకే వద్దంటున్నాను." ఆమె భుజాల చుట్టూ చెయ్యేసి దగ్గఱకు తీసుకుని తలను భుజంమీద ఆనించుకుంటూ చెప్పాడు సుధీర్. "అనూ నేను చిన్నప్పటినుడి హాస్టల్లో వున్నాననే కాని ఎందుకు నన్ను హాస్టలుకు పంపించారో ఎప్పుడూ చెప్పలేదు కదూ."

నిశ్శబ్దంగా వున్న ఆ గదిలో అతని గొంతు మంద్రంగా వినిపించసాగింది. "అన్నయ్య, అక్కలిద్దరి తర్వాత చాలా కాలానికి పుట్టిన నేనంటే అమ్మకు కొంచం గారం ఎక్కువ, ఎప్పుడూ అమ్మ దగ్గర పడుకుని కథలు చెప్పించుకోవటం, అమ్మ వెనుక తిరగటం చేసే వాడిని.

పెద్దవాళ్లు ముగ్గురూ పుట్టే టైముకి నాన్నగారు జాబ్ మాత్రమే చేసేవాళ్లు. వాళ్లను సాయంత్రాలు దగ్గఱ కూర్చోబెట్టుకుని చదువు చెప్పటం లాంటివి చేసేవాళ్లు. నా టైముకి వచ్చేసరికి, పిల్లలు పెద్దవాళ్లు అవుతున్నారు, బాధ్యతలు పెరుగుతున్నాయి ఏదో కొంచెం జాగ్రత్త చేసుకోవాలి అనే తాపత్రయంలో పద్దారనుకుంటా ఏవో చిన్న చిన్న సైడు బిజినెస్‌లు చేసేవారు. అందు వల్ల ఎప్పుడూ బిజీగా వుండేవారు.

నేను ఏదయినా అడిగితే అన్నయ్యతో చెప్పించుకో అనేవారు. పాపం వాడు మాత్రం ఏమంత పెద్దవాడని, తన హోమ్‌వర్క్ ముగించుకుని ఆటలకు పోయే తొందరలో వుండే వాణ్ణి - అన్నయ్యా చెప్పవా అంటే యిప్పుడు కాదులే అని పోయేవాడు. అక్కయ్యలు వాళ్ల ధ్యాసలో వాళ్లు వుండే వాళ్లు. ఇక నేను ఎప్పుడూ తప్పులు చేయటం, లేదా అసలు హోమ్‌వర్క్ చేయకుండా పక్కన పెట్టేయటం చేసేవాడిని. స్కూల్లో టీచర్లు నేను చదువు విషయంలో అశ్రద్ధగా వుంటున్నానని అన్నయ్యతో చెప్పేవాళ్లు. వాడు వచ్చి నాన్నగారికి కంప్లెయింట్ చేయటం నాన్నగారు నన్ను తిట్టటం చేసేవాళ్లు. బయట చికాకులతో అలిసిపోయి యింటికి వచ్చే నాన్నగారికి యింటికి వచ్చేసరికి ఓపిక, తీరిక వుండేవి కావు. ఇక యింటి దగ్గఱ మేము గొడవలు పడినా, కంప్లెయింట్స్ చేసినా చాలా చిరాకు పడిపోయేవాళ్లు. మంత్లి రిపోర్ట్ వచ్చినప్పుడు మార్కులు తక్కువ వస్తేమాత్రం చాలా కోపం వచ్చేది. అన్నయ్యను పిలిచి చెప్పేవాళ్లు వాడిని దగ్గఱ కూర్చోబెట్టుకుని చదివించు అని.

నేను చేసే పన్లకు స్కూల్లో టీచర్స్ తనను పిలిచి చెప్పటం, యింటి దగ్గఱ నాన్నగారూ తనకే చెప్పటం చూచి అన్నయ్య ఎప్పుడూ నామీద చిరాకు పడుతూండేవాడు. నా వల్లే తను ఆటలకు రాలేక పోతున్నానని, తన టైమంతా నాతోనే అయిపోయిందని వాడి ఫ్రెండ్స్‌కి చెప్పేవాడు. అందుకని వాళ్లకు కూడా నామీద కోపంగా వుండేది. ఆ కోపంతోనే నేనెప్పుడయినా వాళ్లతో ఆడటానికి వెళ్లబోతే నువ్వు చిన్నవాడివని, నన్ను చేరనిచ్చే వాళ్లు కాదు. అందుకు నాకు వుక్రోషంగా వుండేది.

స్వతహాగా తెలివయిన వాణ్ణి అంటుండే వాళ్లు మా టీచర్స్. అందులో పసపిట్టలా వాగే వాణ్ణి - "

మీరు వసపిట్టా అన్నట్లు ఆశ్చర్యంగా తలెత్తి చూసింది అనిత.

"అవును చిన్నపుడు అలాగే వుండేవాణ్ణి. నేను సిక్స్త్‌లో వుండగా మా ప్రక్కవూరిలో వున్న స్కూలుకి, మా స్కూలికి కాంపిటీషన్ వచ్చింది. మా క్లాసునుండి నన్ను, భార్గవ్‌ని సెలక్టు చేసారు. జనరల్ నాలెడ్జిలో క్వొశ్చన్స్ వుంటాయి, బాగా ప్రిపేరు కమ్మని చెప్పారు.

మరుసటి రోజు భార్గవ్ ఒక పుస్తకం తీసుకువచ్చి టీచరుకు చూపించాడు, వాళ్ల

నాన్నగారు అది కొన్నారని. మా టీచరు అది చూచి 'యిది చాలా మంచి పుస్తకం. సుధీర్ నువ్వుకూడా యిలాంటి బుక్కు కొనుక్కుని ప్రిపేర్ అవ్వు' అన్నారు.

ఆరోజు యింటికి వెళ్లి ఆ బుక్కు కొనమని అడిగాను. ఆ మాటకు ఆయన 'యిప్పుడు కొత్త పుస్తకాలు ఎందుకు? అన్నయ్య దగ్గఱ వున్నాయి కదా అవి చదువుకో'. ఏమయినా తెలియకపోతే వాడిని అడుగు చెబుతాడు' అన్నారు. అన్నయ్య దగ్గఱ వున్నవి ఎప్పటివో పాత పుస్తకాలు. అయినా టీచరు చెప్పిన పుస్తకం వాడి దగ్గఱ లేదు.

తరువాత ఒకసారి భార్గవ్‌ని అడిగాను ఆ బుక్ ఒకసారి యిమ్మని, రెండురోజులు నాదగ్గఱ వుంచుకొని చదువుకుని యిచ్చేస్తానని. వాడు యివ్వను పొమ్మన్నాడు. వాడు రోజా లంచవర్లో ఫ్రెండ్స్‌ని పోగేసుకుని అందులోని ప్రశ్నలు వాళ్లను అడగటం, తనను అడగమనటం చేసేవాడు. అది చూస్తున్న నాకు, నేను వెనుక పడి పోతున్నట్లు అనిపించేది.

ఆఖరుకు ఒక శుక్రవారం వుండ బట్టలేక వాడి దగ్గఱ నుండి ఆ బుక్ తీసేసాను. అవును అనూ దొంగతనం చేసాను. ఆ శని ఆదివారాల్లో ఆ బుక్ బాగా చదివేసి సోమవారం వుదయం వాడు చూడకుండా మళ్లా అది వాడి పుస్తకాల్లో పెట్టేద్దాం అని నా ఉద్దేశ్యం.

కానీ నా దురదృష్టం సోమవారం భార్గవ్ స్కూలుకి లేట్‌గా వచ్చాడు. అందువలన అది వాడికి తిరిగి ఇచ్చే అవకాశం నాకు రాలేదు. వాడు వస్తూనే టీచరు దగ్గఱకు వెళ్లి చెప్పాడు, బుక్కు కనిపించటం లేదని, నేను అంతకుముందు యిమ్మని అడిగానని కూడా చెప్పాడు.

టీచర్ నా బాగ్ తీసుకొని రమ్మని బుక్స్‌లో వెతికారు. ఆ బుక్ చూడగానే ఆయన నన్ను కొట్టడం, హెడ్‌మేష్టారు దగ్గఱకు పంపటం, ఆయన అన్నయ్యను పిలిచి చెప్పి, నాన్నగారికి లెటరు యివ్వటం అన్నీ జరిగిపోయాయి. ఆ లెటరు చూచి నాన్నగారికి చాలా కోపం వచ్చింది. ఆ రోజు నాకు బాగా దెబ్బలు పడ్డాయి.

ఇది జరిగిన మూడు నాలుగు నెలలకనుకుంటా క్లాసులో ఒకబ్బాయి పెన్ను పోయింది. లంచవర్ తరువాత వచ్చి చూచుకుంటే లేదుట. క్లాసులో అందరిని అడిగారు. ఎవరూ తీయలేదన్నారు. ఇక లాభంలేదని బేగ్‌లు క్లాసులో వదిలి మమ్మల్నందరిని హెడ్‌మేష్టారు దగ్గఱకు లైను కట్టించి తీసుకు వెళ్లారు. తరువాత అందరి బేగ్‌లు సోదా చేస్తుంటే నా దాంట్లో దొరికిందట ఆ పెన్ను. అది చూచి నేను ఆశ్చర్యపోయాను. ఆ పెన్ను అంతకుముందు బాత్‌రూమ్‌కి వెళ్లినపుడు నా బెంచ్‌మేట్ వేణు జేబులో నుండి క్రింద పడటం, వాడు తీసి మళ్లీ జేబులో పెట్టుకోవటం చూచాను. బహుశా మమ్మల్ని లైను కట్టించి తీసుకు వెళ్లేముందు వాడు భయపడి నాబేగ్‌లో పెట్టేసి వుంటాడు. నేను అదే చెప్పాను, ఆ పెన్ను అంతకముందే వేణుదగ్గఱ చూచానని. కానీ వాళ్లెవరూ నమ్మలేదు. వేణుని అడిగితే తనకసలేం తెలియదని ప్రామిస్ చేసాడు. నేనే తీసి అబద్ధాలు ఆడుతున్నాని అన్నారు.

యథావిధిగా నాన్నగారికి రిపోర్టు వెళ్లటం, ఆయనకు కోపం రావటం నన్ను బాగా కొట్టటం జరిగింది. ఆసారి మాత్రం యింటా'వంటా లేని ఈ బుద్ధులు వీడికెలా వచ్చాయని బాగా అప్‌సెట్ అయ్యారు.

''మరి మీరు మీ నాన్నగారికి చెప్పలేదా? జరిగింది యిదని', అతని చేతిని, చేతులోకి తీసుకుని నిమురుతూ అడిగింది.

''చెప్పటానికి ట్రై చేసాను. కానీ ఆయనకు నామాట వినిపించుకునే ఓపిక, సహనం ఎక్కడ? దొంగతనం చేసింది కాక పైగా బుకాయిస్తున్నావన్నారు.

అన్నిటికంటే ఎక్కువ బాధించినది అమ్మకూడా నామీద కోపం తెచ్చు కోవటం. అప్పటినుండి నా క్లాస్‌మేట్స్, అక్కయ్యలు, అన్నయ్య-ఫ్రెండ్స్ నన్ను అదోలా చూసేవారు. లేక నాకు అలా అనిపించేదో మరి.

నాకు పనిష్మెంట్‌గా యిక స్టోరీ బుక్స్, కలరింగ్ బుక్స్, విడియో గేమ్స్ లాంటివి ఏమీ కొనని చెప్పారు నాన్నగారు. అన్నయ్య, అక్కయ్యల దగ్గఱ వస్తువులు, పెన్స్, బుక్స్ చూచి నాకూ కావాలనిపించేది. కాని వాళ్లు యిచ్చేవాళ్లు కాదు. అందుకని వాళ్లను అడగకుండానే తీసుకునేవాడిని. దాంతో యిక వాళ్లు నేనూ గొడవపడటం కొట్టుకోవటం జరిగేది.

అన్నయ్య చెప్పే మాటల బట్టో ఏమో కాని వాడి ఫ్రెండ్స్ కూడా నన్ను చేరనిచ్చేవాళ్లు కాదు. నేను వస్తే ఏదో బందిపోటును చూసినట్లు వాళ్ల వస్తువులు భద్ర పరచుకునేవాళ్లు. నాలో ఒకలాంటి కసి, కక్ష లాంటిది బయలుదేరి అందరిని ఎదిరించటం మొదలుపెట్టాను. ఎవరైనా ఏదయినా అంటే మీదపడి కలబడేవాణ్ణి, అలా అయితే నన్నిక ఎవరూ ఏమీ అనరని.

ఆఖరకు నేను చెయ్యి దాటి పోయానని, నన్ను కంట్రోలు చెయ్యటం కష్టమని సైనిక్ స్కూల్లో జాయిన్ చేసేశారు. అక్కడనుండి సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే యింటికి పంపించేవాళ్లు. మాకు తెలియకుండానే అన్నయ్య, అక్కయ్యలకు – నాకు మధ్య ఒక రకమైన గేప్ ఏర్పడింది. మాయింట్లో నేను తప్పుబుట్టినట్లు అందరూ నాతో అంటి ముట్టనట్లు వుండేవాళ్లు. వేసవికి శలవలకు పెదనాన్నగారి పిల్లలు, చిన్నాన్నగారి పిల్లలుఎక్కువగా మాయింటికే వుండే వాళ్లు. వాళ్లు కూడా అన్నయ్య వాళ్లతోపాటు నాతో పెద్దగా కలిసేవాళ్లు కాదు. మొదట్లో పెద్దనోరు చేసుకొని ప్రతిదానికి కోపం తెచ్చుకునే నేను, కొంచెం పెద్దయినతరువాత నాకు నేనే అందరికి దూరం కావటం మొదలు పెట్టాను. యింటికి వచ్చినపుడు కూడా నామటుకు నేను పుస్తకాలు పట్టుకు కూర్చునే వాడిని. ఆ ఎడబాటు వల్లనే యిప్పటికీ నేను అన్నయ్య వాళ్లతో అంతగా కలవలేను.

ఒకందుకు మాత్రం నాకు బాధగా వుటుంది. అమ్మను అంతగా అంటిపెట్టుకుని వుండే నన్ను ఒక్కసారి అమ్మనుండి అలా విడదీసి హాస్టలుకి పంపేసరికి, అమ్మమీద చాలా బెంగగా వుండేది. నేను వెళ్లినపుడు ఎప్పుడూ అమ్మ బాధ పడేది. నన్ను మళ్లీ పంపించవద్దని నాన్నగారితో వాదించి తిట్లు తిని ఏడ్చుకునేది. నా కెందుకో అమ్మకి ఒక్కర్తికే నా మీద నమ్మకం, ప్రేమ అనిపించేది. కాని ఈ ఎడబాటు వల్ల అమ్మ ప్రేమను పూర్తిగా పొందనట్లే వుంటుంది నాకు. ఏదో పని చేస్తూ చేస్తూ సగంలో ఆపేసిన అనుభూతి.

మొదటినుండి హాస్టల్లోవున్నా, లేక బాగా అవగాహన వచ్చిన తరువాత ఏ పెద్దచదువులకు వెళ్లినా అంత బాధ వుండక పోవునేమొ. కాని పరిస్థితులవల్ల దూరం పంపించ బడ్డాను నేను. అందుకే అటువంటి పరిసితులు అభికి ఏర్పడకూడదని వాడు ఏదడిగినా సరే అంటాను, ఆ వయసులో దేనినైనా కావాలనుకుని, పొందక పోతే వ్యామోహం పెరుగుతుందే తప్ప పోనీలే అన్న వివక్షణ వుండదు. మనం మరీ అంతగా కాదంటే 'ఛ మా అమ్మా నాన్న నాకు ఏం కొనరు, నేనంటే యిష్టం లేదు అనైనా అనుకుంటారు' లేదా నాలా అది ఎలాగైనా పొందాలనైనా అనుకుంటారు.

నేనెపుడూ అనుకుంటాను, మొదటిసారి నేను ఆ బుక్ తీసివుండకపోతే నన్ను రెండవసారి ఆ దృష్టిలో చూచి వుండే వాళ్లు కాదు కదా అని. నిజంగా నేను తీసింది ఒక్కసారే. తరువాత సంఘటనలు నా మీద అపనమ్మకంతోను, అతి స్ట్రిక్ట్‌గా వుండి నాకు యిచ్చిన పనిష్మెంట్ల వల్ల ఏర్పడినవి. అందుకే అటువంటి వల్లకు వాడిని వురి కొల్పకూడదని, అటువంటి పరిస్థితులు అభికి ఏర్పడకూడదని వాడు అడిగిన వెంటనే సరే అంటాను. అంతే కాని వాడు చెడిపోవాలని నాకు మాత్రం ఎందుకు వుంటుంది?''

''ఛ,ఛ, నేను కోపంలో ఏదో అలా అన్నాను కాని నా వుద్దేశ్యం నిజంగా అది కాదు. అయినా మీరు హాస్టల్లో వుండటం వెనుక యింత కథ, వ్యథ వుందని నాకు ఎప్పుడూ ఎందుకు చెప్పలేదు మీరు?''

''నిజం చెప్పనా? నువ్వు ఏమయినా అనుకుంటావేమో, నామీద చులకన భావం ఏర్పడుతుందేమో అని సందేహించాను.''

''యిందులో చులకన చేయటానికి ఏముందండి? చిన్నతనంలో ఫ్రెండ్స్ దగ్గఱో, అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు, అమ్మా నాన్నల దగ్గఱో వద్దన్నవి కాదన్నవి చెయ్యటం, మనవి కానివి తీసుకోవటం అందరమూ చేస్తుంటాము. అలవాటుగా యితరుల వస్తువులు అవీ ఎత్తుకు రావటం తప్పుకానీ, ఏదో ఒకటి, అరా సంఘటనలు చాలామంది జీవితాల్లో జరిగి వుంటాయి. కాకపోతే మీ విషయంలో పరిస్థితులు విషమించాయి.

అదీకాక మామయ్యగారు మీకు తగినంత అటెన్షన్ పే చేయకపోవటం, అవసరానికి మించిన స్ట్రిక్ట్ కావటం కూడా మీ పరిస్థితులకు కొంచెం కారణం కావచ్చు. మనలో చాలా మంది చేసే పొరపాటు అదే. పిల్లల గురించే అంటూ రాత్రి పగలు శ్రమ పడిపోతారు. కాని అందులో కొంత టైమయినా వాళ్లగురించి స్పెండ్ చేయరు. సంపాదించిన దంతా ప్రోగు చేయాలని చూస్తారు. పిల్లలు ఏమయినా అడిగితే ప్రతిదీ వేస్ట్అనుకుంటారు – ''

''అలా అయితే మరి అభి విషయంలో నీకెందుకు అంత కోపం వస్తుంది నేనేదయినా కొంటే?''

''మీరు ఏదయినా కొంటున్నారా? వాడు అడిగిన ప్రతిదీ కొంటున్నారు,మూతి కాలిన పిల్లి మజ్జిగ వూది వూది తాగిందన్నట్లు, మీ అనుభవాలతో కాస్త హోవర్ రియాక్ట్ అవుతున్నారనుకుంటాను. అభి విషయంలో మీరు మరీ అంత లిబరల్‌గా వుండ నవసరం లేదు. వాడి చదువు విషయంలో మనం ఎప్పుడూ అశ్రద్ధ చేయటం లేదు. యిక మిగిలిన విషయాల్లో వాడిని కాస్త కంట్రోల్ లో వుంచటం తప్పు లేదు.

మిగతా 18 వ పేజీలో

## ఎందరో మహానుభావులు

సంగీత రసాన రాముని
కీర్తించిన రామదాసు
మా తెలుగుతల్లికి మల్లెపూదండతో
భారతిని సేవించిన శంకరంబాడి
కృష్ణనిధ్యానించి పాదాలు జతకల్పి
నర్తించిన సీతారామయతీంద్రులు
హాస్యరచనలు సల్పి, అవధానమొనర్పి
ఘనతనందిన విదుడు శ్రీ దూపాటి
ఎంకిపాటలు పాడి పల్లె సొబగులు చూపి
గిలిగింతలు పెట్టు కథలు చెప్పిన నండూరి
అడిగినంతన ఆశువు ధారతో పద్యాలు
చెప్పిన కవులు తిరుపతి, శేషాద్రి.
ప్రకృతి ముచ్చట్లతో, పడుచుల పరువాలతో
రమ్యగీతికలనాలపించిన దేవులపల్లి.
చిరునాటికల నల్లి, ప్రేక్షకుల స్పందించి
హాస్యనాటిక కర్త భమిడిపాటి.
ఎందరెందరో మహానుభావులను గన్న
ఆంధ్రమాతా నీకివే మా నివాళులు.

–దూపాటి శేషుకుమారాచార్యులు
**Sarapaka, AP**

## ఉనికి

చెట్టు ముందో, విత్తుముందో
చెప్పలేని సృష్టి జేసి,
చెట్టు విత్తుల చేరియుండూ
బ్రతుకునందూ ఉంటివా? నీవా
బ్రతుకునందూ ఉంటివా?

కర్త ముందో, కర్మ ముందో
చెప్పలేని సృష్టి జేసి,
కర్త యొక్క భాగ్య మైనా
ఫలితమందూ ఉంటివా? నీవా
ఫలితమందూ ఉంటివా?

ఊహ ముందో, మనసు ముందో
తెలియనట్టి సృష్టి జేసి,
ఊహ మనసుల విప్పి జెప్పూ
పలుకునందూ ఉంటివా? నీవా
పలుకునందూ ఉంటివా?

అస్తి ముందో, నాస్తి ముందో
తెలియనట్టి సృష్టి జేసి,
అస్తి నాస్తుల అసలు తెలిపే
కాలమందూ ఉంటివా? నీవా
కాలమందూ ఉంటివా?

విశ్వనాథ అచ్యుతదేవరాయలు
**Los Angeles, CA**

## Cyber space లో సినిమా పేర్లు

(ఇంటర్నెట్ నుంచి సేకరణ)

క్లయింట్ కి యముడు ఎంప్లాయర్కి మొగుడు
ఏమండీ పేజరొచ్చింది!
ప్రోగ్రామర్ దెబ్బ - ప్రోజెక్ట్ డిబ్బ
దాన వీర శూర DBA
ఒక కంప్యూటర్ - ఇద్దరు ప్రోగ్రామర్స్
నన్నే Fire చేస్తావా ?
డాటా క్లీన్ చేసుకుందాము రా
సియాటిల్ మొగుడు - వాషింగ్టన్ DC పెళ్ళాం
జనవరి 1st విడుదల (Y2K)
నేనే రా "కంస"ల్టెంట్ !
దేశీ గాడు
హల్లో క్లయింట్
Java వీరుడు - CGI సుందరి
కోబాల్ కాటేసింది
ASP యముడు
లోటస్ లో లొల్లి
వీసా విక్టరీ
ఆఫీస్ లో యాహూ- ఇంట్లో హూహూ
SAP సరిగమలు
క్లయింట్ దొరికాడా ?
Y2K రాత్రి
అనగా అనగా ఒక Web Site
డాలర్ దెబ్బ - రుపాయ్ అబ్బా
న్యూయార్క్ పాండవులు
మా ఎడిసన్ రాయుడు
ఇదీ ఓ జాబ్ అంటారా ?
వయ్యారి క్లయింట్-వగలమారి ఎంప్లాయర్
Date మార్చిన Fate
దిక్కు తెలియని DBA
చికాగో చిన్నోడు

సుప్రజ - మధు
Highland Park, NJ

ధార్మిక బలం తో 13 వ పేజీ తరువాయి

త్వరగా వ్యాపించి, అనేక జాతుల ప్రజలలో, వారి హృదయాలలో ప్రవేశించి, వారి అపార పూజ్యభావాన్ని అకుంఠిత విశ్వాసాన్ని సంపాదించుకున్నది. నేటికీ ఆసియా దేశాలన్నిటిలోను ఎన్ని ఇతర మతాల ప్రభావము ఉన్నా - నిర్మూలనం మాత్రం కాకుండా నిలిచిపోయింది, ఈ సనాతన ఆర్యమతపు మరొక శాఖయైన బౌద్ధమతము. ఒక మతం ఉత్కృష్టత నిరూపించాలంటే, అది ప్రజల జీవనాన్ని సాత్విక, రాజసిక, తామస గుణాలలో ఏ మార్గములో ప్రభావితం చేసింది? కరుణ, క్రూరత్వాల రెండిటిలో ఏ గుణాన్ని ప్రజలలో నిలిపింది? తద్వారా మానవజాతి శాంతికి ఏ విధంగా తోడ్పడింది అన్నది ప్రశ్న. అలా చూస్తే భారతం నుంచి బయటకు వెళ్ళిన ప్రాచీన హిందూ మతం, ఆ తరువాతి బౌద్ధమతం, లోకానికి మెచ్చులేని సేవ చేశాయి. ఇది భారతీయ సనాతన ధర్మం విశిష్టత.

★

మూతి కాలిన పిల్లి 17 వ పేజీ తరువాయి

సున్నితంగా తనను హెచ్చరిస్తూనే, మందలిస్తున్న భార్యను చూస్తూ``అవును అనూ, అతి వృష్టి అయినా అనావృష్టి అయినా మంచిది కాదు. నా స్వానుభవంతో వాడికి కొంచెం గారం ఎక్కువే చేస్తున్నట్లున్నాను. అయినా నువ్వుకూడా మరీ అంత స్ట్రిక్ట్ గా వుండకు. తిరిగి వాడికి మనమే కదా ఆదర్శమవుతాము.'' తేలిక పడిన మనస్సుతో వెనక్కి వాలుతూ అన్నాడు సుధీర్.

(హ్యూస్టన్ వంగూరి ఫౌండేషన్ వారి కథల పోటీలో బహుమతి పొందిన కథ – రచయిత్రి అనుమతితో పునఃప్రచురణ)





### Celebrate Millennium Year with a TOUR of

# EGYPT and TURKEY

Dr. K.V.Rao and Dr. Janani Krishna are planning a tour of Egypt and Turkey for two weeks departing from JFK on Friday, April 21st 2000 and arriving on Monday, May 8th 2000.



**Price $2400 per person - Double Occupancy**

This unbeatable ***special low price*** includes **Nile River Cruise for 4 days/4 nights.**

There will be many Telugus on board.

| The following are **Included** in the fare | The following are **Not Included** in the fare |
|---|---|
| **Round trip** airfare from NY to Turkey and Egypt. | Airport taxes $60 per person |
| All transfers and sight seeing in Deluxe Air Conditioned Coach | Visa fee $60 per person |
| English speaking **guide** throughout the trip | Tips to drivers/guides |
| First class overnight **train** to and from Nile river cruise | Alcohol Beverages |
| **Accommodations** in 4* and 5* hotels - All rooms with private baths | **CME Program fees** |
| **Three meals** daily - including **Indian Vegetarian** | Deluxe hotels and Single occupancy (available for additional cost) |
| **All taxes**, Service charges and Sight seeing admission charges included | |
| Use of **conference rooms** for CME courses . | |

For those who do not have much free time - the tour of Egypt and Turkey can be separated. You may visit only one country with our group using group prices.

**Egypt Tour**: April 21st to May 1st 2000. **Turkey Tour**: April 30th to May 8th 2000. Prior arrangements are required for Egypt only/Turkey only tours. The cost is $1750 per person.

**Deposit due before 31st December 1999 for guaranteed prices.**

Initial deposit $500 per person is due by December 31st 1999. Additional deposit $500 per person is due by January 15th 2000. Final payment is due by Feb 15th 2000.

**Non refundable deposit $200 per person. Deadline for cancellations is March 5th 2000.**

For Information please call Dr. K.V.Rao at (718) 886 4647, Sandy Frank 1-800-458-1772.

Children are welcome. Special prices may be negotiated for children.

**Excellent weather / Easter Holidays / Tax deductible for Physicians.**

Inform your friends nationwide. Join us for lots of fun.

# స్వప్నభంగం – 4 (పెద్ద కథ)

ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, **Hyderabad, AP**

తాయారు భయపడి పోయింది. అందంగా ఉంటుందని ఓ ఉదాహరణ చెపితే దానిలో ద్వైత విశిష్టాద్వైతాలు ప్రతిపాదించాడు భర్త. దీనికంటే నిశ్శబ్దంగా కోతులనూ, బటానీ బుట్టలనూ చూస్తూ గడపడమే ఆమె ప్రాణానికి హాయిగా కనిపించింది.

దూరంగా స్వామి వారి ప్రాంగణం ముందు ఓ కారు ఆగింది. అందులో నుండి వైదేహి, లక్ష్మణమూర్తిగారు దిగడం మంగతాయారు చూసింది.

క్యూలో ఉన్న వారినీ లక్ష్మణమూర్తి చూసినట్లే వున్నాడు ........ చూశాడని స్పష్టంగా చెప్పలేము.

కానీ చూడనట్టే ముందుకు సాగిపోయారు.

ఛాయలా వైదేహి ఆయన్ను అనుసరించింది.

‘ ఏమండీ ’

‘ ఆఁ ’

‘ అదిగో మా అక్కా బావగార్లు వెళ్తున్నారండీ ‘

‘ అవును. వారేదో కల్యాణం లాంటిది చేయిస్తున్నట్లున్నారు.’

‘ ఇంకేం మరి. పదండి వెళ్దాం మనం కూడా. కల్యాణానికి కుటుంబం మొత్తాన్ని రానిస్తారు కదా.’

‘ కావొచ్చు తాయారూ! కాని ప్రవృత్తి యోగంలో స్వామిని ఇలా నిరాడంబరంగా శ్రమతో శ్రద్ధతో చూడటంలోనే నాకెక్కువ ఆనందం లభిస్తుంది.‘

భర్త, తన అక్కా బావల ఐశ్వర్యానికి అసూయపడుతున్నాడేమోనని ఊహించింది తాయారు.

తెలికగానే ఆ భావాన్ని చదివాడా శ్రీనాథుడు అన్నట్టు ‘ స్వామి కల్యాణాలు, బ్రహ్మోత్సవాలు చేయించవలసిందే - అవన్నీ మంచివే. కాని తాయారూ! నేను అర్థార్థిని కాను జిజ్ఞాసువును - ఇక్కడ నా వైభవమూ ధన ప్రదర్శనా కావు లక్ష్యాలు - స్వామి వారి వైభవం కావాలి - దానినొక సామాన్యునిలా భక్తి భిక్షాన్ని కోరే యాచకునిలా నిలబడి అందుకోవాలి - అది నా తత్వం.‘

కొంతసేపైన తర్వాత కల్యాణాల వల్ల ధర్మదర్శనం నిలుపుచేయ బడిందని ప్రకటించారు.

తాయారు నిలువలేక పోయింది.

“ పోయి కాఫీ తాగిరా - నేనిలాగే క్యూలోనే నిలబడి వుంటాను.‘

మంగతాయారు కాఫీ తాగి వచ్చింది.

“ మానవులంతా ఒక్కటే - మనది భారతదేశం కాదు. అనంత విశ్వం ” అని ప్రపంచ పౌరసత్వాన్ని ప్రకటించుకునే రాజకీయ భక్తుడు, కుచేలుణ్ణీ, కురూపినీ మాత్రం మానవులుగా గుర్తించలేక పోతున్నాడు.

శ్రీనాథుని హృదయం భగ్గుమన్నది.

ఆ ఇంధనం నుంచి శబ్దాలు రవ్వల్లా రాలాయి.

“ నరసింహమూర్తి వైనాడు వీవో స్వామి

శత్రుముష్కరచమూ సైన్యధాటికి ప్రతిగ

భంభరమ్ముల పంపి పారద్రోలితివి కద!”

దర్శనం నిలుపుదలతో చాలా మంది క్యూ నుండి వెళ్ళిపోయారు. అందువల్ల శ్రీనాథుడు ఎంతో ముందుకు వచ్చాడు.

కుష్టురోగులూ, బిచ్చగాళ్ళూ పోతున్నారు గుంపుగా.

“ అయ్యా ఒక్క పైసా వెయ్యండి. బాబూ! ధరమం తండ్రీ! ఒక్కపైసా దానం చేయండి - ఏడుకొండలవాడా!”

ప్రజలు అసహ్యించుకొంటున్నారు.

మృత్యువును చూసినట్లు దూరంగా తొలిగిపోయారు.

సర్వాంతర్యామి అయిన ఈశ్వరుణ్ణి ముష్టి వాళ్ళలో చూడలేని భక్తులు స్థాణువు కోసం పరుగెత్తుతున్నారు.

భక్తులను రక్షించి ప్రతిన నిలిపితివి కద!

ఏమయ్యే ఆనాటి శక్తి?

నేడు

ఎటకేగెనయ్య నీ మహిమ?

రాక్షస హిరణ్యకశ్యపు చంపి అలనాడు

రక్షించి ప్రహ్లాదు నాహ్లాద పరచితివి.

కడుపులోనే కాదు గోడలో భూమిలో

కనకమ్ము గుప్త పరచిన హిరణ్యాసురుల

కాల్పరాదేల నీ అగ్ని ప్రభవించి

కూల్పరావేల స్తంభమున?”

తాళ్ళపాక వంశస్థుల రక్తం తనలో పారుతున్నదో ఏమో శ్రీనాథుడు స్వామికి అలా విన్నపాలు చేస్తున్నాడు.

ఎండతో బాటు అతని భావ తీవ్రత కూడా పెరిగింది.

“ఈ సమానత మిధ్య

ఇట దుష్టత - అపధ్య-??

రసశూన్యమైన మా

నవతయే సత్యమ్మ
కరిగి పార్లవదేం స్వామి ఆకాశ
గంగగా కరుణ(o) తరంగ!!"

కళ్యాణోత్సవాలు ముగిశాక లడ్డూలు, అప్పాలూ, నెయ్యి కాల్వగట్టి కారుతున్న పొంగలి బుట్టలూ, దధ్యోజనం, చక్కెర పొంగలి భక్తులకు అందించారు అర్చకులు - లడ్డూల బుట్టలు కారులో కెక్కించుకొని తలుపులేసుకున్నాడు లక్ష్మణమూర్తి.

వైదేహి ఇటు చూసింది -

క్యూలో శ్రీనాథుడు మంగతాయారూ -

'అరె - మీరు రాలేదేమిటి కాటేజికి'.

శ్రీనాథుడు నవ్వాడు.

'తెలిసిన వాళ్ళు గుడికి దగ్గరలో దిగారు. నడకతో, కాళ్ళు వాచి కటేజీ దాకా రాలేకపోయానక్కా'.

లక్ష్మణమూర్తి శ్రీనాథుని చూసి పలకరింపుగా తల ఊగించాడు.

వైదేహి కారులో నుంచి లడ్డూలు తెచ్చి ఇర్వురికి ఇచ్చింది.

ప్రసాదం తీసుకున్నారు.

'డబ్బులిస్తాము - అమ్మా ! ప్రసాదం అమ్ముతారా?' ఎవరో వైదేహిని అడుగుతున్నారు.

సాభిప్రాయంగా భర్త వైపు చూసింది వైదేహి.

లక్ష్మణమూర్తి వారితో బేరమాడుతున్నాడు.

'సాయంత్రమన్నా రండి కాటేజికి' వైదేహి మళ్ళీ అర్థించింది.

అలాగేనని తలఊపింది తాయారు.

వైదేహి కారెక్కింది.

కారు సాగిపోయింది.

ధర్మ దర్శనాలు మళ్ళీ ప్రారంభమైనాయి.

'ఏడు కొండలవాడా! వెంకట్రమణా ! గోవిందా! గోవిందా!'

శ్రీనివాస దివ్య అవతార గాథా వివరణాత్మక చిత్రాలతో స్థగితమైన కుడ్యాంతరం నుండి సుదీర్ఘమైన క్యూ ప్రవాహంలా సాగుతున్నది .

ఈశ్వరాభిముఖంగా పయనించే భక్తిరస ప్రవాహం మధ్య వికసించిన కమలాల్లాగా కొన్ని వందలమంది శ్రీనాథులు, తాయారులు - మల్లయ్యలు.

కొన్ని తెల్ల కమలాలు - కొన్ని ఎర్రని కలువలు - మరికొన్ని నల్ల కలువపూలు .

'ఆపద్బాంధవా - అనాథరక్షకా - గోవిందా, గోవిందా'.

శ్రీనాథుడు స్వామి వారి దివ్య మంగళ విగ్రహ సాన్నిధ్యానికి పత్నీ సమేతుడై చేరాడు.

తన అపాంగం ద్వారా విశ్వాన్ని శించితం చేస్తున్న సర్వశక్త సమన్వితుడైన దయామూర్తి.

కళ్యాణధాముడు -

శ్రీనివాస వరదుడు -

తాయారు భక్తి ప్రవాహంలో తలమునకలైంది - శ్రీనాథుని హృదయంలో స్వామి ప్రతిబింబిస్తున్నాడు - అద్దంలో జ్యోతిలా -

'స్వామీ! నాకు సమస్త ఐశ్వర్యారాలనూ ప్రసాదించు - సుపుత్రప్రాప్తిని కలిగించు - నాభర్తను అర్థార్థిగా మార్చు - అర్థమంటే శబ్దార్థం కాదు - ధనం స్వామీ ధనం -'

"నడవండి - నడవండి" అర్చకులు పంక్తిని తొందరలో ఎవరో చెయ్యి అడ్డం పెట్టినట్లనిపించింది. బయటకు నడిచాడు నిశ్శబ్దంగా.

మంగతాయారు తీర్థయాత్ర సఫలమైందన్నట్లు ఆమెకు నెల తప్పింది. శ్రీనాథుడు సంతోషించాడు.

'మన ఇంట్లో ఓ చిన్న శశి ఉదయించబోతున్నది' అన్నది తాయారు.

'శశి కాదు శశం - ఓ కుందేలు పిల్ల పుడుతుంది.' గునగున లాడుతూ అన్నాడు శ్రీనాథుడు.

'ఇలా రండి'

'ఏమిటి' దగ్గరగా వెళ్ళాడు.

'నాదో చిన్న కోరిక -'

'ఏమిటి?? '

'నాకు పుట్టే బిడ్డడిని జంతువుల పేర్లతో పక్షుల పేర్లతో పిలవడానికి వీలులేదు'-

'తాయారూ సృష్టిలో అవే చాలా అందమైనవి కదా!'

'అంటే మానవుడు కాదా! సింహమెన్నడన్నా' 'నరాధీరా!' అని పిలుచుకుంటున్నదా! ఆడసింహాన్ని 'నారీమధ్యా' అన్ని సంబోధిస్తున్నదా! క్రూరమైన అడవి జంతువులనూ నీచు తినే మృగాలనూ కోళ్ళనూ కొక్కిరాయిలనూ గొప్ప వాటిని చేసి వాటితో నదులనూ పోలుస్తూ ఇదేదో ఉత్తమజాతి కవిత్వమని భ్రమింపజేస్తారా? సిగ్గులేదండీ మీ కవులకు. మానవుడి నిలా కించపరచడానికి'.

'తాయారూ - చర్చవద్దు. కాని సృష్టిలో ఒక్కో జీవజంతువుకు ఒక్కొక్క అందం వుంది. రేఖా మాత్రమైన ఆ ఒక్కొక్క సౌందర్యాన్ని మానవుడి ఒక్కొక్క అంగానికి ఆపాదించడం మానవుడు సర్వోన్నతమైన వాడని నిరూపించడమే కవుల తాత్పర్యం.'

'ఈశాస్త్రాలూ, అలంకారాలూ నాకు తెలియవు - నాబిడ్డడిని అసలు కవిని చేయడానికే వీలులేదు. హాయిగా ఏ డాక్టరునో, ఇంజనీరునో చెయ్యాలి. వెర్రి మొర్రి కవిత్వాలతో చెట్లూ పుట్టలూ పట్టి తిరగకుండా బ్రతుకుతాడు. దోసెళ్ళతో సంపాదించుకుంటాడు'.

'తాయారూ! కవి ఘనతను గుర్తించేందుకు నీ జన్మ చాలదు. అర్థ జీవనం శబ్దాన్ని దిగమింగుతుందనే భయంతో పేదవాడుగా జీవిస్తాడు దారిద్ర్యాన్ని కోరి వరిస్తాడు. కుక్కిమంచంలో సాలెగూళ్ళ మధ్య పడివుండి భావసౌధాలు నిర్మించి మానవాళికి కానుకగా సమర్పిస్తాడు - నాకొడుకు కవి కాగలిగితే అది పూర్వ జన్మ పుణ్యఫలమనుకుంటాను'.

తాయారు కోపంగా వెళ్ళి పోయింది.

అంతటితో ఆ సంభాషణ ముగిసింది.

తమ ఇంట్లోకి మూడో జీవి ప్రవేశిస్తుందనగానే తాయారుకు ఆర్థికమైన భయం పట్టుకున్నది.

చాలీచాలని ఈ ఆదాయంతో సంసారం ఎలా చేయడం??

తెలుగుదేశంలో కవిత్వానికి విలువ తక్కువ.

మహాకవులకు గుర్తింపు శూన్యం -

బ్రతికిన వాళ్ళను చచ్చేవరకూ తిట్టి చచ్చిన తర్వాత సన్మానాలూ వర్ధంతులూ చేస్తారు-

ఇదేం ఇంగ్లీషు దేశం కాదు, పుస్తకాలమీద బ్రతకడానికీ కోట్లు సంపాదించడానికి.

అయినా తన భర్త కవి అని నమ్మకమేమిటి?

నీ ముఖం చంద్రునిలా వుంది - నీ గొంతు కోయిలలా వుంది అంటూ వేల సంవత్సరాల పాత చింతకాయ పచ్చడినే మళ్ళీ మళ్ళీ ప్రయోగిస్తూ మనుషుల ప్రాణాలు తీయడం కవిత్వమా? నన్నయ్యకు రాజరాజు గుర్తింపు వుంది.

శ్రీనాథుడికి రెడ్డిరాజులు శరణుజొచ్చారు.

పెద్దనకు రాయలవారు దాసోహమన్నారు.

వెంకన్నను రఘునాథుడు ఇందిరా మందిరానికి పట్టాభిషేకం చేశాడు. తన భర్త అలాంటి కవా? అయితే ఈ ముష్టి శాలువా లేమిటి?

ఒక్క రచనకూ బహుమతి ఎందుకు రాలేదు? ఒక్కచోటా వెయ్యి నూట పదహార్లిచ్చి ఎందుకు ఏనుగు ఎక్కించలేదు.??

తాయారు తన భర్త కవి కాడని కేవలం ఒక రకమైన చపల చిత్తుడని నిశ్చయించుకున్నది.

అందుకే బంధువుల్లో ఎవరైనా ' మీ ఆయన కవిట కదా '! అన్నా, ' మీవారి కవిత్వం నేను చదివాను చాలా బాగుంది' అన్నా సిగ్గుపడటం మొదలు పెట్టింది.

తాయారుకు ఏడవ నెల వచ్చింది. శ్రీనాథుని ప్రకృతి పూజలో కించిత్తయినా మార్పు రాలేదు.

పుట్టింటి వారు శ్రీమంతానికి తీసుకు వెళ్ళారు కూతురినీ, అల్లుడినీ. శ్రీనాథుడు భార్య ముచ్చట తీర్చడం కోసం బయలుదేరాడు. చిలకలూరి పేటకు బస్సు ప్రయాణం-

రామానుజస్వామి, పేరిందేవి, కూతురినీ, అల్లుడినీ ఆదరంగా చూశారు.

సంప్రదాయానుసారం వైష్ణవ పూజలు వగైరా జరిపించి శ్రీమంతానికి ఊళ్ళో అందరినీ పేరంటానికి పిలిచారు. రేపు శ్రీమంతమనగా అకస్మాత్తుగా హైదరాబాదు నుండి లక్ష్మణమూర్తి, వైదేహి వచ్చారు.

పేరిందేవి పరమానంద భరితురాలైంది. తిరుపతి వెళ్ళినప్పుడు కూడా పేట మీదుగా వెళ్తూ ఆగలేదు. లక్ష్మణమూర్తయితే అసలు రానేరాడు.

ఈసారి కూడా వచ్చేవాడు కాదని, గుంటూరులో వైన్ కాంట్రాక్టు ఒకటి వుండి బయలుదేరాడని చెల్లెలి శ్రీమంతం వార్త జాబు చేరి వుండటం వల్ల తను కూడా వస్తానని పట్టుబట్టిందనీ చెప్పింది వైదేహి.

' నీవు రావడంతో నిజంగా ఇది నాకో పండగయింది అక్కయ్యా' అన్నది మంగతాయారు.

రామానుజస్వామి శ్రీనాథుడితో ఆత్మీయునిలా వ్యవహరించాడు. కవిత్వాన్ని గూర్చి, వేదాంతాన్ని గూర్చి చర్చలు జరిపాడు. కాని లక్ష్మణమూర్తితో ఒక ఆఫీసరు పట్ల చూపినట్లు గౌరవం చూపాడు. ఒక అధికారికి జరిపిన లాంఛనాలు జరిపాడు.

ఆ భేదం గమనించింది మంగ తాయారు.

మంగతాయారు మనస్సును మాటల్లోకి అనువదించుకున్నాడు శ్రీనాథుడు. ' గౌరవింపబడటం కన్నా ప్రేమించబడటం గొప్పదన్న విషయం తాయారు కెలా తెలుస్తుంది?' అనుకున్నాడు.

లక్ష్మణమూర్తి పెద్ద చదువుకున్నవాడు కాదు - అలాంటప్పుడు ఆయనతో శ్రీ భాష్యం వగైరా తనతో ముచ్చటించినట్లు మామగారెలా ముచ్చటిస్తారు? పైగా లక్ష్మణమూర్తి ధనవంతుడు, డాబూ దర్పం కలవాడు, కొంచెం ముక్కోపి కూడాను.

కాబట్టే తదనుగుణంగా ప్రవర్తించ వలసిన బాధ్యత అత్తమామలపై ఉందని శ్రీనాథుడికి తెలుసు.

కాని మంగతాయారుకు తెలియదు. మర్నాడు గాజులు వేయించారు.

తొమ్మిది రంగుల గాజులూ నవరసాలను పలికించాయి - తొణికించాయి. శ్రీనాథుడికి ఎదలో,

' నా బిడ్డ రస స్వరూపుడు కావాలి. శబ్ద బ్రహ్మోపాసకుడు కావాలి' అని సంకల్పించాడు ఆ ముహుర్తాన.

ఆ రోజు సాయంత్రం ఉన్నట్టుండి సుడిగాలి వచ్చింది - పేటలోని పొగాకు కేంద్రాలలో పరదాలు, రేకులు కూడా కొట్టుకొని పోయాయి.

అందువల్ల పేరంటం అనుకున్నంత వైభవంగా జరగలేదు. ఎక్కువ మంది పేరంటాండ్రు రానేరాలేదు. - పైగా వైదేహికి చేసిన సీమంతంలా ఇది లేదని ఎందుకో అనిపించింది తాయారుకు.

అదే ఆత్మీయత, అదే అనురాగం.

కాని ఆ అంతస్థు వేరు. ఈ అంతస్థు వేరని తోచింది - ' అక్క పెద్దది - పైగా మొదటిసారి - అప్పుడు నాన్నకు సంపాదన ఇంకా బాగుండేది అని తృప్తి పడాలని ప్రయత్నించినా తాయారుకు మనస్సు కుదుటపడలేదు. సమాధాన పడలేదు - ' నా భర్త మా బావ కన్నా తక్కువ అంతస్థు కలవాడు. అందుకే ఈ తేడా ' అని ఆమె హృదయంలో ఏదో ఒక శక్తి ప్రతిధ్వనించడం మొదలు పెట్టింది. తమ ఆర్థికమైన న్యూనత వల్లనే సీమంతం వైభవోపేతంగ్గా జరగలేదనే ఒక భావం సుడిగాలిలా ఆమెలో చెలరేగింది.

(ఇంకా వుంది)

హైదరాబాదులో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అనుబంధసంస్థ ఇంటర్నేషనల్ తెలుగు సెంటర్ వారి ఏడవ తెలుగు మహాసభలు 2000 సంవత్సరంలో బెంగుళూరు నగరంలో నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. తేదీ, మిగతా వివరాలు మున్ముందు తెలియజేయగలము.

## *SEASON'S GREETINGS*

*This page is dedicated to*
*TFAS volunteers in*
*recognition of their services*
*and continuous support .*
*We Thank you very much for*
*all your efforts during the years,*
*whose contributions helped to*
*build a strong and successful*
*TFAS organisation.*

*As we step into the new Millineum*
*TFAS families wish you all*
*A Happy and Prosperous*
*NEW YEAR 2000*

VISIT OUR WEB SITE AT WWW. TFAS. NET.

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENT GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. KALPANA REDDY KONDA, DR. VAIDEHI JONNA & DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**

**(732) 752-8442**

**2 D Auer Court**
**Willamsburg Commons**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# TFAS Membership - 1999

### Life Members

Velagapudi,Anantha Chowdhary & Jayalakshmi
Andra,Bhaskararao
Gedala,Damodar & Nagamani
Malladi,Murthy & Syamala
Ananthabhotla,Bhaskar & Sujatha
Nidamarti,Santosh & Nagapadma
Tata,Venkata & Jayalakshmi
Prakasa Rao,M.S. & Sarojini
Vemuri,Sriram & Sarada
Vaddamani,Chandrasekhar
Yalamanchi,Babu Rao & Indira
Putta,Anji & Rajyalaxmi
Gollapudi,Devi Prasad & Geeta Prasad
Bhagavathula,Veerabhadra Rao & Subhadra
Angara,Jayakumar & Geetha
Krishna,T.V. & Leila
Reddi,Vasavi & Aditya
Kunapuli,Chalapati Sarma & Sarada
Obilichetti,Babu Rao & Naga Laksmi
Bandla,Hanumaiah & Swarnalatha
Chakrala,Sudhakar & Annapurna
Dantuluri,N. R. & Suseela
Tallavajhala,Siva & Madhavi
Darisipudi,Gopalakrishna & Nagamani
Yeragudipati,Ranga Sai & Sudha
Ravinootala,Ramanarao
Kasinadhuni,Rao & Radha
Golla,Venu Gopal & Rajasree
Dasika,Rao & Nagayasoda
Utukuri,Kumar & Jahnavi

### Family Members ( one Year)

Dr. Ramasahayam,Lokendra & Vijithamala (03/99)
Kandur,Sarvamangaladevi (03/99)
Kodukula,Krishna & Sarala (03/99)
Sarabu,Ramakanth & Usha (03/99)
Durbhakula,Seshaphani & Vyjayanti (03/99)
Velpuri,Rajakumar (06/99)
Nandiwada,Rajagopal & Vishali (09/99)
Nimmagadda,Prasad & Jayashree (09/99)
Kallakuri,Lakshmi Rao & Lakshmi (09/99)
Nalla,Venkatesham & Parameshwari (09/99)
Raj,Sudharsan & Yesoda (09/99)
Sreeram Dikshit,Indira & Venkatesh (09/99)
Vadaparty,Kumar & Dawn Cohen (09/99)
Yallapragada,Rammohan (10/99)
Bulusu,Lakshman & Anuradha (10/99)
Damaraju,C. V. & Rekha (10/99)
Kurmala,Visweswara Rao & Padma S. (10/99)
Pottabathni,Ranga & Anuradha (10/99)
Reddy,Lokendra & Vijithamala R. (10/99)
Patri,Raghav & Anuradha (11/99)
Kotamarti,Rama Rao & Usha (11/99)
Nunna,Nirmala
Maturi,Chakrapani & Uma (12/99)
Nalluri,Krishna Rao & Vasanthi
Chodavarapu,Prasad (10/99)
Allamraju,Surya (07/99)
Avula,Satyanarayana (10/99)

---

### అమెరికా ఆశతో మోసపోతున్న యువకులు

సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానం మానవ జీవితంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఎంతోమందికి ఉన్నతావకాశాలను కట్టబెడుతున్న ఈ రంగం, నయవంచకులకూ చక్కటి రాజమార్గంగా నిలుస్తోంది. కొత్త జీవితం... విదేశాల్లో ఉద్యోగం... భారీ సంపాదన...మంచి స్థాయి... ఇలా యువతకు ఎన్నో విధాల ఆశలు కల్పిస్తోంది. ఈరంగంలో యువత బలహీనతలను కొందరు మోసకారులు తమకు అనువుగా మలచుకుంటున్నారు. చివరకు మౌనంగా రోదిస్తున్నారు. కొందరిదైతే ఉన్నది కూడా ఊడ్చిపెట్టుకుబోయే దైన్యస్థితి. అరాకొరా పరిజ్ఞానంతో అత్యాశకుపోయే సగటు జీవులను నిలువునా దోచుకోవడమే వేదన కలిగించే విషయం. 'చిన్నా...చితకా కోర్సులు నేర్చుకున్న పర్వాలేదు....మీకు మేం ఉన్నాం....అమెరికాలో బ్రహ్మాండమైన ఉద్యోగాలు ఇప్పిస్తా'మంటూ పత్రికలో ప్రకటనలు గుప్పిస్తూ మోసపుచ్చేవారి సంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. ముంబాయిలో ప్లేస్‌మెంట్ ఏజెన్సీ బిజినెస్ ఎన్‌హేన్సర్స్‌కు చెందిన కాంకర్స్ అబ్బాస్ కాజీ మాట్లాడుతూ 'ఇదో పిచ్చి. ముఖ్యంగా యువతలో ఈ పాళ్ళెక్కువే. కంప్యూటర్ రంగమనేసరికి వేలంవెర్రిగా విరగబడుతున్నారు. దీన్ని కొందరు సావకాశంగా మలచుకొని తమ పబ్బం గడుపుకుంటున్నారు' అని వివరించారు. ప్రస్తుత ఇంటర్‌నెట్ యుగంలో కంప్యూటర్ ప్రొఫెషనల్స్‌కు జాబుల విషయంలో ఢోకాలేదని ఇండియన్ పర్సనల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ సుబోధ్ నావల్కర్ పేర్కొన్నారు. విండోస్ ఏవో చిన్న,చిన్న కోర్సులు చేసి అమెరికా ఉద్యోగాల కోసం ఎగబడే యువతే ఇందులో ఎక్కువ చిక్కుకుంటున్నారని ఆయన అన్నారు. మంచి అర్హతలున్న ప్రోగ్రామర్‌లు, ఇంజినీర్లు మంచి ఉద్యోగాలే పొందుతున్నారు. అయితే నాణ్యత లేని ఇనిస్టిట్యూట్‌లు, నాసిరకపు కోర్సులు అందించే కాలేజీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి అమాయకుల జీవితాలతో ఆటలాడుకుంటున్నాయి. కలల ప్రపంచంలో తేలియాడే యువతే దీనికి బలైపోతున్నారని నావల్కర్ అన్నారు. భారత్‌లో హెచ్1బి వీసాలు పొందిన యువకులు ఎలాగోలా తంటాలు పడి అమెరికా అయితే వెళ్ళగలుగుతున్నారు, అక్కడ ఉద్యోగాలు మాత్రం దొరకబుచ్చుకోలేక పోతున్నారు. నావల్కర్ మాట్లాడుతూ 'చాలా మంది విద్యావంతులు పెట్రోలు పంపుల్లోను, చిన్నా చితక ఉద్యోగాలు చేస్తూనో జీవితాన్ని నెట్టుకోస్తున్నారు. ఎవరో కొద్దిమంది మాత్రం తమ కలలను పండించుకుంటున్నారు.' అన్నారు. ఈ విషాద సంఘటనలకు ముగింపు పలకటానికి రిక్రూట్ చేసేవాళ్లందరికి ఖచ్చితమైన లైసెన్స్‌లు కలిగి ఉండటమే. అతి తెలివి ప్రదర్శిస్తూ నిరుద్యోగ యువతను ఆకట్టుకొనే విధంగా అందరూ యుక్తాయుక్తంగా వ్యవహరిస్తేనే మోసగాళ్ళ ఆటలకు కళ్లెం పడుతుందని అన్నారు. లేదంటే ఇలాంటి వాళ్లు పుట్టుకొస్తూనే ఉంటారు. వేల సంఖ్యలో యువత వీళ్ల బారిన పడి సర్వస్వాన్ని పోగొట్టుకున్న ఉదంతాలు వింటూనే ఉంటాం.

( వెలుగు ఇంటర్‌నెట్ తెలుగు వార్తాసంచిక నుంచి పునర్ముద్రితం. Internet URL www.velugu.com )

# Livingston Pediatrics

## R.V. Yerramilli, M.D., F.A.A.P.

**Limited to Infants, Children & Adolescents**

**Two convenient locations**

**345 Livingston Ave.,**
**New Brunswick, NJ 08901**
**(732) 246-7171**
**&**
**77 Brunswick Wood Dr.,**
**East Brunswick, NJ 08816**
**(732) 238-6644**

***By Appointment Only***

***Weekends & Evenings available***

# ఉత్తర కుమారుడు

– ఎన్.ఎస్.ఎన్. మూర్తి

అవి క్విట్ ఇండియా ఉద్యమం రోజులు. దేశమంతా అట్టుడికినట్లు ఉడికిపోతూంది. గాంధీ మహాత్ముడు దేశస్వాతంత్ర సముపార్జనకై వాడిన అస్త్రాలలోకల్లా పాశుపతాస్త్రం లాంటిది - బ్రిటిష్‌వాడిని మూటముల్లె సర్దుకొని ఇండియా వదలి పొమ్మని ఇచ్చిన పిలుపు. అది ఒక భీకరమైన రణభేరి. దేశాన్నంతని ఉత్తేజపరచింది. ఎక్కడ చూసినా తెల్లదొరల పరిపాలనను నిరసిస్తూ జరుగుతున్న ప్రదర్శనలు, సభలు. మహాత్ముడు నిర్ణయించిన ముహూర్తం దగ్గర పడుతూంది. ముక్త కంఠంతో ఇండియా అంతా "మా దేశం వదలిపో" అని బ్రిటిష్‌వాడికి చెప్పేరోజు - **9th August 1942.**

ఎనిమిదవ తేదీ సాయంత్రం జనం చాలామంది రాజమండ్రి గోదావరి ఒడ్డున జరగబోయే బహిరంగ సభకు చేరుకొంటున్నారు. నేను ఎనిమిదవ తరగతి చదువుతున్న రోజులు. రాజకీయాలంటే పూర్తిగా అవగాహన లేదు. కాని, గాంధీగారంటే దైవ సమానుడన్న పూజ్యభావం మా కుర్రకారులో నిండుగా ఉండేది. మా తమ్ముడు నాకన్నా మూడేళ్ళ చిన్నవాడు. మేమిద్దరం కలిసి గోదావరి ఒడ్డున ఏమిటి జరుగుతున్నది చూద్దామని వెళ్ళాం, సాయంత్రం స్కూలు వదలిపెట్టగానే. అక్కడ ఒక పెద్ద సభ జరుగుతూంది. ఒకాయన ఆవేశంతో అక్కడ జనాన్ని ఉద్దేశించి అనర్గళంగా మాట్లాడుతున్నాడు. పక్కవాళ్లు చెప్పుకొంటుంటే విన్నాం. ఆయన పేరు సూరంపూడి శ్రీహరిరావుగారని. ఆయన నిష్కళంక దేశభక్తుడు. మంచి వక్త. తన వాగ్ధాటితో అక్కడ చేరిన జనసమూహాన్ని ఉర్రూతలూగిస్తున్నాడు. అంతా నిశ్శబ్దంగా వుండి వింటున్నారు.

రేపటి రోజు మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో అతి ముఖ్యమైన దినం. దేశ ప్రజలంతా ముక్తకంఠంతో తెల్లవాడిని మన మాతృభూమిని వదలిపొమ్మని పెద్దపెట్టున అరచే దినము. కాని బ్రిటిష్‌వాడు చాలా తెలివైనవాడు. ముందు జాగ్రత్త పడతాడు. దేశ ప్రజలకు ఈ గడ్డు సమయంలో నాయకత్వం లేకుండా చేయడానికి పూనుకొంటాడు. మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ, పటేల్, అజాద్, ప్రకాశం,, పట్టాభి మొదలగు జాతీయ నాయకులను ఈ రాత్రికే అరెస్టు చేస్తారని వినికిడి ఉంది. అదే విధంగా ప్రతి రాష్ట్రంలోను, ప్రతి పట్టణంలోను ఉన్న కాంగ్రెసు నాయకులను అదుపులోకి తీసికోవడం జరుగుతుంది.

రేపు ఉదయం ఏడుగంటలకు మ్యాజియంనుండి ఊరేగింపు బయలుదేరుతుంది. మీరంతా అక్కడకు ఏడుగంటలకు ముందే చేరుకోవాలి. అంతా సబ్ కలెక్టరు ఆఫీసుకు వెళ్లి, అక్కడ తెల్లదొరలను మనదేశంనుండి పొమ్మని ఆజ్ఞాపిస్తూ అరుద్దాం. పోలీసులు మనలను అడ్డగించవచ్చును. ధైర్యంతో మనమంతా మహాత్ముడు చెప్పినట్లుగా శాంతియుతంగా పోరాటం సాగించాలి. పోలీసులు లాఠీలు ఝుళిపించినా, మనం హింసకు దిగరాదు. పోలీసులు కాల్పులు చేసినా చెల్లాచెదురు కాకుండా మనమంతా గుండె నిబ్బరంతో వారి తూటాలను ఎదుర్కోవాలి. భారతమాతను దాస్య శృంఖలాలనుండి విముక్తి చెయ్యడానికి మనం ప్రాణం త్యాగం చెయ్యడానికైనా సిద్ధంగా వుండాలి. స్వాతంత్ర్య సముపార్జనే మన ధ్యేయం. గాంధీమహాత్ముని అడుగు జాడల్లో మనమంతా నడిస్తే స్వరాజ్యం మనకు త్వరలో లభిస్తుంది. మనమంతా స్వేఛ్ఛావాయువును పీల్చుకోవచ్చు!!" పెద్దఎత్తున వినబడుతున్న కరతాళధ్వనులమధ్య శ్రీహరిరావుగారు తమ ఉపన్యాసాన్ని ఒక క్షణం ఆపుచేసి మళ్లీ ప్రారంభించారు. "రేపటి ఉదయం నేను మీ ముందుండి ఊరేగింపు నడిపిస్తాను. మీరంతా క్రమశిక్షణతో నడచుకోవాలి. నేను మీ అందరికి ముందు వుంటాను కాబట్టి పోలీసులు లాఠీ చార్జి చేస్తే నన్ను కొట్టిన తర్వాతే వాళ్లు మీ మీదకు రాగలరు. నేను పడిపోతే మరొకరు ముందుకు వచ్చి పోలీసు లాఠీలకు గురికావాలి . అలా వెనుతిరగకుండా, జనం అంతా మనోధైర్యంతో పోలీసులను అహింసా మార్గంలో ఎదుర్కొంటే బ్రిటిష్ వాడి దమన నీతిని మనం ఓడించినట్లే" ఉద్రేక పూరితమైన శ్రీహరి రావుగారి మాటలు విన్న అశేష జనవాహిని "భారతమాతకు జై" అని పెద్ద పెట్టున అరిచారు.

అప్పుడు శ్రీహరిరావుగారు తన మనసులో దొర్లాడుతున్న అనుమానాన్ని బహిర్గతం చేశారు.

"నన్ను కూడా ప్రభుత్వం రేపు ఉదయంలోపల అరెస్టు చేసి జైల్లో పెట్టవచ్చును. అలా జరిగితే రేపు ఉదయం ఊరేగింపుకు నాయకత్వం వహించే ధీరుడొక్కడు కావాలి. అతడు ఎట్టి పరిస్థితులలోను ధైర్యం వీడకూడదు. వెన్నుచూపించరాదు. తెల్ల దొరల తుపాకీ గుండ్లకు గురై ప్రాణత్యాగం చెయ్యడానికైనా సిద్ధంగా వుండాలి. అటువంటి నాయకుడు మీలో ఎవరైనా వుంటే చెయ్యి ఎత్తమని కోరుతున్నాను.".

అంతా ఒక్క నిమిషం నిశ్శబ్దం. చెయ్యి ఎత్తినవారు అక్కడ గుమికూడిన వారిలో ఎవ్వరూ లేరు.

శ్రీహరిరావుగారు కొంత నిరుత్సాహపడ్డారు.

"ఏమిటి? నాకు బదులు రేపు ఊరేగింపుకు నాయకత్వం వహించడానికి సిద్ధపడేవారు ఇంతమందిలో ఒక్కరూలేరా?" అని ఆయన ప్రశ్నించారుగట్టిగా, ఆశ్చర్యంమిళితమైన గొంతుకతో. అంతట్లో గుంపులోంచి దాదాపు ముప్ఫై సంవత్సరాల వయసున్న ఒక వ్యక్తి "నేనున్నాను శ్రీహరి రావుగారూ!" అని అంటూ ఆయన మాట్లాడుతున్న వేదిక దగ్గరకు పరుగెట్టుకొని వచ్చాడు. తన చొక్కా గుండీలు విప్పి ఛాతీని చూపిస్తూ " బ్రిటిష్ వాడి తుపాకీలను ధైర్యంతో

ఎదుర్కొంటాను" అని అంటూ శ్రోతల వైపు తిరిగి నుంచున్నాడు. మద్రాసులో సైమన్ కమీషనును తిరిగి పొమ్మని తన చాతీని పోలీసుల తుపాకీలకు చూపించిన నిష్కళంక దేశభక్తుడు, ప్రాణాలు త్యాగం చెయ్యటానికి వెనుతీయని ధైర్యశాలి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారిని అనుసరించాడు ఆ యువకుడు ఆరోజు. అతని సాహసోపేతమైన ఆ చర్యతో శ్రోతలలో ఒక చైతన్యం పుట్టుకొచ్చింది. అంతా ఉద్రేకులై భారతమాతకు జై, మహాత్మాగాంధీకి జై" అని నినాదాలు చేశారు. ఈ పరిణామంతో శ్రీహరిరావుగారికి చాలా ఆనందం కల్గింది. తను లేకపోయినా, మరునాడు రాజమండ్రిలో ఊరేగింపు, ఉద్యమం సక్రమంగా కొనసాగుతాయని ఆయనకు గట్టి నమ్మకం కలిగింది. వెంటనే ఆయువకుడిని దగ్గరకు పిలిచి అతన్ని అభినందించారు. భుజంమీద చెయ్యివేసి,

"ప్రాణాలు సైతం లెక్కచెయ్యని నీలాంటి ధైర్యవంతులైన యువకుల అవసరం స్వాతంత్ర సముపార్జనకై జరిగే ఈ సమరానికి ఎంతైనా వుంది. కాని, ఒక్క విషయం. ఈ సాహసం, ఈ ధైర్యం ఆఖరు వరకు నిలబడాలి. మరొక్క మాట. గాంధీ మహాత్ముని ఆదేశానుసారం ఈ ఉద్యమకారులు ఎట్టి పరిస్థితులలోను హింసాకాండకు దిగజారకూడదు". అని అన్నారు.

ఆ మాటలకు చలించిన ఆ యువకుడు -

"స్వాతంత్ర పోరాటంలో నా అసువులు త్యాగం చెయ్యడానికి నేను సిద్ధంగా వున్నాను. పోలీసులపై ఎదురు తిరగకుండా అహింసా మార్గాన్నే అనుసరిస్తాను. ఎట్టి పరిస్థితులలోను సమరం నుండి పారిపోను. ఇవి నా తల్లి మీద ప్రమాణం చేసి చెప్తున్న మాటలు" అని వాగ్దానం చేశాడు.

ఆ మాటలతో సంతోషపడిన శ్రీహరిరావుగారు ఆ యువకుని పేరు అడిగి తెలుసుకొని "నా ప్రియమైన ప్రజలారా! సాహసవంతుడైన ఈ యువకుని పేరు ప్రసాద్. ఈ క్షణం నుంచి మీకు నా తర్వాత ఇతడు రెండవ నాయకుడు. నన్ను పోలీసులు బంధిస్తే రేపు ఉదయం జరగబోయే ఊరేగింపుకు ఈ ప్రసాద్ నాయకత్వం వహించి మిమ్ములను ముందుండి నడిపిస్తాడు. ఇతని ఆజ్ఞలను మీరు శిరసాపాటించాలి. రేపు ఉదయం జరగబోయే ఉద్యమం మన రాజమండ్రి పట్టణానికి భవిష్యత్తులో రాయబోయే స్వాతంత్ర సమర చరిత్రలో స్థిరమైన చోటు కలుగచేయాలి. మీ అందరికి నా ఆశీస్సులు. భారతమాతకు జై" అని అంటూ తన సందేశాన్ని ముగించారు శ్రీహరిరావుగారు.

"భారతమాతకు జై, మహాత్మాగాంధీకి జై, శ్రీహరిరావుగారికి జై, ప్రసాద్‌గార్కి జై" అని అక్కడచేరిన జనవాహిని చేసిన జైజై ధ్వనులతో గోదావరిగట్టు అంతా దద్దరిల్లింది. అంతటితో ఆనాటి సమావేశం ముగిసింది.

మరునాడు ఉదయం నేను, మా తమ్ముడు పెందలాడే లేచి కాలకృత్యాలు తీర్చుకొన్న తర్వాత తరవాణి అన్నంతిని ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా మ్యూజియం దగ్గరకు దారి తీశాము. అక్కడ ఏమి జరగబోతుందో చూద్దామనే జిజ్ఞాసతప్ప ఆ ఉద్యమం ఏమిటో, దాంట్లో పాల్గొంటే ఎటువంటి పరిణామాలు ఎదుర్కోవాలో అన్న జ్ఞానం మాలో అప్పుడు చాలా తక్కువే అని చెప్పాలి.

మేము మ్యూజియం దగ్గర చేరేటప్పటికి అక్కడ చాలా జనం పోగయ్యారు. శ్రీహరిరావుగారు ఎక్కడా కనపడలేదు. అక్కడవాళ్లు చెప్పుకొంటుంటే విన్నా శ్రీహరిరావు గారిని క్రితం రాత్రే పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టారని. అంతట్లో జనం గుంపు ముందునిల్చుని ఉపన్యాసం ఇస్తున్న ప్రసాద్ కనిపించాడు. అతడు పేరు కెక్కిన కాంగ్రెస్ నాయకునిలా పోజుపెట్టి ఉపన్యసిస్తున్నాడు. అతని వేషంలో నిన్నటి మీద కొంత మార్పు కనబడింది. ఖాదీ బట్టలు వేసుకొన్నాడు. తలమీద కాంగ్రెస్ టోపీ కూడా ఉంది. జనమంతా అతడు చెప్పే మాటలను శ్రద్ధగా వింటున్నారు.

ఇంతట్లో ఉన్నట్లుండి టక్, టక్‌మని పోలీసుల బూట్ల చప్పుడు వినబడింది. ఒక్క నిమిషంలో తుపాకీలు పట్టుకొన్న ఇరవైమంది పోలీసులు, మరో ముప్పై మంది లాఠీలు పట్టుకొన్న పోలీసులు బారులుగా వచ్చి మా జనం గుంపుకు ఎదురుగా నిలబడ్డారు. ఇద్దరు పోలీసులు రెండు వెదురు కర్రలకు కట్టిన ఒక జెండాను(బ్యానర్) పట్టుకొన్నారు. జెండా మడచివుంది. పోలీసులతో కూడ గూడకట్టుకట్టుకొని, నుదుటను విభూతి పెట్టుకొన్న అయ్యరు బ్రాహ్మణుడు ఉన్నాడు. అతడే సబ్‌కలెక్టరు అని తరవాత తెలిసింది.

పోలీసులను చూసిన మరుక్షణం మానాయకుడు ప్రసాద్ తన ఉపన్యాసాన్ని ఆపుచేశాడు. మాగుంపులో ఒక్కసారి నిశ్శబ్దం ఆవరించింది. పోలీసుల గుంపులో కూడా ఏమాత్రం సందడిగాని, చలనంగాని లేదు. ఆ విధంగా రెండు గుంపులు ఒకళ్ళనొకళ్ళు చూస్తూ ఒక క్షణకాలం నిలబడ్డారు. అంతలో సబ్‌కలెక్టరు జెండా పట్టుకొన్న పోలీసులకు ఇంగ్లీషులో ఏదో ఆజ్ఞ జారి చేశాడు. వెంటనే వాళ్ళిద్దరూ జెండాను విప్పి చెరో వైపు వెదురు కర్రలను పట్టుకొన్నారు. జెండా మీద తెలుగులో పెద్దపెద్ద అక్షరాలతో "ఈ జన సమూహము వెంటనే చెల్లా చెదరవకపోతే పోలీసులు కాల్పులు జరిపెదరు" అని వ్రాసి వుంది. అది చదవడంతోనే మా గుంపులో అంతా గందరగోళం. వెంటనే మా నాయకుడు ప్రసాద్ కాళ్లకు పనిచెప్పాడు. పెద్ద పెద్ద అంగలు వేసుకొంటూ రోడ్డువైపుకు పరుగెత్తాడు. ఆ మరుక్షణం అక్కడ గుమికూడిన జనమంతా అతన్ని అనుసరిస్తూ తమ పిక్కల బలం చూపిస్తూ పోలీసుల వైపు తప్ప తక్కిన మూడు దిశలకు దౌడు తీశారు. వెంటనే లాఠీలు పట్టుకొన్న పోలీసులు రంగంలోకి దిగి దొరికిన వాడినల్లా లాఠీలతో చావబాదారు. ఈ గందరగోళంలో మా ఊరేగింపుతో

ఏ విధమైన సంబంధం లేని, వాళ్ళ వాళ్ల పనుల మీద రోడ్డుమీద నడుచుకొంటూ పోతున్న అమాయక ప్రజలుకూడా కొంత మంది పోలీసు లాఠీలకు బలిఅయ్యారు. ఏమిజరుగుతున్నదీ తెలిసే లోపల ఒక లాఠీ దెబ్బనాకుడి భుజం మీద పడింది. దెబ్బ గట్టిగా తగలడం వలన భరించరాని నొప్పితో బాధపడుతున్న నేను, నన్ను అనుసరిస్తూ మా తమ్ముడు వాయువేగంతో హనుమాన్ టాకీసు వైపు పరుగెత్తాము. అక్కడకు చేరిన తరవాత కాని మళ్లా వెనుకకు తిరిగి చూడలేదు.

మేము అక్కడ ఆగి, గట్టిగా ఊపిరి పీల్చుకొన్నామో లేదో మా ఎదుట మా నాయకుడు ప్రసాద్ ప్రత్యక్షమయ్యాడు. అతని వైపు ఆశ్చర్యంతోను, జగుప్సతో మిళితమైన భయంతోను నేను మా తమ్ముడు చూడ్డం మొదలు పెట్టాము. అవేమీ లెక్కచెయ్యకుండా క్రితంరోజు ప్రగల్భాలు పలికిన ఆ ఉత్తర కుమారుడు నాదెబ్బతగిలిన భుజం మీద చెయ్యివేస్తూ "బాబూ నొకొక సహాయం చెయ్యండి మీరిద్దరు. హడావుడిగా పరుగెత్తడం వలన నాకాలి చెప్పు ఒకటి మ్యూజియం దగ్గర పడిపోయింది. మీరిద్దరూ వెళ్లి దాన్ని వెదకి పట్టుకొని రండి" అని అర్థించాడు.

నేను నొప్పితో బాధపడుతూ అతని చేతిని ప్రక్కకు తోసి "దాన్ని మీరే వెళ్లి తెచ్చుకోవచ్చుగా" అని అన్నాను.

"అమ్మ బాబోయ్! మళ్లా అక్కడకు నేను వెళ్లితే పోలీసులు నన్ను ప్రాణాలతో వదలుతారా" అంటూ వాపోయాడు.

"మరి నిన్న సాయంత్రం ప్రాణాలను సైతం త్యాగం చేస్తానన్నావుగా"? అని నేను నిలదీశాను.

"నువ్వు కుర్రాడివి బాబూ! అవి అన్ని నీకు అర్థం కావు. చెప్పడం ఒక ఎత్తైతే చెయ్యడం మరొక ఎత్తు. చెప్పినవన్నీ చెయ్యలేము. అందుకని వాగ్దానాలు చెయ్యకుండా ఉండలేం".

మా తమ్ముడు "పోనీలే అన్నయ్యా! జోడు వెదికి పట్టుకొద్దాం పద" అన్నాడు.

మేము బయలుదేరుతూంటే దూరంగా ఒక ఎర్రటోపీ మావైపుకు రావడం చూసిన ఉత్తర కుమారుడు చెప్పు సంగతి వదలేసి, వేటకాడు తరుముతున్న మృగంలా భయభ్రాంతుడై వంటి చెప్పుతో పరుగెడుతూ త్రుటిలో అక్కడి నుంచి మాయమయ్యాడు.

అతని మాటలు ఈనాడు జ్ఞాపకం తెచ్చుకొంటే నాకు అనిపిస్తుంది, ఆ ఉత్తర కుమారుడు తరువాత రాజకీయ నాయకుడు అయి ఉంటాడని, ఎందుకంటే వాగ్దానాలు చెయ్యకుండా ఉండలేక పోవడం, చేసి వాటిని తీర్చలేకపోవడం ఒక్క రాజకీయ నాయకుడికే చెల్లుతుంది.

**1942**, ఆగస్టు 9న జరిగిన ఆ సంఘటన జ్ఞాపకం వచ్చినప్పుడు నాకనిపిస్తుంది ఒక మంచి కార్యం సాధించడానికి తన ప్రాణాన్ని తృణప్రాయంగా భావించి త్యాగం చెయ్యడాని సిద్ధమవడం, నిజంగా ఆ పరీక్షా సమయం వచ్చినపుడు స్థిరంగా నిలబడగలగడం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులువంటి కారణజన్ములైన స్వచ్ఛంద స్వాతంత్ర్య సమర యోధులకే తగును. అది సామాన్యులకు సాధ్యం కాదు.

నేను ఆమధ్య ఈ సంఘటనను నా స్నేహితుడికొకడికి విపులంగా చెప్పాను. అంతా విన్న తర్వాత అతడు

"అయితే నువ్వు స్వాతంత్ర సమరయోధులలో ఒకడివి అన్న మాట. ఈ వీరులకు ప్రభుత్వంవారు ఇస్తున్న సౌకర్యాలకు నువ్వు కూడా అర్హుడివి. గవర్నమెంటుకు ఒక దరఖాస్తుపెట్టు" అని సలహా ఇచ్చాడు.

"నువ్వు పెద్దపెద్ద బిరుదులు నాకు అంటకట్టకు. ఏదో చిన్న తనంతో, తెలిసీతెలియని జ్ఞానంతో అనుకోకుండా క్విట్ ఇండియా ఉద్యమంలో ఒక మీటింగ్‌లో పాల్గొన్నంత మాత్రాన స్వాతంత్ర సమర యోధుడన్న బిరుదుకు నేనర్హుడను కాను". అని అతని మాటలు కొట్టిపారేశాను.

" చూడు మూర్తీ! నీదంతా చాదస్తం. **1942** నాటికి బొడ్డూడని వాళ్లు, క్విట్ ఇండియా అంటే అర్థం తెలియని వాళ్లు కూడా తరువాత ఖద్దరు బట్టలు ధరించి, గాంధీటోపి పెట్టుకొని తిరిగిన కారణాన స్వాతంత్ర్య సమరయోధులుగా చలామణి అవుతూ, దొంగ సర్టిఫికెట్లతో ప్రభుత్వంవారు ఇచ్చే సదుపాయాలు పొందుతున్నపుడు నువ్వు ఎందులోనూ వారికి తీసిపోవు. పైగా పోలీసుల లాఠీ దెబ్బవల్ల నీ భుజం మీద ఏర్పడిన మచ్చ నీకు ప్రత్యక్ష సాక్ష్యంగా ఉండనే ఉంది." అంటూ తన వాదానికి ప్రాణం పోయడానికి ప్రయత్నించాడు, నా స్నేహితుడు.

"ఆ మచ్చ చూసుకొన్నపుడు నాకు కలిగే ఆనందం అనిర్వచనీయమైనది. స్వరాజ్య సముపార్జనకై మనం దేశం సాగించిన పవిత్ర సమరంలో చంద్రుడికోనూలుపోగన్నట్లు, ఉడతా భక్తిగా నేనుకూడా పాల్గొన్నానని నాకు జ్ఞాపకం వస్తుంది. అదే నాకు పదివేలు. ప్రభుత్వం ఇచ్చే ఏ కానుకలు, సదుపాయాలు నాకు వద్దు. ఎప్పుడో చిన్నతనంలో అనుకోకుండా జరిగిన సంఘటనను ఆసరాగా తీసికొని గవర్నమెంటు నుండి లాభం పొందే నీచానికి నేను దిగజారలేను. భగవంతుడు ఇచ్చింది నాకు చాలు". అని కచ్చితంగా చెప్పేశాను.

నాతో ఇంక ఈ విషయంలో మాట్లాడటం శుష్కవాదం అవుతుందని అనుకొన్నాడో ఏమో నా స్నేహితుడు నాజోలికి నన్ను వదలి నెమ్మదిగా సెలవు తీసుకొన్నాడు.

★★★

# రాజా-లక్ష్మి పురస్కార ప్రదానోత్సవం - 1999

- నివేదిక: దూసి ధర్మారావు, విశాఖపట్టణం.

"కర్త అంటూ ఎవరూలేని భారతీయ సంస్కృతి చాలా సనాతనమైనది. ఈ సంస్కృతిలోనే పుట్టి పెరిగిన శ్రీ రాముడు, శ్రీ కృష్ణుడు వంటి యుగ పురుషులు ఈ జాతి సంస్కృతిని ఉద్దీప్తం చేశారు. వైరుధ్యంలేని దృష్టి అలవడాలంటే మానవుడు సరియైన సమాజంలో పెరగాలి. యజ్ఞయాగాదులు, సంగీత సాహిత్యాల వంటి సంస్కృతీ ప్రభావాలు మానవులను మంచిదారిలో నడిపిస్తాయి. ఈ సంస్కృతిని పెంచి పోషించవలసిన వారు ప్రభువులు. ఈనాడు ప్రజలే ప్రభువులు. పదిమందిలో ఒకరుగా సనాతన సంస్కృతిని నిలబెట్టే పవిత్ర కర్తవ్యం నిర్వహించడానికి ప్రజలే కంకణధారులు కావాలి. గత కొన్ని సంవత్సరాలుగా మిత్రులు శ్రీ పి.వి. రమణయ్యరాజా సంస్కృతీపరిరక్షణ పవిత్ర కార్యాన్ని శ్రద్ధగా నిర్వహిస్తున్నారు. ఈ సంస్కృతీయజ్ఞానికి కర్త శ్రీ రాజా. అయినా ఈ యజ్ఞం చేయించేవారు, పాల్గొనేవారు, ఆమోదించేవారు అందరూ ధన్యులే. హవిస్సులో అందరికీ భాగం ఉంటుంది. ఏటేటా ప్రతిభావంతులను సత్కరిస్తూ ప్రజలు ఉత్తేజితులయేవిధంగా శ్రీ రాజా-లక్ష్మి ఫౌండేషను నిర్వహించబడాలనీ, అందుకు ఆ పరమేశ్వరుడు శ్రీ రాజాకు వారి వారసులకు శక్తియుక్తులను, ఆయురారోగ్య భాగ్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తాను."

శ్రీ రాజా-లక్ష్మి ఫౌండేషను 21వ వార్షిక పురస్కార ప్రదానోత్సవంలో, చెన్నై ఆంధ్ర కల్చరల్ క్లబ్ సభాప్రాంగణంలో నవంబరు 17వ తేది సాయంత్రం సద్గురు బ్రహ్మశ్రీ శివానందమూర్తి గారు తమ అనుగ్రహభాషణం లో సంస్థను ఆశీర్వదించారు.

ఏటేటా లక్ష్మి గారి జన్మదినం ఆగస్టు 15న ప్రకటించబడి, నవంబరు 19న శ్రీ రాజా జన్మదినం రోజున అవార్డులివ్వడం గత రెండు దశాబ్దాలు నూటికి నూరుపాళ్ళు జరిగింది.

<u>ఒకటి రెండైన శ్రీ రాజా-లక్ష్మి పురస్కారం:</u>

1979లో శ్రీ శ్రీ గారితో ప్రారంభమైన ఈ పురస్కారం గత ఇరవై ఏళ్ళలో డా. మంగళంపల్లి బాలమురళి, డా. వెంపటి చినసత్యం, నేరెళ్ళ వేణుమాధవ్, డా. నాయుడమ్మ, టంగుటూరిసూర్యకుమారి, మాండలిన్ శ్రీనివాస్,డా పి. నారాయణరెడ్డి, డా. బెజవాడగోపాలరెడ్డి,లతామంగేష్కర్ వంటి మహోద్దండులైన సంస్కృతీమూర్తులకు ఏటేటా ప్రదానంచేయడం జరిగింది. ఆనాడు పదివేలతో ప్రారంభమైన పురస్కారం లక్ష రూపాయలకు పెరిగింది.

ఈ 1999 సంవత్సరంలో ఈ అవార్డు క్రింద ఒక్కొక్కరికి యాభైవేల పురస్కారం ప్రఖ్యాత జర్నలిస్టు శ్రీ ఎ.ఎస్. రామన్. విశ్వవిఖ్యాత నైరూప్య చిత్రకారులు ప్రొ.ఎస్.వి. రామారావులకు ముఖ్య అతిథి సద్గురు శివానందమూర్తి ప్రదానం చేశారు. శ్రీ రామన్ Illustrated Weekly కి మొదటి సంపాదకులు. వంద సంవత్సరాల పత్రికని పూర్తిగా భారతీయం చేసిన పత్రికారంగ ఘనాపాటి శ్రీ రామన్.

ప్రొ. ఎస్.వి. రామారావు చిత్రాలు అంతర్జాతీయ చిత్రకళాప్రదర్శనలలో పికాసో, బ్రేక్, మైరో, దాలి జాక్సన్ పోలాక్ వంటి దిగ్గంతుల చిత్రాల సరసన ప్రదర్శితం అవుతున్నాయి. ఈయన అనేక అమెరికన్ యూనివర్సిటీలలో చిత్రకళాచార్యులుగా పనిచేస్తున్నారు.

<u>డా. కె.వి. రావు, డా. జ్యోతిరావుల పురస్కారం:</u>

భారతదేశంలో శ్రీ రాజా-లక్ష్మి అవార్డు స్వీకరించిన ప్రతిభామూర్తిని అమెరికా ఆహ్వానించి న్యూజెర్సీ తెలుగు కళాసమితి వారు కె.వి.రావు, జ్యోతి రావుల రెండువేల డాలర్ల వార్షిక పురస్కారం పహూకరించడం ఆనవాయితీ. ఈ అవార్డు గ్రహీతకు అమెరికాకు రౌండు ట్రిప్ టికెట్ డా. కిడాంబి రఘునాథ్, శ్రీ మతి ప్రభారఘునాథ్ లు ఇవ్వడం కూడ ఆనవాయితీ. అయితే ఈ సంవత్సరం ఈ పురస్కారాన్ని చెరి వెయ్యి డాలర్ల పురస్కారంగా తెలుగు కళాసమితి ప్రతినిధిగా వచ్చిన శ్రీ కె.సి.ఎస్. రావు ఇదే సభలో అందించారు.

<u>సాహిత్య పురస్కారం రెండే అయింది:</u>

రాజా షష్టిపూర్తి సంవత్సరం 1987లో ప్రారంభించిన ఈ సహిత్య పురస్కారం ఈ సంవత్సరం ఇద్దరు సాహితీమూర్తులు శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు, శ్రీ మతి ద్వివేదుల విశాలాక్షి గారలకు ఇవ్వబడింది. అరవైవేల పురస్కారంలో శ్రీ రాజా-లక్ష్మి వారి ముప్పైవేలతో పాటు యు.ఎస్.ఎ. కు చెందిన మిత్తింటి అప్పలనరసయ్య, మిత్తింటి అన్నపూర్ణమ్మ (మాన్-మాప్) అవార్డు పదివేల రూపాయలు, డా. కలశపూడి శ్రీ నివాసరావు, డా. కలశపూడి వసుంధర పదివేల రూపాయలు, తెలుగు కళాసమితి అధ్యక్షురాలు డా.జనని, డా. కృష్ణ కొచ్చెర్లకోట గారల పదివేల రూపాయలు కలిసి ఉన్నాయి. చెరి ముప్పైవేలు, శాలువలు, చందనమాలలు, సన్మానపత్రాలు సద్గురు శివానందమూర్తి గారు ప్రదానం చేశారు.

డా. కొత్తపల్లి వీరభద్ర రావు ఢిల్లీ యూనివర్సిటీలో, యు.ఎస్.ఎ. విస్కాన్సిన్ మేడిసన్ యూనివర్సిటిలో, తెలుగు ఎకాడమీలో, అధికార భాషాసంఘంలో, సెంట్రల్ యూనివర్సిటీలో తెలుగు భాషాసాహిత్యాల వ్యాప్తికి ఎనలేని సేవలందించారు. సి.పి. బ్రౌన్, సర్ ఆర్థర్ కాటన్ ల జీవిత చరిత్రలు రచించారు. వంగ సాహిత్య చరిత్రను, "కొండమీది మంటలు"

కావ్యాన్ని తెలుగులోకి అనువదించారు.

డా. ద్వివేదుల విశాలాక్షి శ్రీ చైతన్యాన్ని, సామాజిక ప్రయోజనాన్ని కాంక్షించి రచనలు చేసిన ఈ శతాబ్దపు విశిష్ట రచయిత్రి. మారిన విలువలు, గ్రహణం విడిచింది, వారధి, హరివిల్లు, గోమతి, కొవ్వొత్తి, రేపటి వెలుగు లాంటి అనేక నవలలు రచించారు. ఈమె 'వారధి' నవల 'రెండు కుటుంబాల కథ' సినిమాగా తీయబడింది. 'వస్తాడే మాబావ' చలన చిత్రానికి విశాలాక్షి సంభాషణలు రచించారు.

<u>గురువును గుర్తించండి:</u>

యు.ఎస్.ఎ. కు చెందిన డా. జొన్నాడ రామకృష్ణ, సావిత్రి దంపతులు 1996లో ప్రారంభించిన శ్రీ రాజా-లక్ష్మి 'గురువును గుర్తించండి' పురస్కారం పదివేల రూపాయలు కాకినాడకు చెందిన ఉపాధ్యాయిని శ్రీమతి ఉషాబాలకు ముఖ్య అతిథి బహూకరించారు. ఈమె గత మూడు దశాబ్దాలుగా విద్యారంగానికి వివిధ హోదాలలో విశిష్టమైన సేవలందిస్తున్నారు.

<u>లక్ష్మి రాజా వైదిక పురస్కారం:</u>

శ్రీమతి లక్ష్మి రాజా షష్టిపూర్తి సంవత్సరం 1994 లో ప్రారంభమైన వైదిక పురస్కారం సభాప్రారంభంలోనే ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ భమిడిపాటి మిత్రనారాయణ యాజులు గారికి ప్రదానం చేశారు. పాతిక వేల రూపాయలు, సన్మానపత్రం,శాలువా మొదలయినవి స్వీకరించిన యాజులుగారు అనేక యాగములను అనుష్ఠానం చేయడంతో పాటు, నిరూఢాది పశుయాగములను కూడా చేసినవారు. వారు వెంటనే రాజా కుటుంబాన్ని, సభను వేదోక్తంగా ఆశీర్వదించారు.

<u>అభిప్రాయాలు - అభినందనలు:</u>

'హిందూ' దినపత్రిక విశాఖ రీజనల్ మేనేజరు టి.ఎ. వేంకటేశ్వరన్ స్వాగతోపన్యాసం చేస్తూ "The culture is our mother. culture is our father. It gives us the knowledge, how to live, when to live and when to leave. Spirituality begins where religion ends. By honouring eminent people in Art culture and literature, we honour ourselves". అని అభిప్రాయం వ్యక్తీకరించారు.

ప్రఖ్యాత పారిశ్రామికవేత్త ఎమ్.ఎస్. మూర్తి మాటాడుతూ శ్రీ రాజా-లక్ష్మి ఒక సంప్రదాయం కావడానికి 20 సంవత్సరాల సమయం పట్టిందనీ, భారతీయ సనాతన ధర్మానికి అనుగుణంగా ఈ కార్యక్రమం జరుగుతున్నదని అన్నారు.

ప్రొ. ప్రసన్నకుమార్ మాటాడుతూ శ్రీ శివానందమూర్తి సత్పురుషులైన రాజావంటి వారికి గురువు. అందుకే సద్గురువు. "The hallmark of divinity is humility" అన్నారు. అవార్డు గ్రహీతలను గురించి వివరిస్తూ "A..S. Raman raised the Journalism to the level of literature. S.V. Rama Rao is an extra-ordinary Ambassador of India. Prof. K. Veerabhadra Rao has many grand-students. Culture is something which we have to preserve. Sri Raja-Lakshmi foundation is a cultureal bridge between the hearts of the people."

<u>కృతజ్ఞతా పరిమళాలు:</u>

" I accept the award with pride and humility. A great award is confered on me this day. I am priveleged to share this award with such a great distinguished person like Sri S.V. Rama Rao. I am happy. Thank You." అని ముగించారు శ్రీ రామన్.

"ఆంధ్రజాతి నాకు తల్లి. నేను బిడ్డను. తల్లి తనకి గుర్తింపు తెచ్చిన బిడ్డని ప్రశంసిస్తూ యిచ్చిన తాయిలాలం లాంటిదే ఈ అవార్డు. ప్రతిదేశం గర్వంగా చెప్పుకోవడానికి ఒక జెండా ఉంటుంది. ఒక జాతీయ గీతం ఉంటుంది. శ్రీ రాజా-లక్ష్మి ఫౌండేషను అలాంటిదే. పువ్వులు కట్టడానికి ఉపయోగించే దారానికి కూడ సువాసన అబ్బినట్లే, సద్గురు శివానందమూర్తి గారి వంటి సనాతన సంస్కృతి పరిరక్షకులందించిన ఈ అవార్డు నా గౌరవాన్ని పెంచింది."

"మానవత్వం పరిమళించే మంచిమనిషి శ్రీ రాజా. వారికి కృతజ్ఞతలు." అన్నారు ఉషాబాల.

శ్రీ రాజా-లక్ష్మి ట్రస్టీలు శ్రీ వెంకటరావు, యుగేష్, వారి కుటుంబ సభ్యులు, డా.కాంతామణి, పూర్ణిమ, అర్చనలతోపాటు బ్రహ్మశ్రీ ఎ. రామకృష్ణశాస్త్రి, డా. శమంతకమణి కార్యక్రమణ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. శ్రీ రాంభట్ల నృసింహశర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఆంధ్రుల సంస్కృతి జీవితానికి నిలువెత్తు పతాకం శ్రీ రాజా-లక్ష్మి ఫౌండేషను. జాతి ఔన్నత్యానికి గుర్తుగా నింగినిండా ఎప్పుడూ ఎగురుతూ కనిపించడం ఆంధ్రులకు గర్వకారణం.....









# ఇల్లాలి ముచ్చట్లు



లోకంలో అనేక రకాల దుఃఖాలున్నాయి. వీటిల్లోకి కొత్తగా చేరేది పత్రికా దుఃఖం- యీ పత్రికా దుఃఖం ఏమిటంటే ఏం చెప్పను? డబ్బెట్టి పేపరు కొనుక్కుని చదివి ఏడవటం... వార్తల్ని చూసి ఏడుస్తారా అంటే ఏడిపించే వార్తలుంటే ఏడుస్తారు కాని యీ కొత్త రకం దుఃఖం వాట్ల వాటిల్లోకి రాదు.

పెద్దకర్మల ఫోటోలు, ప్రకటనలు వేస్తారు. అవి ఎవరి కోసమైనా వాటిని తప్పకుండా చదివేది నేనే. ఆ ఫోటోలు కొన్ని ముసలివి, కొన్ని చిన్నవాళ్ళవి, కొన్ని ఆడవాళ్ళవి, కొన్ని మగవాళ్ళవి వారి వారి కుటుంబాలు అన్నీ పేర్లతో సహా తెలుస్తాయి. లోకంలో ఎవరు పోయినా దుఃఖమే. పోయారు పోతే ఫర్లేదని ఎవరూ అనుకోరు గదా! ఇలా లోకాన్ని వదిలి వెళ్ళిపోయేవారంతా ఎక్కడికెళ్ళిపోతారో ఎవరికీ తెలీదు కదా! వాళ్ళ గురించి రాసింది చదివినపుడు 'అయ్యో అయ్యో' అని మనస్సు చివుక్కుమంటుంది. మృత్యుతాండవ నృత్యకేళి దిన పత్రిక నిండా అక్కడక్కడ దర్శనమిచ్చి ఎవరు నెక్స్ట్ అన్నట్లు రేపెవరి గురించి వింటామో కదా అనిపిస్తుంది. తండ్రి లేనివాళ్ళూ, తల్లి లేనివాళ్ళూ, ఆప్తుల్ని పోగొట్టుకున్నవాళ్ళూ- ఇలా వీళ్ళంతా ఎల్లకాలం ఏడుస్తూ కూర్చుంటారా? ఏడ్చి ఏడ్చి క్రమంగా అంతా మర్చిపోతారు. ఒక మనిషి మనమధ్య నుంచి హఠాత్తుగా మాయమయిపోతే ఏర్పడే వెలితి అతను కూర్చునే కుర్చీలో, పడుకునే మంచం, అతని పెట్టె, అతని వస్తువులేమి చూసినా కొట్టవచ్చినట్లు బాధపెడుతుంది. వచ్చిపోయినవాళ్ళ వస్తువుల్ని దాచేసినా వాళ్ళ జ్ఞాపకాలు ఎక్కడికీ పోవు. ఎగిరే పిట్టలు, గంతులేసే తువ్వాయి, వీథుల్లో పరుగులెట్టే ఆడుకునే పిల్లలు, దాన్సులు చేసే అమ్మాయిలు, క్రికెట్ ఆడే కుర్రాళ్ళు, స్కూళ్ళ నుంచి ఎగురుకుంటూ వచ్చే పిల్లలు, స్కూటర్లమీద, కార్లలోను, లారీల్లోను, సైకిళ్ళ మీద తిరిగే రకరకాల మనుషులు, కాలవల్లో యీదే కుర్రాళ్ళూ, బుడగలు, బూరలమ్మేవాళ్ళూ, కూరగాయలమ్మే ఆడాళ్ళూ, గోనె సంచుల్లోకి చిత్తుకాగితాల్ని ఏరేవాళ్ళూ, గంట వాయిస్తూ అయిస్‌ఫ్రూట్‌లు అమ్మే కుర్రాళ్ళూ, ఇస్త్రీ పెట్టెల వాళ్ళూ, రిక్షావాళ్ళూ, లాటరీ టిక్కెట్లవాళ్ళూ ఎటు చూసినా జీవన విలాసమే, జీవచైతన్యమే, అంతటా నవజీవనమే, బృందావనమే! దీనికంతా విపరీతంరోడ్డు మీంచి మోసుకెళుతున్న శవమే. శవం మన జీవనవిధుల మీద, మన ఆనందం మీద, మన చైతన్యం మీద ప్రొటెస్ట్. శవం జీవితానికి పులిస్టాపు. శవం అన్నిట్నీ వెక్కిరిస్తున్నట్లు వుంటుంది, మన ఆశల్ని, కలల్ని, కన్నీళ్ళని, బాధల్ని, ఆహోల్ని ఇంకా ఎన్నిటినో.

కమింగ్ టు ది పాయింట్, సినిమావాళ్ళ అడ్వర్టైజమెంట్లు కూడా బాగా చూస్తాను. అందులో ఎంతో కనబడని హాస్యం- తెలిసే ఎక్కువతనం, ఇంకా ఎన్నో తమాషాలుంటాయి. ప్రతివాడూ తన చిత్రం రికార్డులు బద్దలుకొట్టేందంటాడు. అంతటితో వూరుకోక ఏ హాల్లో ఎంత డబ్బు వసూలయిందో అంకెలు వేస్తాడు. ఈ అంకెలు, తారీఖులు, దస్తావేజులు ఎవడిక్కావాలి? ఆత్మస్తుతి ఎంత నవ్వు పుట్టిస్తుందో నటదినటదట్లు తమని తాము పొగుడుకుంటున్నపుడు చూడాలి. పోస్టర్లు చూసి సినిమాలోకి పారిపోయి దాక్కోవటమంటే మళ్ళీ బయటకొచ్చాక యీ మార్చి ఎండల్లో భయంకరమైన చెమట్లతో వీథిలోకొచ్చి జీవితాన్ని చూసి వణకటమే. అంతా ఎక్కడికో ఓ చోటుకి పారిపోవాలనుకుంటారు. తన నుంచి తాను ఎంత దూరం పరిగెత్తి దాక్కోగలడు? తరవాత ప్రపంచంలో కెల్లా తెలివితక్కువ ప్రశ్న 'సినిమా బావుందా' అని. జీవితం బాగుండి వచ్చింది గనుకా సినిమా బావుండి ఏడవడానికి. సినిమా ఏం చేసిందంటే మన భాషను మార్చేసింది? కవిత్వాన్ని, కథల్ని, లైఫ్ స్టయిల్స్‌ని మార్చేసింది.



ఆ గొడవ అలా వుంచితే- టి.వి.లో గాని, పేపర్లో గాని 'తప్పిపోయినాడు', 'తప్పిపోయింది' ప్రకటనలు చూస్తే నాకు చాలా బాధ, గాబరా కలుగుతుంది. వాళ్ళంతా ఏమైపోయారో అని నా వర్రీ. ఒక్కో తప్పిపోవడంలో ఒక్కో ట్రాజెడీ వుంటుంది. పైగా నిన్నేమీ అనం, నీ కోసం అమ్మ బెంగపెట్టుకుంది, బుజ్జి చిట్టి, కన్న, చిన్న అంతా నీ కోసం బెంగెట్టుకున్నా రని రాస్తారు. పైగా తొడుక్కున్న చొక్కా, లాగూ వగైరా దుస్తుల రంగు, వాయి, ఇంగ్లీషు, తెలుగు, హిందీ, ఉర్దూ ఏమేమి మాట్లాడగలడో అన్నీ చెప్తారు.

కొంతమంది పరీక్షలు ఫెయిలయి, ఇంట్లో సరిగా చూడక, కొడతారని భయపడి పారిపోతూ వుంటారు. ఇలా పారిపోయినవాళ్ళు దొరికారో లేదో, ఏమైనారో అని మనసనిపిస్తుంది. వాళ్ళు దొరక్కపోతే వాళ్ళ కుటుంబాలు ఏమై వుంటాయి? వాళ్ళు దొరికితే ఏమైవుంటారు? ఇంత భయంకరమైన లోకంలో పిలిచి వాళ్లకు అన్నం ఎవరు పెడతారు? బట్టలు చూస్తే మరో జత బట్టలెవరు యిస్తారు? అమ్మా అని కడుపునొప్పో, కాలునొప్పో వస్తే ఎవరు చూస్తారు? మెంటలు కేసుల సంగతి మనం చెప్పలేం కాని, చాలామంది ఇంట్లో సుఖంలేకే పారిపోతూ వుంటారు? ఇల్లు ఇల్లే- ఇంటికి సాటి మరేదీ లేదు.

కొంతమంది సినిమాల్లో చేరడానికి, కొంతమంది అమ్మాయిలు అబ్బాయిల్తో, అబ్బాయిలు అమ్మాయిల్తో, కొంతమంది పెళ్ళాలకు భయపడి యిల్లు వదిలి పారిపోతూ వుంటారు. పారిపోయినవాడు కాని, అదికాని తిరిగి వచ్చాక మళ్ళీ ఇంట్లో అడ్జస్ట్ కావడానికి చాలా అవస్థపడాలి. అసలు మోడ్రన్ లైఫ్‌లో చాలా టెన్షన్లున్నాయి. కూచుంటే టెన్షన్, లేస్తే టెన్షన్-

అయితే ఎందుకో ఒకందుకు ఇంట్లోంచి పారిపోయి అవతల గొప్పవాళ్ళయి తిరిగొచ్చినవాళ్ళు యేల్చూరి విజయరాఘవరావుగారి లాటివాళ్ళు ఎంతమంది వుంటారు? అఫ్‌కోర్స్ బారిస్టర్ పార్వతీశం ఇంట్లోంచి పారిపోయి లండన్ వెళ్ళాడనుకోండి మొక్కపాటి నరసింహశాస్త్రిగారిలా! చలంగారి కొడుకు ఇంట్లోంచి పారిపోయి ఇంతవరకూ తిరిగి రాలేదు? కొడవటిగంటి కుటుంబరావుగారి బ్రదరు కొడవటిగంటి వెంకటసుబ్బయ్యగారు మంచి కథలు రాసేవార్ట- వారు కూడా ఇల్లు వదలివెళ్ళి మళ్ళీ తిరిగి రాలేదుట? ఇలా యిళ్ళలోంచి పారిపోయినవారి కథలు ఎంతో బాధని కలిగిస్తాయి, నిజమే. కొందరు వీథిలోకి వెళ్ళి మళ్ళీ తిరిగి రాకుండా మాయమయిపోతారు. ఇవన్నీ నాకు తప్పిపోయినవాడు అడ్వర్టైజ్‌మెంట్ చూడగానే జ్ఞాపకానికొచ్చి మనస్సును కలవరపెడతాయి.

మన దినపత్రిక మన సొసైటీలోని కుళ్ళిపోయిన భాగాను చూపిస్తో వుంటుంది. దాని తప్పేమిటి? అంచేతే అప్పుడప్పుడు పత్రిక చదవకుండా బియ్యం డబ్బామీద బోర్లిస్తూ వుంటాను. చదవకపోతే మాత్రం మనస్సు ఎక్కడికి పారిపోతుంది. చదవని పత్రిక డబ్బా మీంచి దొంగచూపులు చూస్తూ వుంటుంది? పత్రికకి కళ్ళున్నాయి. మీరు పత్రికని చూసినట్లే మిమ్మల్ని అది కూడా చూస్తుంది తెలుసా? ఓక్కేర్?

— పురాణం సీత

**Kalanjali School of Dance**

*(An Academy of Indian Classical Dance)*

Classes offered in Bharatanatyam, Kuchipudi Styles

**By**

**Smt. Sudha Devulapalli**

*Weekdays & Weekends*

**At Kendall Park & Edison**

**(732) 398-0849**

*Registration is now going on for beginners and advanced levels*

శ్రీమతి దేవులపల్లి సుధచే

భరతనాట్యం, కూచిపూడి పద్ధతులలో నృత్యశిక్షణ

కెండల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సీ లలో












- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**

80-35 159th STREET, JAMAICA N.Y. 11432

CALL SHANTA BHAT • 718-591-5154

The Telugu Fine Arts Society,Inc.
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run, Holmdel, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From____________ To____________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last Name ____________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last Name ____________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Maiden Last Name ____________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________

ADDRESS: ____________ Number Street Apartment No.
____________ City State/Zipcode

PHONE: ____________ Home (Member) ____________ Office (Member)
____________ E-Mail ____________ Office Phone (Spouse)

OCCUPATION: ____________ Member ____________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: ____________ DATE: ____________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Dr. Murali Kolli, 23 Sagamore Ave. Suffern, NY 109701

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. ***US post office do not redirect bulk mail.*** When it is returned to us, it costs $0.50 each time. ***Please send us your new address everytime you move promptly.***

Effective Date:____________

Name:____________

**New Adress**: Street:____________

City, State, Zip:____________

Phone & E -Mail:____________

**Old Address**: Street:____________

City, State, Zip:____________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated




**For all your beauty needs:**

***Facials, Waxing, Threading, Haircuts***

***Treatments include Galvanic (for dry skin, spots),***

***High Frequency (for dandruff, pimples),***

***Brushing (for deep cleansing, spots, oily skin)***

**Call Shamla at 732-238-1914**

***<u>Very reasonable prices</u>***

**Located in East Brunswick**



**NIRMALA AKKAPEDDI, MD**

*Board Certified Internist*

**66 Sunset Strip, Suite 400**
**Succussana, NJ 07876**
**(973) 584-3545**

*Evening & Weekend Appointments Available*
*Most HMOs are Accepted*
*On Staff at*
**Morristown Memorial Hospital**

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

Williamsburg Commons
2C Auer Court
East Brunswick, NJ 08816
**(732) 390-0211**

2nd location in operation
4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

**Music Concert for Healing and Meditation by**
**<u>His Holiness Sri Ganapathi Sachchidananda Swamiji</u>**
**on Saturday, July 15, 2000, Time: 6.30 - 9.00 PM**
**at Edward Nash Auditorium, Somerville, NJ 08876**
**( in Raritan Valley Community College Campus)**

His Holiness Sri Sri Sri Ganapathi Sachchidananda Swamiji of Avadhuta Datta Peetham, Mysore, Indi will be in New Jersey from July 14-18, 2000.

For concert and other program dtails, please contact Sathyam Upadrashta at (732) 329-0908.

For many years, Sri Ganapathi Sachchidananda Swamiji has given concerts in India and in Western Countries. He has composed thousands of bhajans in many Indian languages including Sanskrit. Whoever had the chance to witness one of Sri Swamiji's powerful bhajan sessions, will never forget this experience. Playing ans singing His own compositions, He is accompanied by excellent musicians on classical Indian instruments. Sri Swamiji's activities go far beyond the musical sphere. Across the globe, He is revered as a great yogi and saint and ahs held numerous inspiring yoga classes all over the world.




## సంక్రాంతి - క్రొత్త అల్లుడు

 మ.కో. ఇత్తురంచును వానికేవియొ యిమ్ముగానట కానలన్
క్రొత్తనైనది కారుయొక్కటి కోరనెంచుడి (ఆశతో) ఊహ౯
పెత్తనంబును చేయవచ్చెను పేర్మిజూపుచు వేగమే
క్రొత్తయల్లుడు మామయింటికి కూనిరాగము తీయుచున్.

 మ.కో. క్రొత్తయల్లుడు వచ్చెనంచును కూర్మిజూపుచు నెంతయో
అత్తగారట వండిపెట్టగ ఆరగించుచు భక్ష్యముల్
మెత్త మెత్తని పాన్పుపైనట మేనువాల్చెను హాయిగా
క్రొత్తచీరను కట్టి యచ్చట కోమలాంగియు చేరగన్

 మ.కో. బంతిపూవును బోలియున్నది భామయచ్చట నిల్వగన్
ఇంతివాల్జడ నాట్యమాడగ యింపుగానట ముందఱన్
కంచుబోలిన కాంతుడాతడు కన్నుగీటగ కొంటెగా
చెంతజేరెను సిగ్గునొందుచు చిన్నచిన్నగ నింతియున్

 మ.కో. మత్తుకొల్పెడి పూలవాసన, మత్తకాశిని చూపులున్
చిత్తమందున పొంగజేయగ చిన్నవానికి భావముల్
క్రొత్తకారును మర్చిపోవుచు కొమ్మదగ్గర జేరుచున్
హత్తుకోవగ సాగెనామెను అందగాడట యర్మిలిన్
(మెత్తనైనది చేతితోనట మించుబోడియు తాకుచున్
చిత్తుచేయగ చిన్నవానిని చిన్న చిన్నగ ముద్దులన్)

 మ.కో. ముద్దులనిచ్చి నాకిచట మోదము గూర్చెడి
యింతియుండగన్
ఎద్దునుబోలు కారుయది యెందులకంచును
యూహనొందు
సద్దును జేయకన్ యతడు సాహసలోచని ముద్దులాడగన్
నిద్దురలోకి జారెవడి నీరజనాభుని బోలియచ్చటన్

-- సుప్రభ

---


# SRINIVAS S. VASIREDDI, M.D.

***Diplomate American Board of Internal Medicine and Gastroenterology***

**606 Roosevelt Avenue**
**Carteret, New Jersey 07008**

**2080 Route 35**
**Holmdel, New Jersey, 07733**

**Tel: (732) – 796 -0025**
**Fax: (732) – 796- 0024**
**Web:** <u>www.Mydoctor.com/Vasireddi</u>

***ADMITTING and CONSULTATIVE Privileges at***

- ***JFK, Bayshore, Raritan Bay Medical Center ( Perth Amboy and Old Bridge), Rahway and Robert –Wood-Johnson University Hospitals.***

# నీతి సాహ్నసి – చాణక్య సూక్తులు

సంకలనం, తెలుగు సేత:
డా. రామవరపు శరత్ బాబు, డా. శ్రీమతి శారదాపూర్ణ శొంఠి

గురుదేవ బ్రాహ్మణేషు భక్తి ర్భూషణమ్
గురువులయందు, భగవంతునియందు, బ్రాహ్మణులపట్ల భక్తియే భూషణము

సర్వస్య భూషణం వినయః
వినయము అందరికీ అలంకారము

అకులీ నో ऽ పి వినీతః కూలీనాద్ విశిష్టః
వినయవంతుడు వంశగౌరవములేనివాడైనను వంశగౌరవము కలవానికంటె శ్రేష్ఠుడు

ఆచారాదాయుర్వర్ధతే కీర్తిశ్చ
(మంచి) నడవడికచే ఆయుర్దాయము, కీర్తి వృద్ధినొందును

ప్రియమప్యహితం నవక్తవ్యమ్
శ్రేయస్సును కలుగజేయని ప్రీతివాక్యములను పలుకరాదు

బహుజన విరుద్ధమేకం నానువర్తేత
అనేకులకు ప్రతి స్పర్థియైనవాని ననుసరింపరాదు

నదుర్జనేషు భాగధేయః కర్తవ్యః
అదృష్టమును దుర్మార్గుల అధీనమునందుంచరాదు

నకృతార్థేషు నీచేషు సమ్బన్ధః
కార్యసాఫల్యమైనను, నీచులతోడి సాంగత్యము కూడదు

ఋణ శత్రువ్యాధయో నిః షా కర్తవ్యాః
ఋణ, శత్రు, వ్యాధి శేషముల నుంచరాదు

దణ్డః సమ్పదా యోజయతి ॥
దండనీతి, సంపదలను సమకూర్చును.

దణ్డాభావే మన్త్రి వర్గాభావః ॥
రాజదండములేనిదే మంత్రులు లేరు.

నదణ్డాదకార్యాణికుర్వన్తి ॥
దండనీతివలన (ప్రజలు) చేయరానిపనులు చేయరు.

దణ్డనీత్యా మాయత్త మాత్మరక్షణమ్ ॥
ఆత్మరక్షణము దండనీతిపై ఆధారపడియున్నది.

ఆత్మని రక్షితే సర్వం రక్షితం భవతి ॥
ఆత్మరక్షణమువలన అన్నిటికి రక్షణము కలుగును.

ఆత్మాయత్తౌ వృద్ధివినాశౌ ॥
అభివృద్ధి వినాశములు ఆత్మాయత్తమై యున్నవి.

## సంక్రాంతి పాట

వచ్చింది సంక్రాంతీ...., తెచ్చింది సుఖశాంతి
పాడిపంటలతో, పసిడి బొమ్మలా ॥వచ్చింది॥

1. అందాల సంక్రాంతికి అందెలూ మ్రోగగా,
సన్నాయి మేళాలు మేళవింపగా,
హరిదాసులు, హరిని భజింపగా,
పచ్చని తోరణాలు కనువిందుగా ॥వచ్చింది॥

2. ఇంటింట రంగవల్లులు రంగులీయగా,
కన్నెపిల్లలు గొబ్బెమ్మను పూజింపగా,
"గొబ్బియళ్ళో, గొబ్బియళ్ళో,
ముత్యాల ముగ్గుల్లో వెలిశారు,
వెలిగించు దీపాలు మీ పూజకు
అని పాడుతూ గొబ్బె తట్టగా
భోగిమంటలూ భాగ్యాలు ఇవ్వగా ॥వచ్చింది॥

3. పసుపు కుంకుమతో పేరంటాలు రాగా,
బొమ్మల కొలువులూ తీర్చిదిద్దగా,
పారాడే పసిపాపకు భోగి పళ్ళు పోయగా,
బోసినవ్వులు ఇల్లంత నిండగా,
ఆనందం, వైభోగం అంతటా వుండగా,
ఆనందం వైభోగం అంతటా వుండగా ॥వచ్చింది॥

-- కనుమూరి రాజ్యలక్ష్మి






"Yes, I suppose it's bound to melt sooner or later...
What's your point?"

# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments


శ్రీమతి వేమూరి చంద్రావతీ రామనాథం ట్రస్టు వారు ప్రతి సంవత్సరం తెలుగు జ్యోతిలో జనవరినుండి డిసెంబరువరకు ప్రచురించిన వ్యాస, కథలలో ఉత్తమమైనవాటికి బహుమతులను ప్రకటిస్తున్నారు. వ్యాస, కథా రచయిత (త్రు) లు అమెరికాల నివసిస్తూవుండాలనేదొకటే నిబంధన.

*1999లో బహుమానానికి ఎన్నికైన కథ*

''దైవసంకల్పం'' (ఫిబ్రవరి - మార్చి 1999)

- శ్రీమతి సుధేష్ణ రెడ్డి సోమ, La Plata, MD

*1999లో బహుమానానికి ఎన్నికైన వ్యాసం*

''కార్తీక దీపం'' (అక్టోబరు - నవంబరు 1999)

- డా. శ్రీమతి జనని కృష్ణ, Holmdel, NJ

ఉగాది కార్యక్రమంలో బహుమతులనందజేయబడుతాయి. తెకస, తెలుగు జ్యోతులు బహుమతి గ్రహీతలనభినందిస్తున్నది.



**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials

For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue. As the procedures are being changed from this issue, you will not find the ads ending with nos. 4- 6 in this Matrimonials, in the next issue.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: ID ; Next digit: No.times it appeared.**

**M99121261:** Seeking match for a 29 year old professional, male, telugu brahmin, 5'8" - green card holder. Working as a systems manager at a major consumer products company. Please contact at kuchibotlas@email.msn.com

**F99091243:** Telugu vaishnava parents seek alliance for their daughter, 25 yrs, 5'5", slim and pretty, US raised, working as a senior business consultan with a top firm, from Telugu Srivaishnava and other brahmins, 27-29 yrs, professional boys well setled US citizens or PrS. Pl.respond to the address above

**F99091253:** Siser invites correspondence from well settled Telugu speaking Arya Vysya professionals for her good looking sister 3yrs, 5'2" working on H1 visa. Earlier marriage annulled. Please call (732) 438-0376

**M 99109902**: Sister invites alliance for handson brother, 31 yrs. 6', non-smoker, Vegetarian, BE/MS, working a software engineer from tall and attractive Brahmin Girls. Please send biodata with photo to 22 Hillside Rd. Stony Brook, NY 11790.

## సంక్రాంతి

రంగురంగుల పూవులెన్నియొ రమ్యముగ లోగిలిన్
చెంగుచెంగున గంతులేయగ చిన్నిదూడలు చావడిన్
ముంగిలంతయు ముద్దులొల్కగ ముగ్గుతోనట నిత్యమున్
పొంగు జూపును గ్రామసీమలు పుల్కరించుచు ధాత్రిపై

గొబ్బి ముద్దలు జేసి పస్పుయు, కుంకుమంబుల నద్దుచున్
ఉబ్బి పోవుచు పాపలందరు యుర్విపైనట పాడుచున్
దబ్బుదబ్బున బంతి రేకులు ధాత్రినంతయు చల్లుచున్
అబ్బురంబుగ గాంచుచుందురు. అందమంతయు వాకిలిన్.

బంతి పూలట చూపుచుండగ పచ్చపచ్చని వన్నెలన్
ఇంతులందరు వేయగానట యింపులొల్కెడి ముగ్గులన్
వింత వింతగ భోగిమంటలు వేయుచుందురు. ప్రొద్దుటన్
చింతలేమియు లేనివారలు చేరియచ్చట వేదికై.....

కంకులన్నియు కాంతులీనగ కర్షకావళి పొంగుచున్
లంకయంతది లోగిలంతయు లక్ష్మితోనట నిండగన్
సంకురాత్రిదె వచ్చెనంచని సంబరమ్మును జెందుచున్
శంకలేమియు నుంచుకోవక శౌరికిత్తురు మొక్కులన్

-- సుప్రభ

# ABSON
# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)

**TEL: (732) 205-1515; FAX: (732) 205-1516**

email: absil@aol.com

**On other days by appointment only**

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/997



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Talk To Us About A Roth IRA. We *Might* Make A Convert Out Of You.

With all the media attention about the new Roth IRA, you might think converting to one is an automatic decision.

For many, a Roth conversion is a good move. But for others, a traditional IRA is still the way to go. So how do you decide?

At American Express Financial Advisors we can interpret the new rules — then help you determine what works best for you.

Call today for a free, initial consultation.

*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP**
61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652
**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

0198/[illegible]